# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం 21, సెప్టెంబర్, 2012

పదిహేడవ సమావేశము, సంపుటము I, నంబరు. 4

నందననామ సం. నిజ భాద్రపద శు. 6

**FRIDAY, THE 21ST SEPTEMBER, 2012**

**SEVENTEENTH SESSION, VOLUME I, NO.4**

**30TH BHADRA, 1934 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం 21, సెప్టెంబర్, 2012

## అధికార నివేదిక

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.
3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.
4. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాపై లఘు చర్చ.
5. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మృతిపై సంతాప తీర్మానం.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

శుక్రవారం 21, సెప్టెంబర్, 2012

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది. ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

*****

CHAIRMAN: Now, I will take up Adjournment Motions. Today, I have received five Adjournment Motion Notices.

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding need to discuss about the implementation of act 37/2005 and assurance given by the Minister for Secondary Education has been disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu & others regarding need to discuss about the implementation of Koneru Ranga Rao Committee Report and distribution of land to all eligible persons in the State has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about fee reimbursement to eligible students, payment of Rs.3,000/- Crores of pending cases since 2008 and to curb backdoor methods in admission into private Engineering Colleges has been disallowed.

The fourth adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to discuss about the frequent postponement of elections to the Urban Local Bodies and continuance of Special Officers' in these Local Bodies in the State, has been disallowed.

The fifth and the last adjournment motion notice given by Sri Vitapu Balasubrahmanyam Garu and others regarding need to discuss the problems of Government Schools in the State has also been disallowed.

MR. CHAIRMAN: Now, Question Hour.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పని చేసేటువంటి టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ వాళ్లందరికి కూడా 37 యాక్ట్ క్రింద చాలా నష్టం జరుగుతోందని గతంలో కూడా చాలా సార్లు చెప్పడం జరిగింది. ఇప్పటికే వారికి నాలుగైదు లక్షల రూపాయల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కట్ అవుతూ వస్తున్నాయి. మంత్రి గారు కటింగ్ లేకుండా స్టే ఆర్డర్ ఇస్తామని క్రితంసారి హౌజ్‌లో హామీ ఇచ్చారు. తప్పనిసరిగా ఫాలో అప్ చేస్తామని తమరు కూడా చెప్పడం జరిగింది. దానిమీద ఆవేళ సభ subjudiced అయింది. దానిమీద ఆ సభనుండి ఈ సభ వరకు ఏవిధమైన చర్య లేకుండా, కనీసం స్టే ఆర్డర్ కూడా వేయలేదు. ఈ మధ్య కాలంలో చాలా మంది రిటైర్డ్ అయి, నాలుగైదు లక్షల రూపాయలు డిడక్షన్ అవుతూ వుంటే వారు చావు, బ్రతుకుల్లో ఉండే పరిస్థితి వస్తుంది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌తో వారి పిల్లల పెళ్లిళ్లు చేయాలని అనుకునేసరికి, వారి డబ్బులు డిడక్షన్ అవుతూ ఉంటే, వారికి ఎంత బాధగా ఉంటుంది. కొత్తగా వారికి ఇచ్చేది ఏమి లేదు. వారికిచ్చిన దాంట్లో

కట్ చేస్తే ఎలా సార్. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ కాకుండా ప్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్ యాక్ట్ అమెండ్ చేయమన్నాం. ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అమెండ్‌మెంట్ అయ్యేవరకు స్టే ఇవ్వమని అడిగాము, మంత్రి గారు స్టే ఇస్తామని క్యాటగరికల్‌గా కూడా చెప్పారు. అలా చెప్పిన తరువాత కూడా ప్రభుత్వం ఫెయిల్ అయితే ఎలా? దానికి సభా హక్కుల తీర్మానం పెట్టాలని అనుకున్నాం, కాని సమయం లేదు కాబట్టి failure of the Government to comply with the promise made by the Minister in the House. దీనిమీద మళ్లీ ఈవేళ ప్రభుత్వాన్ని హామీ ఇవ్వమనండి.

శ్రీ దామోదర రాజనరసింహ (ఆందోల్) ః అధ్యక్షా, 37 యాక్ట్ చాలా పాతది, ఇది రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించింది. దానిపైన గతంలో గౌరవ మంత్రి గారు ఏమి హామీ ఇచ్చారో నాకు తెలియదు. కాని, ఈరోజు మంత్రి గారితో మాట్లాడిన తరువాత I will come back to the Hon'ble Members..

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, నిన్న కూడా టీచర్ ఎమ్మెల్సీలంతా కలిసి సి.ఎం. గారిని కలవడం జరిగింది. గతంలో కూడా మేమందరం సి.ఎం. గారికి వెళ్లి చెప్పడం జరిగింది. దానికి సి.ఎం. గారు అనుకూలంగా ఉన్నామని చెప్పారు. సి.ఎం. గారు అనుకూలంగా ఉన్నా, మంత్రి గారు అనుకూలంగా లేరండి. అంటే ముఖ్యమంత్రి గారు చెప్పినా కూడా పనులు జరగవా? హౌజ్‌లో చెప్పిన దానికి కూడా పని జరగదా? అనే విధంగా ఇది చాలా బ్యాడ్‌గా వెళుతుంది, అది ప్రభుత్వానికే అప్రతిష్ట. ఇన్ని సార్లు అడగడమనేది కూడా భావ్యం కాదు. రికార్డ్స్‌లోకి వెళ్లండి, సుమారుగా 15 సార్లు దీని మీద చర్చించడం జరిగింది. ఒకొక్కసారి హౌజ్ అంతా కూడా స్థంభించడం జరిగింది.

శ్రీ దామోదర రాజనరసింహ ః అధ్యక్షా, ఈ ఒక్కరోజు సమయమివ్వండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్‌లో కూడా ఈ విషయం మీద రెయిజ్ చేయడం జరిగింది. దానికి అధికారులు ఏమంటున్నారంటే, ఈ హామీలు చెల్లవని చెప్పారు. నేనడేమిటంటే, గౌరవ మంత్రి గారు అనేదే ప్రభుత్వం, ఇంకా ఈ హామీ చెల్లదంటే ఎలా? శాసన మండలిలోనే అమెండ్‌మెంట్ ఇవ్వచ్చు, ఎన్నోసార్లు ఈ విధంగా చట్టాలను అమెండ్‌మెంట్ చేశాం. ఈ హామీ చెల్లదంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ ః డిప్యూటి సి.ఎం. గారు వివరణ ఇస్తామన్నారు కదా.

ఉ.10.10

శ్రీ జెల్లి విల్సన్ (అసెంబ్లీ) ః రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో పేద ప్రజలకు ఐదు విడతల భూ పంపిణీ చేసి, ఆరవ విడత చేస్తామని పదే పదే చెప్తూ వాయిదా వేస్తోంది. ఈ ప్రభుత్వం ఎప్పుడు భూ పంపిణీ చేస్తుందో అని కష్ట జీవులు, పేద ప్రజలు సాగు భూములు, ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ఆ పంపిణీ కార్యక్రమమనేది వాయిదా పడడం సరియైనది కాదు. అలాగే కోనేరు రంగారావు భూ కమిటీ వేశారు. ఆ కమిటీ సిఫార్సుల ఊసే లేకుండాపోయే పరిస్థితి కనిపిస్తోంది. పైగా పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు కూడా ఈ రోజు అన్యాక్రాంతమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కాబట్టి పేద ప్రజలకు భూ పంపిణీ చేయడానికి, ఈ అసైన్డ్ భూములకు రక్షణ కల్పించడానికి ఈ రోజు చర్చను చేబట్టాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఈ సంవత్సరం విద్యార్థులు చాలా తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించి సకాలంలో చర్యలు తీసుకున్నట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. 2008 సంవత్సరం నుండి ఇప్పటివరకు సుమారు రు.3000 కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. దానివల్ల విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలిగే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇంజనీరింగ్, బి.ఫార్మసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కావాలి.

SRI C. DAMODAR RAJA NARASIMHA: Sir, I would like to go on record. 95 శాతం ఫీజు గత సంవత్సరానికి సంబంధించి రీయంబర్స్‌మెంట్ చేయడం జరిగింది. ఇంకా రు.3000 కోట్లు బాకీలు ఉన్నాయి. It is a wild allegation and I request the Hon'ble Member to withdraw it.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః ఇలాంటి విషయాలలో కోర్టులలో కూడా చర్చల మీద చర్చలు జరిగాయి. 'ఎ' కేటగిరి, 'బి' కేటగిరీ పెట్టి బి.ఫార్మసీ చేసేవారికి రు.92 వేలు, రు.61 వేలు తీసుకోవడం జరుగుతోంది. అలాగే కాళాశాలలవారు సొసైటీల పేరుతో, బ్రోకర్ల పేరుతో విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. లక్ష రూపాయలలోపు ఆదాయం ఉన్న ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు అంతవరకు సంతోషం. కానీ బి.సిలు, మైనారిటీల విషయంలో ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ బ్రోకర్లు 850 మంది వికలాంగులను ఇబ్బంది పెట్టారు. వారంతా నా దగ్గరకు వచ్చారు. కర్నూలు జిల్లాకు సంబంధించిన వారిని ఇబ్బంది పెట్టారు.

MR. CHAIRMAN: You have mentioned and even then, the Minister said 95% is settled. You want to pursue your matter yourself…..I have already disallowed our adjournment motion and still, I allowed you to talk….I am not allowing anymore.

SRI SYED AMIN-UL-HASSAN JAFRI: Sir, the Government of Andhra Pradesh is frequently postponing the elections to the Urban Local Bodies i.e. the Panchayat Raj Institutions as well as the Municipal Corporations and Municipalities. Under the Constitutional Amendment, elections to the local bodies have to be conducted within fifteen months of the expiry of the term of elected body. But, in the case of Urban Local Bodies i.e. the Municipal Corporations and Municipalities, the State Government has been postponing the elections for the last TWO years from September 2010 and for the Panchayat Raj Bodies, the elections are being postponed right from July 2011. What is happening means, despite the orders of the Court in this regard, the State Government is dilly dallying the elections for political reasons i.e. sometimes they are afraid of 'Telangana' or sometimes, they are afraid of 'Jagan' factor. Our request is that the State Government should announce the time schedule for conduct of elections to Local Bodies.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, గత బడ్జెట్ సమావేశంలో మేము ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఒక కమీషన్ వేయాలనీ, ఒక నివేదిక తయారుచేసి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని అడిగాము. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు సభలో ఉండి మీరే అలాంటి ప్రయత్నం చేసి ఒక బ్లూ ప్రింట్ తయారుచేస్తే మేము అనుమతించడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగారి ద్వారా చెప్పించారు. మేము దానికి అంగీకరించి ఒక బ్లూ ప్రింట్ రూపొందించాము. దానిని మీ ద్వారా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఇస్తున్నాము. దీనిని ఆధారంగా చేసుకొని ఒక చర్చ జరపమనండి. ఒక కార్యచరణ ప్రణాళిక రూపొందించమనండి దీనిని మీ ద్వారా అందచేస్తున్నాము.

(బ్లూ ప్రింట్‌ను సభాధ్యక్షుల వారి సమక్షమున ఉంచడమైనది)

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాగ్రూప సమాధానములు.

Now let's take Item No.1 of the Agenda.

MR. CHAIRMAN: **LCQ No. 6630 (31)** is postponed at the request of the Members.

**<u>పిసిఐ నిబంధనకు విరుద్ధంగా ఫార్మసీ కోర్సులో ఎడ్మిషన్లు</u>**

LCQ No.6552 (32)

Sarvasri Mohammad Jani, Kanukula Janardhan Reddy and
Kandula Lakshmi Durgesh Prasad, MLCs

Will the Deputy Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the Managements of various pharmacy colleges in the State have resorted to admissions into B. Pharmacy Course illegally without following the norms of Pharmacy Council of India (P.C.I.);

b) Whether it is also a fact that PCI has not permitted for providing admissions for the academic year 2012-13 and as such, more than 6000 students are being affected; and

c) If so, the action taken in this matter?

ANSWER

HON'BLE DEPUTY CHIEF MINISTER: (SRI C. DAMODAR RAJA NARASIMHA)

a) No Sir. Admissions into professional courses including B. Pharmacy are made as per the intake approved by AICTE. Pharmacy Council of India (PCI) regulates the Pharmacy Profession and it is insisting that the maximum intake in B. Pharmacy shall not exceed 100 to recognize the Colleges under PCI norms. From the year 2012-2013, EAMCET admission committee has decided to follow the PCI norms of intake i.e. not more than 100 for admission into B-Pharmacy Courses.

b) No Sir. Admissions into B.Pharmacy courses during 2012-13 are under process.

c) Does not arise.

శ్రీ మహమ్మద్ జానీ (అసెంబ్లీ) ః 2012-13 సంవత్సరానికి సంబంధించి బి.ఫార్మసీ కోర్సుల అడ్మిషన్ ఎప్పటిలోపు పూర్తిచేస్తారు?

శ్రీ సి.దామోదర రాజనర్సింహ ః కన్వీనర్ కోటాకు సంబంధించిన అడ్మిషన్‌లు పూర్తయ్యాయి. మేనేజ్‌మెంట్ కోటాకు సంబంధించి ఈ నెల 22, 24, 26 తేదీలలో అడ్మిషన్‌లు పూర్తవుతాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, నిబంధనలకు వ్యతిరేకంగా సీట్లు భర్తీ చేసినటువంటి 40 బి.ఫార్మసీ కళాశాలల అనుమతిని రద్దు చేసినమాట వాస్తవమా? కాదా? అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అనుమతి ఉంది కనుక మేము సీట్ల సంఖ్యను పెంచుకుని భర్తీ చేస్తామని చెప్పి వారు పెంచుకుంటూ వెళ్ళి, వంద వరకూ పెంచాలనే నిబంధనలకు విరుద్ధంగా 120 నుండి 240 సీట్లదాకా పెంచుకున్న మాట వాస్తవమా? కాదా? అలా పెంచుకుంటూ వెళ్ళిన నలభై ఫార్మసీ కళాశాలలను ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియావారు నిర్ద్వందంగా తిరస్కరించిన మాట వాస్తవమా? కాదా? ఇటువంటి పరిస్థితులలో విద్యార్థుల యొక్క పరిస్థితి ఏమిటి? ఆ కళాశాలలలో చదువుకున్న వారికి గుర్తింపులేకపోతే వారు చదువుకున్న చదువుకు అర్థం ఏమిటి. ఇంత వ్యయ ప్రయాసలకు ఓర్చి వారు చదువుకున్న

తరువాత ఈ రకమైన విధానాలు అవలంబిస్తుంటే మనం ఏమి చేస్తున్నాము? ఈ విషయాన్ని తెలియజేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఈ కళాశాలల వాళ్ళు కొన్ని సంస్థలను కూడగట్టి బ్రోకర్ల పేరు చెప్పి విద్యార్థులను మోసం చేస్తున్న మాట వాస్తవమా? కాదా? అలా మోసం చేసే కళాశాలల గుర్తింపును రద్దు చేస్తారా? లేదా? తెలియజేయమని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) ః అధ్యక్షా, ఈ గుర్తింపులేని కళాశాలలే కాకుండా గుర్తింపు ఉన్న కళాశాలలవారు కూడా పరికరాలు లేకుండా నిర్వహిస్తున్నారు. అటువంటి కళాశాలలు ఎన్ని ఉన్నాయి? దీని మీద ఏమైనా చర్య తీసుకున్నారా? ఇప్పటివరకు వందల కళాశాలలవారు ఎ.ఐ.సి.టి.యు సర్టిఫికేట్ తెచ్చుకుని ఆ విధంగా పాస్ చేయించడం జరుగుతోంది. దీనిమీద ఏమైనా చర్యలు తీసుకున్నదీ, లేనిదీ తెలియజేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ ః అధ్యక్షా, ఈ సంవత్సరానికి సంబంధించి బి.ఫార్మసీ కోర్సుకు రాష్ట్రంలో 278 కళాశాలలు ఉన్నాయి. మొత్తం సీట్లు 24160, అందులో కేటగిరి 'ఎ' 17000 సీట్లు కాగా కేటగిరి 'బి' 7276 సీట్లు. ఇకపోతే గౌరవ సభ్యులు దుర్గేష్‌గారు ప్రస్తావించిన 40 ఫార్మసీ కళాశాలల గుర్తింపు రద్దుకు సంబంధించి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు చర్య తీసుకుంటారు. అలాగే కొన్ని కళాశాలలు ఇష్టానుసారంగా ఇన్‌టేక్ తీసుకున్నారని మా దృష్టికి తీసుకువచ్చారు. ఈ 40 కళాశాలలకు సంబంధించి గుర్తింపు రద్దు కాలేదు. కానీ ఎ.ఐ.సి.టి.యు రెగ్యులేటింగ్ అథారిటీ మినిమం ఇన్‌టేక్ 60 నుంచి 120, 180, 240 వరకు కూడా అనుమతి ఇస్తుంది. ఎ.ఐ.సి.టి.యు రెగ్యులేటింగ్ అథారిటీ ఫార్మసీ కోర్సుకి సంబంధించి 'ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' వారు రెగ్యులేట్ చేస్తారు. వారి నామ్స్ ప్రకారం వంద సీట్లు దాటిన కళాశాలల గుర్తింపును రద్దు చేస్తారు. ఈ సంవత్సరం ఎంసెట్ అడ్మిషన్స్ కమిటీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నామ్స్‌ను ఆచరించి, ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో దానిని ప్రవేశ పెట్టడం జరిగింది.

ఉ. 10.20

పి.సి.ఐ. సర్టిఫికేట్ ఉంటేనే భవిష్యత్తులో ఫార్మసీ వ్యాపారం చెయ్యాలన్నా, ఉద్యోగం చెయ్యాలన్నా సేఫ్‌గా ఉంటుందన్న ఉద్దేశ్యంతో, అడ్మిషన్ కమిటీ ఒక నిర్ణయం తీసుకుంది. గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ కనుకుల జనార్ధనరెడ్డి అన్నట్లుగా కొన్నిచోట్ల బ్రోకర్ల వ్యవస్థ ఉన్నదని, కొన్ని కళాశాలలో ప్రయోగశాలలు లేవని అన్నారు. ఒక్క ఫార్మసీకి సంబంధించి కాదు, ప్రధానంగా ఇంజనీరింగ్ కళాశాలలు,

మొదలైన వాటికి సంబంధించి మన రాష్ట్రంలోనే అధికంగా కళాశాలలు ఉన్నాయి. ప్రమాణాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. కొన్ని కళాశాలలు మాత్రమే ప్రమాణాలను పెంచుకుంటూ వెడుతున్నారు కానీ, చాలా కళాశాలలో ప్రమాణాలు లేకపోతున్నాయి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని సుమారు రూ.1700 నుంచి రూ.1800 కోట్ల మేర ఫీజు రీయింబర్సుమెంటు స్కీం ద్వారా ప్రభుత్వం వెచ్చిస్తోంది. ఈ కళాశాలలో ప్రమాణాలను పెంచే విధంగానూ మరియు క్వాలిటీని పెంచేవిధంగా ఏఐసిటిఇ నార్మ్స్‌ని, పిసిఐ నార్మ్స్‌ని ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువస్తోంది. ప్రస్తుతం ఈ బిల్లు శాసన సభలో చర్చకు ఉంది. టాస్క్‌ఫోర్స్ అనే ఒక కమిటీని ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా జారీచేసి, ప్రతి కళాశాలని పరిశీలించాలని, అదేవిధంగా ప్రతి కళాశాల కూడా ఏఐసిటిఇ మరియు పిసిఐ, యూనివర్శిటీ నార్మ్స్‌ను ఇంప్లిమెంటు చేస్తున్నారా, లేదా అనే విషయాలను పరిశీలన చేసిన తరువాత వాటిపైన ఖచ్చితంగానూ, కఠినంగానూ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) : మంత్రిగారు చెప్పినట్లుగా చాలా కఠినంగా వ్యవహరిస్తాము అని చెప్పిన మాట నిజంగా చాలా ఉపయోగకరమైనది. అయితే, ఇక్కడ అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఇచ్చినటువంటి నిబంధనల ప్రకారం కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా సీట్లను పెంచేసుకుంటున్నారు. ఏది చదువుకున్నా, ఏ చదువులు పూర్తి చేసినా చిట్టచివరిగా భారత ఫార్మసీ మండలి వారు నిర్ధారిస్తే, తప్ప ఆ చదువుకి ఉపయోగం లేదనే మాట మనకు తెలిసిపోతోంది. కాబట్టి భారత ఫార్మసీ మండలికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలికి మధ్య సమన్వయం కల్పించడానికి ఒక యంత్రాంగం మనకు అవసరం. లేకపోతే, వారు సీట్లు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చేస్తున్నారు. అదేవిధంగా, వారు సీట్లు పెంచుకోవడానికి అవకాశం ఉండి, సీట్లు పెరిగినంత మాత్రాన అది ఉపయోగకరం లేని చదువు అవుతోంది. దానిని నియంత్రించే విధానం మన దగ్గర ఉండకపోతే, ఒక ప్రక్కన పెంచుకునే అవకాశం, మరొక ప్రక్కన దాని అనుమతిని రద్దు చేసుకునే విధానం ఉంటే ఇక అది దేనికి ఉపయోగపడుతుంది? ఈ రెండింటిని సమన్వయ పరచడానికి మన దగ్గర ఉన్న యంత్రాంగం ఏమిటి? దానికి ఒక మెజానిజం ఏమైనా ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా ...

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : గురువుగారూ, మీరు విద్యాశాఖలో చాలా మేధావులు. మేము కొంచెం తక్కువ ఉన్న వాళ్ళము. అధ్యక్షా, మంత్రిగారు సమాధానం బాగా చెప్పారు. ఆయనను గౌరవిస్తూ, మంత్రిగారు చెప్పిన అంశంలో కళాశాలలకు సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, అది కూడా చాలా సంతోషం. గతంలో లెజిస్లేటివ్ సభ అని కమిటీ వేసినప్పుడు అందులో చాలా కాలేజీలను ఇన్‌స్పెక్షన్ చేస్తే, అందులో చాలావరకూ ప్రమాణాలు లేవు. కావున వీటికి సంబంధించి మంత్రిగారు ఒక కమిటీని వేసినట్లయితే చాలా సంతోషం. మంత్రిగారు చాలా కఠినమైన చర్యలు

తీసుకుంటున్నారు. ఆయన కూడా కొన్ని కళాశాలలను పరిశీలిస్తే అవి ఎలా ఉన్నాయో ఆయనకే తెలుస్తుంది.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః మంత్రిగారే ప్రమాణాలు లేవని అంగీకరిస్తున్నారు. కానీ, ప్రతి కాలేజీకి యూనివర్శిటీ అఫిలియేషన్ ఇవ్వాలి. యూనివర్శిటీ అఫిలియేషన్ అనే దగ్గరనే మీకు మానిటరింగ్ ఉంటుంది. మరి యూనివర్శిటీ ఎందుకు అపిలియేషన్ చేయకుండా, అఫిలియేషన్‌లో సరైన సమాచారం లేకుండా ఎందుకు ఈ పర్మిషన్లను కంటిన్యూ చేస్తోంది. మన యూనివర్శిటీలు చేయని పనిని ఇప్పుడు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, ఆ పనులను ప్రభుత్వం చేస్తానంటోంది. గతంలో ప్రభుత్వం ఇంజనీరింగు కళాశాలల మీద ఒక హై లెవెల్ కమిటీని వేసింది. ఆ కమిటీ రిపోర్టును మాకు సభలో ఇచ్చారు. ఆ కమిటీ రిపోర్టును ఏమైనా అమలు చేశారా? ఆ కమిటీ నివేదికలను ఇంతవరకూ అమలు చేసిన దాఖలాలు లేవు. మరి ఈ టాస్క్‌ఫోర్సు అనేది కేవలం ఫీజు రీయింబర్సుమెంటు కాంట్రవర్సల్ వచ్చింది కనుకు వేశారా, లేక నిజంగా చిత్త శుద్ధి ఉంటే, యూనివర్శిటీ అఫిలియేషన్ దగ్గరే తేలిపోవాలి కదా! మరి ఎందుకు తేల్చడం లేదో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ దామోదర రాజనర్శింహ ః అధ్యక్షా, సభ్యులు శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, పెద్దలు శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డిగారు, విద్యా రంగంలో నిష్ణాతులైన డా. కె. నాగేశ్వర్ చెప్పినట్లుగా let me make it very clear ప్రతి ఒక్క సీటు మేనేజ్‌మెంట్ కోటాలో ఆన్‌లైన్‌లో ఉండాలని చెప్పి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఇచ్చిన ఆర్డరును కొట్టి వేయలేదు, వాటిని వచ్చే సంవత్సరం అమలు చేయమని చెప్పింది. అయినా, ఇప్పుడు ఉన్న జీవోను ఇంప్లిమెంటు చేస్తున్నాము. ఈ రోజు కూడా మెరిట్‌ను ఖచ్చితంగా పాటించాలని చెప్పి, కాలేజీలకు ఒక కమిటీని వేసి, ఆ కమిటీ ఇన్‌స్పెక్షన్ చేసిన విషయాలను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రెండవది, యూనివర్శిటీలను పర్యవేక్షణ చేసి, ఇన్‌స్పెక్షన్ చేసే అధారిటీ ఉన్నా, Ultimately Government is responsible, it's not the Universities. Therefore, Government felt that it is need of the hour మేము కూడా దానిని ఇంప్లిమెంట్ చేయాలి. మాకు కూడా హక్కు ఉన్నది. ప్రభుత్వం ద్వారా ఒక ఆర్డినెన్స్ ద్వారా ఒక అమెండ్‌మెంటును తీసుకువచ్చి, ప్రతి కళాశాల యొక్క ప్రమాణాలను పెంచాలి. అంతేగాకుండా, ప్రతి కళాశాల ప్రమాణాలతో కూడినదని, సెక్యూరిటీతో ఉన్నదని, ప్రయోగ శాలలు, కంప్యూటర్ ల్యాబులు, గ్రంధాలయాలు ఉన్నాయనే విషయాలపై తల్లిదండ్రులకు మనం విశ్వాసాన్ని కలుగచేయాలి. ఈబాధ్యత మన మీద ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకునే టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేసి, ఇంజనీరింగు కళాశాల, ఫార్మసీ కళాశాల ఏదైనా ప్రతి కళాశాల కూడా ఏఐసిటిఇ, యూనివర్శిటీ, పి.సి.ఐ. నార్మ్స్ పాటిస్తున్నాయా, లేదా లేకపోతే ఎక్కడైనా ఉల్లంఘనలు ఉంటే, వాటిని ప్రభుత్వం ఖచ్చితంగా అఫిలియేషన్ విత్‌డ్రా

చేయడం, లిఖిత పూర్వకంగా ఏఐసిటిఇకి పంపించడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, చివరిగా నాది ఒక ప్రశ్న. మంత్రిగారు చెప్పిన వాస్తవాలు బావున్నాయి కానీ, ఇప్పటివరకూ ఎన్ని కళాశాలలను ఇన్‌స్పెక్షన్ చేశారు, ఎన్ని రద్దు అయినాయి, ఇప్పటివరకూ ప్రభుత్వం వద్ద ఉన్న జీ.వో.లు అన్నీ కరెక్టే, వాటిని మేము ఏమీ కాదనడం లేదు. ఇప్పుడు అడ్డదారిన కళాశాలలు వచ్చాయి, వాటి వలన ఎంతో నష్టం జరుగుతోంది, వాటిని ఎంత త్వరగా పరిశీలిస్తారో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దామోదర రాజనర్శింహ : గౌరవ సభ్యులు శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డిగారికి ఇంజనీరింగు కళాశాలలు, ఫార్మసీ కళాశాలలకు సంబంధించి బాగా అనుభవం ఉన్నట్లుంది. కనుక వాస్తవ విషయాలు కూడా వారికి తెలుసు. అధ్యక్షా, ఈ నెల చివరిలో అడ్మిషన్ల తరువాత ఇన్‌స్పెక్షన్‌ను మొదలు పెట్టి, రెండు మాసాలలో ప్రతి కళాశాల యొక్క రిపోర్టును తెప్పించుకుని, దానిని విశ్లేషణ చేసిన తరువాత వాటిల్లో లోపాలు, లొసుగులు ఏమైనా ఉంటే, వాటిని యూనివర్శిటీలకు, ఏఐసిటిఇలకు తెలియజేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: L.C.Q. No.6668 (33) is postponed at the request of the Member.

## ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు

ప్రశ్న నెం. 6495 (34)

సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, కనుకుల జనార్ధన్ రెడ్డి,
గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్యక్షే, ఆరోగ్య బీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) అనేక ప్రాంతాలలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్య పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబులకు రోగులను పంపుతూ వేధిస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొనే చర్యలేమిటి ;

ఇ) జిల్లాలలోని పిహెచ్‌సిల పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీమిత్రలు, ఆరోగ్యశ్రీ వెట్‌వర్క్‌లను నియంత్రించడానికి ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నిస్తున్నది?

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీ కొండ్రు మురళీ మోహన్)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఆరోగ్యశ్రీమిత్రను జిల్లా కలెక్టరు జిల్లా స్థాయిలో ఔట్‌సోర్సింగ్ ఏజన్సీల ద్వారా నియమించడమయింది. ప్రస్తుతం రెండు రకాలైన ఆరోగ్యమిత్రలు ఉన్నాయి. అవి ః

1. పిఎఎం అంటే ; పిహెచ్‌సి ఆరోగ్య మిత్రలు
2. ఎన్‌ఎఎం అంటే; నెట్‌వర్క్ ఆరోగ్య మిత్రలు

ప్రతి 'పిహెచ్‌సి'కి ఆరోగ్య మిత్రలలో 'పిహెచ్‌సి' పిహెచ్‌సి ఆరోగ్య మిత్రలలో 'పిహెచ్‌సి' సిబ్బంది ఉంటారు. వారిని డివిజనల్ టీమ్ లీడర్ (డిటిఎల్) పర్యవేక్షిస్తారు.

ప్రతి 'ఎన్‌డబ్ల్యుహెచ్' కనీసం ముగ్గురు (3) సిబ్బంది చొప్పున ఎన్‌డబ్ల్యుహెచ్ ఆరోగ్యమిత్రల (ఎన్‌ఎఎం)లో నెట్‌వర్క్ ఆసుపత్రుల (ఎన్‌డబ్ల్యుహెచ్) సిబ్బంది ఉంటారు. వారిని నెట్‌వర్క్ టీమ్ లీడర్ (ఎన్‌టిఎల్) పర్యవేక్షిస్తారు.

ఔట్‌సోర్సింగ్ ఏజన్సీ ద్వారా నియమితులైనట్టి అన్ని జిల్లాలలోని సిబ్బందిని జిల్లా సమన్వయాధికారి ద్వారా జిల్లా కలెక్టరు నియంత్రించారు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, చాలా సందర్భాలలో ఆరోగ్యశ్రీ విషయంలో వైద్య నిర్ధారణ చేసే అంశాలలో బయట ఉన్నటువంటి ఈ పాథలాజికల్ ల్యాబరెటరీలకు పంపించడం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుంది. ఇది జరగడం లేదనడం వాస్తవం కాదు. ఖచ్చితంగా ఆ రకంగా, అక్కడ ఉన్నటువంటి డాక్టర్లు కూడా వారికి బయట ఉన్న పాథలాజికల్ ల్యాబ్స్‌లో ఉన్నటువంటి పార్ట్‌నర్ షిఫ్ మరియు ఇతరత్రా కారణాల వలన రోగులను అక్కడకు పంపించడం జరుగుతుంది. దానిని మనం నియంత్రించాలి. రెండవ అంశం ఏమిటంటే, ఈ కార్పొరేట్ వైద్యాన్ని ప్రతి పేదవాడికి కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటైన ఈ రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో చాలామంది కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్ళి వైద్యం చేయించుకుంటున్న మాట వాస్తవం. అయితే, వారు కూడా మంచి వైద్యం అందించడం అనే కార్యక్రమం ఒక ప్రక్కన ఉన్నా, మరొకటి జరుగుతున్నదేమిటంటే, ఆ ఆసుపత్రులలో ఉన్న రూము రెంటు సుమారు రూ.6,000 నుంచి రూ.9,000ల దాకా వేసి, అట్టిమేటుగా ప్రభుత్వానికి నష్టం వచ్చే విధంగా

వాళ్లు విపరీతమైన ఛార్జీలను వసూలు చేస్తున్నారు. వాటిని రీయింబర్సు చేసేటపుడు ప్రభుత్వానికి చాలా భారం అవుతుంది. ఈ రకంగా లక్షలాది రూపాయలు వేస్తున్న విధానం ఉన్నప్పుడు ఆ లక్ష రూపాయలు మించిన వాటిపై మనం ఏమైనా ఒక ప్రత్యేకమైన తనిఖీని ఏర్పాటు చేసే విధానాన్ని ఏర్పాటు చేయగలమా? ఈ విషయాలు తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఫీజు రీయింబర్సుమెంటుకు సంబంధించి ప్రభుత్వం భరిస్తున్నప్పుడు ముందు డబ్బులు కట్టించుకుని, తరువాత తీసుకోవలసిన అవసరం ఎంతవరకూ ఉంటుంది. వైద్యం చేయించుకున్న వారు ముందు డబ్బులు చెల్లించాక, ప్రభుత్వం తిరిగి అందులో ఏదైనా కట్ చేసినా తిరిగి ఆ డబ్బులు వారికి రావు. ఆ ప్రజలు ఒక పేషెంటుగా ఉండి తిరిగి మళ్ళీ డబ్బులు కట్టాలంటే, వారు ఎక్కడ నుండి తెచ్చి కడతారు. ఆరోగ్యశ్రీ అనేది పేదల గురించి ఉన్న పథకం కావున ఇది ఎంతవరకూ సబబని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

*ఉ.10.30*

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా! ఆరోగ్య శ్రీ పథకం చాలా గొప్ప ఆశయంతో ప్రారంభించినదని మనందరికీ తెలుసు. ఇది నిరుపేదల పాలిట సంజీవని అని, నిరుపేదల జీవితాలకు బీమా కలిగించి, పేద వర్గాలకు ఉపయోగపడే పథకం అనీ తెలుసు. ఇంత సత్సంకల్పంతో ఉన్న ఆరోగ్య శ్రీ పథకానికి ఈ మధ్య కాలంలో కొన్ని తూట్లు పడుతున్నట్లు చూస్తున్నాము. కోట్లాదిరూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతూ ఉన్నప్పటికీ, ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల యాజమాన్యం కొన్ని అవకతవకలకు పాల్పడుతున్నట్లు అనేక సందర్భాలలో మనం చూశాము. దీని మీద ఖచ్చితమైన నిఘా, నియంత్రణ లేకపోతే, రాష్ట్ర ప్రభుత్వం నిధులు వృధా అవుతాయనే భావనలో ఉన్నాము. రూ.50 వేలు దాటిన ప్రతి చికిత్సకు కూడా, ఖచ్చితంగా నిధుల మీద నియంత్రణ, నిఘా ఉన్నట్లయితే, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడకుండా ఉంటుందని, మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం) : అధ్యక్షా! గౌరవ సభ్యులు శ్రీ కందుల దుర్గేష్ ప్రసాద్ చెప్పినట్లు, ఆసుపత్రులలో పాథాలజీ లాబ్స్‌ను ఎంపవర్‌మెంట్ చేసి, వాటిని ఆసుపత్రులతో టైఅప్ చేయడం జరుగుతుంది. అందులో ఏమైనా అవకతవకలు జరిగినట్లయితే, కమిటీ ద్వారా హయ్యర్ అథారిటీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికీ ఇలాంటి 97 ఆసుపత్రుల మీద చర్యలు తీసుకున్నాము. 200 ప్రైవేటు ఆసుపత్రులు, 150 గవర్నమెంటు ఆసుపత్రులు, నెట్ వర్క్ ఆసుపత్రులు అన్నీ కూడా ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్నాయి. ఇప్పటికీ రూ.4,500 కోట్లతో ఈ రాష్ట్ర ప్రభుత్వం 16 లక్షల ఆపరేషన్లను ఆరోగ్య శ్రీ పథకంద్వారా చేశారు. గత సంవత్సరం 1380 కోట్లు ఖర్చు పెట్టి నాలుగు లక్షల ఆపరేషన్లు చేయడం జరిగింది. ఆరోగ్య శ్రీ పథకంలోని అవకతవకలను నియంత్రించడానికి పి.హెచ్.సి స్థాయిలో పి.హెచ్.సి ఆరోగ్య మిత్రలు ఉంటారు.

ప్రయివేటు ఆసుపత్రులలో నెట్‌వర్క్ ఆరోగ్య మిత్రలు ఉంటారు. వీరిని కంట్రోలు చేయడానికి డివిజనల్ కంట్రోల్ మేనేజర్లు ఉంటారు. డివిజనల్ కంట్రోల్ మేనేజర్ మీద, ఒక డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉంటారు. వీరందరి పైన డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఉంటారు. వీరందరూ కలెక్టరుగారి ఆధ్వర్యంలో పనిచేస్తారు. వీరందరిలో ఎవరికి కంప్లయింటు చేసినా, వెంటనే సంబంధిత సి.ఇ.ఒ లేదా ఆరోగ్య శ్రీ డిపార్టుమెంటు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే సభ్యులు శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్య శ్రీ పథకంతో ఒక రోగి ప్రయివేటు ఆసుపత్రులలో చేరిన వెంటనే డబ్బులు అడుగుతున్నారన్నారు. అలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మిగతా సభ్యులు ప్రస్తావించిన అంశాలు – ఒక లక్షకు, రెండు లక్షల రూపాయలకు ఆరోగ్య శ్రీ పథకం ఉండదు, ఆరోగ్య శ్రీ ప్రొసీజర్ ప్రకారం ఎంత ఖర్చు అయితే అంత, సంబంధిత ఆసుపత్రులకు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. ప్రతి చికిత్సకు ఇన్ని వేల రూపాయలని ముందే నిర్ణయించడం జరుగుతుంది. ఆ నిర్ణయించిన డబ్బులనే ఇస్తాము. అలాగే ఆసుపత్రుల మీద నియంత్రణ ఉండాలని చెప్పారు. ఇప్పటివరకు అయితే నియంత్రణ లేదు. మధ్యతరగతి కుటుంబాల వారు కార్పోరేటు ఆసుపత్రులకు వస్తే పుస్తెలు కూడా అమ్ముకునే పరిస్థితి ఆ ఆసుపత్రులలో ఉంది. ఏ చిన్న చికిత్సకు వెళ్ళినా, వివిధ రకాల పరీక్షల పేరు మీద (రక్త పరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రేలు) మినిమం రూ.50 వేల నుంచి, ఐదారు లక్షలు వసూలు చేస్తున్నారనే విషయం వాస్తవం. నియంత్రణ గురించి సభ్యులు అడిగారు, మీరు కూడా అడిగారు కాబట్టి...

మిస్టర్ ఛైర్మన్: నేనడగలేదు. సభ్యులు అడిగారు కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేయండి, ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్లక్ష్యం చేయకండి అన్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా! ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ట పరచడానికి రూ.1300 కోట్ల పైన ముఖ్యమంత్రిగారు వెంటనే మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ట పరచడానికి అన్ని చర్యలను తీసుకుంటున్నాము. కార్పోరేటు ఆసుపత్రులపై నియంత్రణ ఉండాలని సభ్యులందరూ కోరుకుంటున్నారు కాబట్టి దానిమీద గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. ఖచ్చితంగా దానిమీద ఏదో ఒక కమిటీ వేయడమో, గైడ్‌లైన్స్ ఎలా చేయాలనేది త్వరలో మీకు తెలియజేస్తాము అధ్యక్షా.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా!....

MR.CHAIRMAN: Kanukula Janardhan Reddy Garu. Please, take your seat. You are disobeying me. I am not allowing…

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి: ఇలా మా నోరు నొక్కేస్తే ఎలా సార్. పేషంట్లు వెళ్ళిన వెంటనే చికిత్స చేయకుండా డబ్బులు అడుగుతున్నారు. అక్కడ రోగులు చనిపోతున్నారు. చనిపోయిన తరువాత డబ్బులు ఏమి చేసుకుంటాము?

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : ఆరోగ్య శ్రీ పథకంలో ముందే డబ్బులు తీసుకోవడం అనేది లేదు.

మిస్టర్ ఛైర్మన్: ఇది ప్రశ్నోత్తరాల సమయం. చర్చ కాదు. I have to distribute the time for other items of the business of this August House. How long you can prolong it? ప్రక్కనే కూర్చున్నారు, చెప్పారు, అయిపోయింది. ఒక్కటే విషయం – ప్రభుత్వ ఆసుపత్రులలో నియంత్రణ కావాలి, వాటిని పటిష్ట పరచాలి. ఇవి రెండే విషయాలు. మీరు కూడా అర్థం చేసుకోవాలి. ఇలా అయితే కష్టం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా! ప్రభుత్వం నుంచి ఆరోగ్య శ్రీ పథకానికి ఎన్ని నిధులు పోతున్నాయి. గత రెండేళ్ళలో ఎన్ని నిధులు పెంచారో? తగ్గించారో? చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్: ఒక్క మాట చెప్పాను ఆరోగ్య శ్రీ పథకం మీద నియంత్రణ ఉండాలి, ప్రభుత్వాసుపత్రులను పటిష్ట పరచాలి అని చెప్పాను. ఈ రెండు విషయాలు చాలు కదా. ఇందులో అన్నీ వస్తాయి కదా? ఎన్ని సార్లు చెపుతారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింప చేస్తేనే ....

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు (అసెంబ్లీ ) : సార్, ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడంలో ఆరోగ్య మిత్రల పాత్ర అత్యంత ప్రధానమైనది. వారికి హెచ్.ఆర్ పాలసీ కానీ, వారియొక్క వ్యవస్థను సరిచేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచించి, పటిష్టమైన చర్యలు తీసుకోగలదా అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. ఆరోగ్యశ్రీ పథకం మీద నియంత్రణ ఉండాలి, అది ప్రక్కదారి పడుతుందని అందరూ ఒప్పుకున్న మాట. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేయాలి. ఈ రెండు అంశాలే కదా? కానీ ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి. కూర్చోండి. విద్యుత్ మీద చర్చ జరపాలి. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. My struggle is also only for that.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : సభ్యులు జనార్ధన్ రెడ్డిగారు డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు, కానీ అక్కడ అన్ని ఆసుపత్రులలో ఆరోగ్య మిత్రలు ఉంటారు. వారు రోగిని ఆసుపత్రులలో చేర్చుకొని, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషను, డాక్యుమెంటేషను అలాగే cashless transmission, సర్జరీకి సంబంధించిన కౌన్సిలింగ్ వారు చేయాలి. ఇందులో ఏవి సజావుగా జరగక పోయినా, పైన చెప్పిన నలుగురిలో ఎవరికి చెప్పినా కూడా, ఆరోగ్య మిత్రల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆసుపత్రుల యాజమాన్యం డబ్బులు అడిగినా కూడా వారిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పెద్దలు కొన్ని అంశాలు అడిగారు, ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ట పరుస్తున్నాము. '133' ప్రొసీజరు ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ట పరచడం కోసమే ఉంది. ముఖ్యమంత్రిగారి కోరిక కూడా కనీసం 40 శాతం ఆరోగ్యశ్రీ పథకానికి ఆపరేషన్లు ప్రభుత్వాసుపత్రులలోనే జరగాలని. దానికి సంబంధించిన మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి ఎంత డబ్బులు కావాలన్నా అందజేస్తామని చెప్పడం వారు జరిగింది. ఇప్పటికే అధికారులతో పలు సార్లు మాట్లాడడం జరిగింది. ఈ సంవత్సరం తప్పకుండా ఫలితాలు రావడం జరుగుతుంది.

10.40a.m.

## రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా

ప్రశ్న నెం . 6524 .. సర్వశ్రీ జల్లి విల్సన్, పి.జె.చంద్రశేఖర్ రావు, ఎమ్మెల్సీలు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారా?

అ) విత్తనాల కొరత సమస్యను అధిగమించడానికి తీసుకునే చర్యలేమిటి?

ఆ) రైతులందరికీ నాణ్యమైన విత్తనాలను సమకూర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇ) నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్న వ్యక్తులపైనా, వాటిని అరికట్టడానికి తీసుకునే చర్యలేమిటి?

వ్యవసాయ శాఖా మంత్రి(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)ః

అ) రాష్ట్రంలో ఎటువంటి విత్తనాల కొరత లేదు. రైతులకు సరఫరా, పంపిణీ చేయడం కోసం తగినంత పరిమాణంలో వివిధ పంట విత్తనాలు లభ్యంగా వున్నాయి.

ఆ) వివరాలను వివరణ-1 రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) వివరాలను వివరణ- II రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం.6524లోని (బి) ఖండానికి సమాధానం**

**వివరణ - I**

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1983 విత్తనాల (నియంత్రణ) ఉత్తరువు క్రింద విత్తన ఉత్పత్తిదారులకు, డీలర్లకు లైసెన్సులను ఇవ్వడం ద్వారా మంచి నాణ్యత గల విత్తనాలు సరఫరా అయ్యేటట్లు చూస్తున్నది.
2. అంతేకాక, పంటకాలం ప్రారంభం కావడానికి ముందు వ్యవసాయ శాఖ నిర్వహించిన రైతు చైతన్య యాత్రలలో, లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల నుండి మాత్రమే నగదు / పరపతి రశీదును పొందుతూ విత్తనాలు కొనుగోలు చేసేలా ప్రతిష్ఠాయిలో రైతులకు విస్తృత ప్రచారాన్ని కల్పించడమయింది.
3. విత్తన చట్టాల ప్రకారంగా రెగ్యులేటరీ పనిని నిర్వహించడానికి విత్తన ఇన్‌స్పెక్టర్లకు విత్తన చట్టాలపై శిక్షణను ఇవ్వడమయింది.
4. ప్రీ మార్కెటింగు దశ నుండే మంచి నాణ్యత గల బిటి ప్రత్తి విత్తనాలను సరఫరా చేసే విధంగా చూడడానికి రాష్ట్రంలో బిటి ప్రత్తి హైబ్రిడ్ విత్తనం విడుదల చేయడానికి ముందుగా నాణ్యత మదింపును అమలుపరచడమయింది.
5. బిటి ప్రత్తి హైబ్రిడ్‌లలో బిటి ప్రొటీన్ పరిమాణాత్మకతను, క్రమానుగత విత్తన విశ్లేషణను చేపట్టడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరికరాలతో ప్రయోగశాలలను పటిష్టపరచడం.
6. విత్తన ఉత్పత్తిదారులు, డీలర్లు, రైతులు, ఫిర్యాదుదారులకు విత్తన పరీక్ష కోసం సింగిల్ విండో డయాగ్నోస్టిక్ సదుపాయం క్రింద జిల్లా స్థాయిలో విత్తన పరీక్షల సేవలను అందించడానికి 19 జిల్లా విత్తన పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం.
7. జన్యుపరంగా మార్పు చేసిన రకాలు, ఇతర, విభిన్న రకాలలో జన్యు స్వచ్ఛత, అంశాల ధృవీకరణ, బిటి ప్రొటీన్ శాతాన్ని పరిశీలించేందుకు "డిఎన్ఏ" ఫింగర్ ప్రింటింగ్ ప్రయోగశాలను ఏర్పాటు చేయడం. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రతి విత్తనాల చట్టం క్రింద డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ ప్రయోగశాలను కూడా ప్రకటించడమైంది. ఇది ప్రత్తికి రెఫరల్ ప్రయోగశాలగా వ్యవహరిస్తుంది.

**కన్నా లక్ష్మీనారాయణ,**
**వ్యవసాయ, అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ శాఖ మంత్రి**

## శాసనపరిషత్తు ప్రశ్న నెం.6524లోని (సి) ఖండానికి సమాధానం

### వివరణ - II

1. మార్కెట్‌లో నాసిరకం విత్తనాల చలామణిని అరికట్టడానికి 2012-13 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా 13650 విత్తన నమూనాలను సేకరించాలని లక్ష్యంగా వుంది. అందులో 9314 నమూనాలను సేకరించి, పరిక్షించడమయింది.

2. నకిలీ విత్తనాల బెడదను నియంత్రించేందుకు, నిఘా, పోలీసు శాఖలతో ఆకస్మిక తనిఖీ పాయింట్ల కోసం రాష్ట్ర స్థాయి, అలాగే జిల్లా స్థాయి రెండింటిలో ప్రత్యేక స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం.

3. 1966, విత్తనాల చట్టం క్రింద లైసెన్సులను-రద్దు చేయడం, నిత్యావసర సరకుల చట్టం క్రింద సరకులను స్వాధీనం చేసుకోవడం, ఐపిసి క్రింద క్రిమినలు చర్యను తీసుకోవడం వంటి చర్యలను తీసుకోవడమవుతున్నది.

4. అవినీతికి పాల్పడే ఏజెంట్ల కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఒక కొత్త విత్తన చట్టాన్ని రూపొందించడమవుతున్నది.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి పరిస్థితికి చాలా భిన్నంగా వుంది. విత్తనాలు పుష్కలంగా సరఫరా చేస్తున్నామని వారు అంటున్నారు. కానీ పత్రికలలో చూసినా, ఎక్కడ చూసినా రైతులు బారులు తీరి మాకు విత్తనాలు ఇవ్వండని చెప్పి గగ్గోలు పెడుతున్నారు. కానీ అదేదీ మంత్రిగారి దృష్టిలో, వ్యవసాయ శాఖ దృష్టిలో ఉండడం లేదు. గత సంవత్సరం ఎన్ని విత్తనాలు మీరు పంపిణీ చేశారు? ఈ సంవత్సరం ఎన్ని లక్షల ఎకరాలు సాగు చేస్తామని మీకు లెక్క వచ్చింది? ఇక్కడ స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మన రాష్ట్రానికి పది లక్షల ప్యాకెట్ల విత్తనాలు సరఫరా చేస్తామని మహికో కంపెనీ వాళ్లు ప్రభుత్వంతో అగ్రిమెంటు చేసుకున్నారు. కాని వాళ్లు సరఫరా చేసింది కేవలం ఆరు లక్షల ప్యాకెట్లని మాకున్న సమాచారం, అది వాస్తవమా? కొరతను సృష్టించి రూ.930లు ఉండవలసిన విత్తన ప్యాకెట్‌ను రూ.2000, రూ.2500లకు అమ్మి రైతాంగాన్ని దోచుకుంటున్న విషయం వాస్తవమా? మహికో కంపెనీ వాళ్లు ఈవిధంగా మహారాష్ట్రలో చేస్తే, మహారాష్ట్ర ప్రభుత్వం వాళ్ల అగ్రిమెంటు మొత్తాన్ని క్యాన్సిల్ చేశారు. మహికో కంపెనీ వాళ్లు మన

రాష్ట్రంలో కూడా ఆవిధంగా చేశారు కాబట్టి మన ప్రభుత్వం అలాంటి చర్య వారి మీద ఏదైనా తీసుకుంటుందా? లేకపోతే మహికో కంపెనీకి, మనకు ఏమైనా లాలూచీ వుందా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ అ (గుంటూరు వెస్ట్ ) ః అధ్యక్షా, దగ్గర దగ్గరగా 80లక్షల హెక్టార్లకు గాను 52 లక్షల క్వింటాళ్ల విత్తనాలు కావాలనే అంచనా ప్రభుత్వం దగ్గర వుంది. దానికి తగినట్లుగా జిల్లాలలో ఎపి సీడ్స్ ద్వారా ప్లేస్‌మెంటు చేయడం జరిగింది. నార్మల్‌గా ప్రతి సంవత్సరమూ 18 రకాల విత్తనాలకు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం గానీ, మన రాష్ట్ర ప్రభుత్వం పోర్షన్ ద్వారా గానీ విత్తన సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం రూ.287కోట్ల విత్తన సబ్సిడీతో 19.52లక్షల క్వింటాళ్ల విత్తనాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. మహికో కంపెనీ విషయానికి వస్తే – ఈ సంవత్సరమే కాదు, జనరల్‌గా ఈ మహికో కంపెనీ ప్రత్యేకించి తెలంగాణా జిల్లాలలో ఒక రకమైన ప్రచారం చేసుకుని, ఆ ప్రచారానికి అనుగుణంగా వాళ్లు ప్రొడక్షన్ తీసుకురాక పోవడం, సప్లై చేయకపోవడమన్నది ప్రతి సంవత్సరమూ జరుగుతున్న చర్య . ఈ సంవత్సరం పది లక్షల క్వింటాళ్లు ఇవ్వమని కమీషనరేట్ నుంచి మహికో కంపెనీకి ఇండెంట్ ఇవ్వడం జరిగింది. మొట్టమొదట 15లక్షల క్వింటాళ్లన్నారు, తర్వాత సప్లై చేయలేమంటే పది లక్షల క్వింటాళ్లయినా చేయమన్న పరిస్థితి వుంది. విల్సన్‌గారు చెప్పిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఎందుకంటే డిమాండ్ ఎక్కువగా వుంది కానీ సప్లై తక్కువగా వుంది. ప్రొడక్షన్ కూడా తక్కువగా వుంది. మన రాష్ట్రంలో పండించి ప్రాసెస్ చేసినవి 6.5లక్షల ప్యాకెట్లు . వాళ్లు 1.5లక్షల ప్యాకెట్లను మార్కెట్ చేయడం జరిగింది. ఆ విషయం మా దృష్టికి వచ్చినపుడు, తతిమ్మా 5లక్షల విత్తన ప్యాకెట్లను కమీషనర్ హ్యాండెడోవర్ చేసుకుని, ప్రతి జిల్లాలో కలెక్టర్స్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. డిమాండుకు అనుగుణంగా బిటి కాటన్ విత్తనాలను మార్కెటులో దగ్గర దగ్గర 110లక్షల ప్యాకెట్లను possession చేయడం జరిగింది. ఈ సీజన్‌కు బిటి కాటన్ అమ్ముడుపోయింది 86లక్షల పాకెట్లు మాత్రమే. రైతుల్లో ఒక రకమైన అపోహ వుంది. బిటి కాటన్‌లో మహికో కంపెనీ మాత్రమే ప్రొడక్షన్ ఇవ్వగలదనే అపోహ వుంది. మహికో కంపెనీ ప్రొడక్షన్‌వైజ్‌గా 5th place అని అగ్రికల్చర్ యూనివర్శిటీ రీసెర్చ్ రిపోర్టుల ద్వారా వెల్లడైన విషయాన్ని పాంప్లెట్స్ ద్వారా తెలియజేస్తూ రైతుల్లో అవేర్‌నెస్ కలుగజేసే కార్యక్రమాలు చేస్తున్నాం . రైతు సంక్షేమం కోసం, రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎవ్వరితోనూ లాలూచీ పడే ప్రసక్తే లేదు. 2004కు ముందు ప్యాకెట్‌ను రూ. 1875లకు అమ్ముతుంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, కంపెనీ మెడలు వంచి, భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం ఆదర్శంగా నిలబడి ప్యాకెట్‌ను రూ.600లకు రాష్ట్రంలో అమ్మించడం జరిగింది. రైతుల ప్రయోజనాలను కాపాడడంలో రాజీ పడం, ఎవరితోనూ లాలూచీ పడే పరిస్థితి వుండదు, ప్రభుత్వం ఆ పరిస్థితిని రానీయదని మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఒక ఫైల్ మూవ్ అయిన పరిస్థితి వుంది. రైతుల ప్రయోజనాలను కాపాడుతాం . బిటి కాటన్ విత్తనాలకు సంబంధించి రైతుల్లో వున్న అపోహలను తొలగించడానికి, రైతులను enlighten చేయడానికి

కార్యక్రమాలు చేపట్టమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే సీజన్‌కు ఇటువంటి పరిస్థితి రాకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు, రబీ సీజన్‌లో స్వల్ప కాలిక పంటలు వేసుకోవడానికి సన్‌ఫ్లవర్, బెంగాల్ గ్రామ్ వంటి సీడ్స్‌ను రైతులకు ఉచితంగా పంపిణీ చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం దగ్గర వుందా?

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం – క్షేత్ర స్థాయిలో జరుగుతున్నటువంటి ఘటనలకు గానీ, ప్రభుత్వమే ప్రకటించిన విధానానికి గానీ అనుకూలంగా లేదని మనవి చేస్తున్నాను. యూనివర్శిటీల ద్వారా ప్రతి మండలంలో కొన్ని గ్రామాలను గుర్తింపజేసి అక్కడ ఆ విత్తనాలను అభివృద్ధి పరచి, సేకరించి, అక్కడి ప్రజలకు పంపిణీ చేయడమన్నది ఒక మౌలికమైన విత్తనోత్పత్తి విధానంగా ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమా? అటువంటి చర్యలు ప్రభుత్వం చేపట్టిందా లేదా? ఇండియన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న బహుళ జాతి కంపెనీ అయిన ఈ మహికో కంపెనీ మిగతా రాష్ట్రాలలో రైతుల విషయంలో ద్రోహపూరితంగా వ్యవహరించినందున, ఆ కంపెనీని ఆ రాష్ట్రాలలో నిషేధించారా లేదా? ఆవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎందుకు చేయలేకపోతున్నామో గౌరవ మంత్రివర్యులు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నటువంటి వ్యక్తులపై , వాటిని అరికట్టడానికి తీసుకున్న చర్యలేమిటని ప్రశ్న వేస్తే, మంత్రిగారు రెండు పేజీల సమాధానం ఇచ్చారు . కానీ ఎంతమంది వ్యక్తులు ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారు, వారి మీద తీసుకున్నటువంటి చర్యలు ఏమిటో నిర్దిష్టంగా ప్రభుత్వం వైపు నుంచి సమాధానం రాలేదు. చాలా మంది ఈ నకిలీ విత్తనాలను అమ్మి రైతాంగాన్ని మోసం చేయడం, ఏదైనా పిటిషన్ పెడితే అధికారులు లాలూచీ పడి వాళ్లను వదిలేయడం తప్ప వారి మీద కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు దాదాపు లేవు. దీని వల్ల రైతులు తీవ్రమైన నష్టాలకు గురవుతున్న పరిస్థితి వుంది. దీనిపై మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

రెండో విషయం – వచ్చే సంవత్సరం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు. వర్షాలు పడిన తర్వాత విత్తనాలు ఇస్తే లాభం లేదు. సమయానుకూలంగా నాణ్యమైన విత్తనాలను ప్రతి మండలం హెడ్ క్వార్టర్‌లో ఉంచి సక్రమంగా సప్లై చేస్తారా లేదా? వచ్చే సారైనా ఈ పని చేస్తారా లేదా? తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, విత్తనాలు ఉచితంగా ఇవ్వడమన్నది లేదు, సబ్సిడీ మీద ఇస్తున్నటువంటి పరిస్థితి వుంది. సీడ్ సబ్సిడీ విషయం తీసుకుంటే – ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఇచ్చినంత సీడ్ సబ్సిడీ ఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి పరిస్థితి లేదు. 2000 సంవత్సరం నుంచి 2004 వరకు ఈ నాలుగు సంవత్సరాలు కలిపి మొత్తం రూ.230కోట్లు ఇస్తే, ఒక్క 2011–12లో రూ.248కోట్లు విత్తన సబ్సిడీ క్రింద ఇవ్వడం జరిగింది. విత్తనాలు ఉచితంగా ఇవ్వడమన్నది సాధ్యపడదు.

10.50am

అలాగే, సీడ్ విలేజ్ గురించి చెప్పాలంటే – వాటిని అభివృద్ధి చేస్తున్నాము. విత్తన కేంద్రాలను బలోపేతం చేయడానికి ఈ సంవత్సరం నిధులను కేటాయించడం జరిగింది. ప్రతి ప్రాంతంలోనూ సీడ్ విలేజెస్‌ను అభివృద్ధి చేసి వాటి ద్వారా వచ్చే విత్తనాలను రైతులకు ఇచ్చే పరిస్థితి ఉన్నది. గౌరవ సభ్యులు అవినీతి, అక్రమాలకు పాల్పడినవారిని అరెస్ట్ చేయలేదని అన్నారు కానీ అది వాస్తవం కాదు. ఇప్పటికే అటువంటి వారిని దాదాపు167మందిని అరెస్ట్ చేయడం జరిగింది. గత సంవత్సరం 208కేసులు బుక్ చేయడం జరిగింది. 221 లైసెన్స్‌లను కూడా రద్దు చేయడం జరిగింది. ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం spurious seed అమ్మేవారి విషయంలో గానీ, fertilizers ను బ్లాక్‌లో అమ్మేవారి విషయంలో గానీ, విజిలెన్స్ దాడులను నిర్వహించి, సాధ్యమైనంత వరకూ దొరికిన ప్రతిచోట క్రిమినల్ కేసులు పెట్టి జైల్లో వేయించడం జరుగుతున్నది. ఫిర్యాదు చేసేందుకు గాను మేము టోల్ ఫ్రీ నెంబర్లు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా స్వయంగా నాకు ఫోను చేస్తే తగిన చర్యతీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై గతంలో ఎన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుకు అనుగుణంగానే విజిలెన్స్ విభాగానికి ఆదేశాలు జారీ చేయడమైనది.

మైక్రో కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవడం లేదని కొందరు గౌరవ సభ్యులు అన్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలలో మనకన్నా ఎక్కువ మొత్తంలో ఇచ్చారు, కానీ మన ప్రభుత్వం ఋణాలు ఇవ్వడంలో విఫలమయిందని అన్నారు. అది వాస్తవం కాదు. నేను మహారాష్ట్రనుండి సమాచారం తెప్పించాను. మన రాష్ట్రంలో రూ.6 ½ లక్షలు ఇస్తే, మహారాష్ట్రలో కేవలం 2 1/2 లక్షలే ఇవ్వడం జరిగింది. కాకపోతే వాళ్లకు వచ్చిన ప్రొడక్షన్ మొత్తాన్ని తీసుకుని డిస్ట్రిబ్యూట్ చేశాము, వచ్చే సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూస్తాము. అవసరమైతే ఎవరిమీదనైనా చర్యలు తీసుకోవడంలో వెనకాడబోమని సభద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**రాష్ట్రంలోని అసైన్డు భూముల తనఖా**

ప్రశ్న నెం. 6550 (36)

శ్రీ బి. చంగల్ రాయుడు ఎం .ఎల్.సి

గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో అసైన్డ్ భూములను తనఖా పెట్టిన విషయం వాస్తవమేనా ;

ఆ ) 19-06-1997 తేదీ గల ఎఫ్ అండ్ ఏ (సహకార) శాఖ, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.255, ఆ ఉత్తరువుల చెల్లుబడి కాలపరిమితిని 1999 వరకు నిర్ధారించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ)అయితే, సదరు జి.ఓ.ఎం ఎస్. నెం.255ను మరికొంత కాలలపాటు పొడిగించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

సమాధానం

గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు ః శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ)అవునండీ.

శ్రీ బి. చెంగల్‌రాయుడుః సార్, వాస్తవంగా ఇది రెవెన్యూ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. కాని సహకార శాఖ మంత్రిగారు స్పందించి సమాధానమివ్వడం చాలా సంతోషం. సభ తరవున వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సమాధానంలో మూడవ ప్రశ్నకు అవునండీ అన్నారు. అంటే 19-06-1999 కే ఉత్తర్వుల కాలపరిమితి తీరిపోయింది. దానిని ఎప్పటిలోగా ఎక్స్‌టెండ్ చేస్తారు? In the first question, what is the time scale? మంత్రిగారు దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. చట్టంలోని సెక్షన్ 6 వల్ల దాదాపు 5,6మంది జిల్లా కలెక్టర్లు కంటెంప్ట్‌ను ఎదుర్కోవలసి వస్తున్నది. తమరు అడ్వకేట్ కాబట్టి ఈ విషయం తమకు బాగా తెలుసు – కంటెంప్ట్‌ను ఫేస్ చేసే అధికారులు ఈ సెక్షన్ వల్ల జైలుకు పోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. Section 6 of the Act stays that nothing in this Act shall apply to the Assigned Lands అని ఉంటే దానిని బేస్ చేసుకుని Indian

Registration Act 1908 and Indian Stamps Act 1908 ద్వారా రిజిస్టర్ చేయడం జరిగింది. అసైన్డ్ ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయడానికి మార్టిగేజ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది ఈ చట్టం. అధికారం కల్పించిన తరువాత తన డబ్బును వసూలు చేసుకోవడానికి ప్రభుత్వం ఆక్షన్ వేయడం జరిగింది. ఆక్షన్ వేసింది ప్రభుత్వం, కొన్నది ప్రైవేటు వారు, థర్డ్ పార్టీ భూమిని కొన్నారు. ఇప్పుడు ఆ యాక్టును దృష్టిలో పెట్టుకుని, సెక్షన్ 6కు అమెండ్‌మెంట్ రానందువల్ల దాదాపు 5,6మంది జిల్లా కలెక్టర్లు కంటెంప్ట్‌ను ఎదుర్కోవలసిన పరిస్థితి తద్వారా లీగల్ నోటీసులు, లీగల్ ఒపీనియన్లు తీసుకోవలసివచ్చింది. దయచేసి ఎంత త్వరగా దానిని అమెండ్‌మెంట్ చేస్తే అంత త్వరగా రెట్టింపు రిలీఫ్ ఉంటుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి (నర్సారావుపేట ) : ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల ప్రొహిబిషన్, ట్రాన్స్‌ఫర్ చట్టం - 1977 ప్రకారం అసైన్డ్ భూములను ఇతరులకు బదిలీ చేయరాదు మరియు అమ్మరాదు. కానీ పై చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం జిల్లా కలెక్టర్ల యొక్క ముందస్తు అనుమతితో అసైన్డ్ భూములను ఇతరులకు బదిలీ చేయవచ్చును మరియు అమ్మవచ్చును అనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమద్వారా తెలియచేస్తున్నాను అధ్యక్షా. తదనంతరం జి.వో.ఎం .ఎస్. నెం. 471 , తేది 18.6.1977 ద్వారా అసైన్డ్ భూములను తనఖా పెట్టి అప్పు ఇచ్చుటకు మరియు అప్పు తీర్చని యెడల అట్టి తనఖా భూములను అమ్ముటకు సహకార సంఘాలకు ప్రభుత్వంచే అనుమతి మంజూరు చేయబడింది. తదనంతరం అట్టి అనుమతిని దశలవారీగా చివరకు, 19-06-1997 తేదీ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.255 ఉత్తరువుల చెల్లుబడి కాలపరిమితిని 1999 వరకూ పొడిగించడమైనది. తరువాత ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం - 1977ను సవరించడమైనది. చట్టం 207 ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ ప్రొహిబిషన్ సవరించిన చట్టం సెక్షన్ 5(2) ప్రకారం అసైన్డ్ భూములను ఇతరులకు ఎట్టి పరిస్థితులలో బదిలీ చేయరాదు మరియు అమ్మరాదు. గతంలో జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన అధికారాలు కూడా ఈ చట్టం వల్ల ఉపసంహరించబడిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో అసైన్డ్ భూములను తనఖా పెట్టుకొని, రైతులకు రుణాలు ఇవ్వాలంటే ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ ప్రొహిబిషన్ చట్టం 207ను సవరించవలసి ఉన్నది. ఇది రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశం కాబట్టి జాప్యం లేకుండా సదరు అంశాన్ని రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు: సెక్షన్ 6కు ఎగ్జంప్షన్ ఇచ్చారు. Nothing in this Act shall apply to the Assigned Lands holding on mortgage by the State or Central Government, any Local Authority, a Co-operative Society, a Scheduled Bank or such other Financial Institutions owned, controlled or mortgaged managed by the State or Central Government, as may be notified by the Government in this Act. సార్, సెక్షన్ 5, సెక్షన్ 6ల మధ్య ఓవర్‌టేక్ అయ్యే

పరిస్థితి వస్తోంది. అందువల్ల అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అలా చేయనందువల్ల అమాయకులైన అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తోంది. శ్రీ కోనేరు రంగారావుగారి సిఫారసుల మేరకు అసైన్డ్ భూములపై ఎటువంటి లావాదేవీలు ఉండకూడదని కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. మేము వాటిని స్వాగతిస్తున్నాము. భారతప్రభుత్వం చేపట్టిన ఎంజి – ఎన్ఆర్ఇజిఎస్ పథకం వల్ల ఈ అసైన్డ్ ల్యాండ్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు తీసుకువచ్చిన ఇందిర జలప్రభ పథకం వల్ల దాదాపు లక్ష బోర్లు వేయడానికి ప్రభుత్వమే నలభై వేలనుండి రెండు లక్షలవరకూ ఖర్చు పెడుతున్నారు. కాబట్టి దీనికి వెంటనే ఎగ్జంప్షన్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి దీనిని పరిశీలించి త్వరితగతిన దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

### మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుట

ప్రశ్న నెం. 6685 (37)

సర్వశ్రీ / శ్రీమతి
దాడి వీరభద్రరావు, మెట్టు గోవింద రెడ్డి, నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ పదవులు, బోధనా ఆసుపత్రుల్లో సూపరింటెండెంట్ల పదవులు అనేకం ఖాళీగా ఉన్నాయనే విషయం వాస్తవమేనా:

ఆ )అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) అర్హులైన ప్రొఫెసర్లకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా అట్టి ఖాళీలను భర్తీ చేసేందుకు తీసుకున్న చర్యలేమిటి?

సమాధానం

గౌరవనీయులైన వైద్య విద్యాశాఖ మంత్రిగారు : శ్రీ కొండ్రు మురళీ మోహన్

అ) లేదండీ.

ఆ) వైద్య విద్యా శాఖ నియంత్రణలో ఉన్న వైద్య కళాశాలల్లోని ప్రిన్సిపల్స్ పదవులు, బోధనా ఆసుపత్రులలోని సూపరింటెండెంట్ల పదవులకు సంబంధించిన అన్ని ఖాళీలను ఎఫ్.ఎ.సి ( పూర్తి అదనపు బాధ్యతలు) క్రింద అర్హులైన ప్రొఫెసర్లతో భర్తీ చేయడమయింది.

ఇ) వైద్య కళాశాలల్లోని 11 ప్రిన్సిపాల్స్ పదవులను బోధనా ఆసుపత్రుల్లోని 11 సూపరింటెండెంట్ల పదవులను అర్హులైన ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించడం ద్వారా రెగ్యులరు ప్రాతిపదికపై భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ దాడి వీరభద్రరావుః మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ అని ఇచ్చారు. కానీ, మళ్లీ మూడవ ప్రశ్నకు ఉందని సమాధానమిచ్చారు. 11 మంది ప్రిన్సిపాల్స్‌ను తీసుకుంటామని అన్నారు. ఎఫ్.ఎ.సి.లో భర్తీ చేయడమంటే ఖాళీలను భర్తీ చేయడమేనా? రెగ్యులర్ పద్ధతిలో ఖాళీలు ఉన్నాయా, లేదా అని ప్రశ్నించాము. ఖాళీలు ఉన్నాయి. అందుకు, సూటిగా ఉన్నాయి అని మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు కదా! ఒక శాఖే కాదు, అన్ని శాఖలలోనూ ఇదే విధంగా ఉన్నది. గతంలో కూడా ఇదే చెప్పాము. ప్రతిసారి లేదు, లేదు అని సమాధానమిస్తున్నారు, సప్లిమెంటరీ వేస్తేనే సమాధానం చెబుతున్నారు. సార్, ఆసుపత్రులలో బాధ్యత గల రెగ్యులర్ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ లేకపోవడం వల్ల కాలేజీలలో అకడమిక్ కెరీర్, హాస్పిటల్స్ తాలూకు మేనేజ్‌మెంట్ కూడా దెబ్బతింటుంది. ఎఫ్.ఎ.సిలు ఎవరూ పట్టించుకోవడం లేదు. కాబట్టి ఈ రోజు ఆసుపత్రులన్నీ దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి. వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఉ. 11.00

ఆ బోధనా ఆసుపత్రులను స్ట్రెంగ్తెన్ చేయడంలో భాగంగా, ఒక బాధ్యత కలిగిన అధికారి ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఉన్నట్లయితే, తాను సూపరింటెండెంట్‌గా ఉన్న కాలంలో బోధానా ఆసుపత్రులు బాగుపడాలనే దృక్పథంతో పనిచేసి ఆ ఆసుపత్రికి కావలసిన అవసరాలను సమకూర్చడం జరుగుతుంది. ప్రస్తుతం అవన్నీ చేసే పరిస్థితి లేదు. రెండు, మూడు సంవత్సరాలనుంచి ఆ ఆసుపత్రులలోని పోస్టులన్నీ ఖాళీగా ఉండి పూర్తిగా ఎఫ్.ఎ.సి. అధికారులతోనే నడుస్తున్నాయి.

ఒక ప్యానెల్‌ను నియమించారు. ఆ ప్యానెల్‌కి సంబంధించిన కాల పరిమితి కూడా గత నెలాఖరుతో ల్యాప్స్ అయిందా లేదా? ఆ ప్యానెల్ ల్యాప్స్ అయిపోతుంది, వెంటనే వేరే ప్యానెల్‌ను నియమించవలసిందిగా నేను నెలరోజుల క్రితం ఉత్తరం కూడా వ్రాయడం జరిగింది. మళ్లీ కొత్త ప్యానెల్‌ను నియమించడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి ఉన్న ఆ ప్యానెల్‌నే పొడిగిస్తారా?

రెండవది, వెంటనే పోస్టులను భర్తీ చేయాలని ట్రిబ్యునల్ ఆదేశాలివ్వడం జరిగింది. రెండు పర్యాయాలు ట్రిబ్యునల్ ఆదేశాలివ్వడం జరిగిందా లేదా? రెండు లేదా మూడు నెలల్లో ఆ పోస్టులను భర్తీ చేయాలని ట్రిబ్యునల్ రెండవ పర్యాయం ఆదేశాలివ్వడం జరిగింది. ఆ ఆదేశాలను కూడా మీరు ఎందుకు కన్సిడర్ చేయలేదు?

మూడవది, మేము కొన్ని ఆసుపత్రులను సందర్శించడం జరిగింది. ఖాళీగా ఉన్న పోస్టులలో ఇంఛార్జి లేదా ఎఫ్.ఎ.సి. అధికారులుగా కొంతమందిని ప్రభుత్వం నియమించడం జరిగింది. ఆసుపత్రిలో పనిచేసే సీనియర్ అధికారిని ఇంఛార్జి అధికారిగా నియమించాలి. కానీ ఆ విధంగా కాకుండా, at the whims and fancies of the government, ఆ శాఖ కార్యదర్శులు ఎవరిని నియమించమంటే వారిని ఆ ఆసుపత్రులలో ఇంఛార్జి అధికారిగా నియమించడం జరుగుతుందని, ఆ విధంగా చేయడం వల్ల సీనియర్ వైద్యులకు అన్యాయం జరుగుతుందని ఆ ఆసుపత్రులలో పనిచేస్తున్న సీనియర్ వైద్యులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికోసమే ఈ ఎఫ్.ఎ.సి. పద్ధతి కొనసాగిస్తున్నారా? సీనియర్లని ప్రక్కన పెట్టి కార్యదర్శులు, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తమకు కావలసిన వారిని సూపరింటెండెంట్‌గా, ప్రిన్సిపాల్‌గా నియమించడం కోసమే ఖాళీగా ఉన్న రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయడం లేదని బోధనా ఆసుపత్రులలో పనిచేస్తున్న సీనియర్ వైద్యుల భావన. వీటన్నిటిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? ఎప్పటిలోగా బోధనాసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తారు అనే ప్రశ్నలపై సమాధానాలు చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, కడపలో ఉన్నటువంటి రిమ్స్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లను కౌన్సిలింగుకు పిలిచారా లేదా? రెండవది, ఎవరన్నా విల్లింగ్ యిచ్చినా వారికి పోస్టింగ్ యివ్వకుండా ఆపి పెట్టినటువంటి పరిస్థితి ఏమైనా ఉందా అనేది తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. దేశాయ్ తిప్పారెడ్డి (స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ మధ్యనే తనిఖీకి వచ్చినపుడు, చాలా మెడికల్ కాలేజీలలో అడిషనల్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. చాలా కాలేజీలలో సీట్లను కుదించడం జరుగుతుందని కూడా వారు చెప్పడం జరిగింది. ప్రభుత్వం 600 సీట్లను అదనంగా అడిగినా కూడా వాటిని యివ్వలేని పరిస్థితి ఉంది. గాంధీ మెడికల్ కళాశాలలోని సీట్లు కూడా డిస్క్వాలిఫై చేస్తామని వారు చెప్పిన మాట వాస్తవమేనా అనే విషయంపై సమాధానం యివ్వవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ మధ్యనే వచ్చిన నారాయణ మెడికల్ కాలేజీలాంటి సంస్థలు కూడా 150 సీట్ల నుంచి 250 సీట్లకు స్ట్రెంగ్త్‌ను పెంచుకుంటున్నాయి. మౌలిక సదుపాయాలుగానీ, బోధనా సిబ్బందిగానీ

పెంచుకోలేకపోవడం అనేది ప్రభుత్వ వైఫల్యమా కాదా అనేది గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న 3 ఆయుర్వేద కళాశాలల్లో తగినటువంటి సంఖ్యలో ప్రొఫెసర్లు లేనందువల్ల 2011-12, 2012-13 సంవత్సరాలకు సంబంధించి మన రాష్ట్రానికి రావలసిన ఎమ్.బి.బి.ఎస్. సీట్లుగానీ, బెడ్ స్ట్రెంగ్త్‌గానీ రానందువల్ల దాదాపు 150 మంది విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే అవకాశం కోల్పోయారా, లేదా? అర్హత కలిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్లను, ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించవలసిన అవకాశాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఫలితంగా మనకు అదనంగా రావలసినటువంటి ఎమ్.బి.బి.ఎస్. సీట్లు రాకుండా పోయాయా, లేదా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం కేటగారికల్‌గా తెలియజేయడం జరుగుతుంది. వైద్య కళాశాలల్లో ప్రిన్సిపల్, బోధనా ఆసుపత్రులలో సూపరింటెండెంట్ పోస్టులు అడ్మినిస్ట్రేటివ్ పోస్టులు. సమస్య ఏమయిందంటే వర్టికల్ సీనియారిటీని పాటించాలని జి.ఒ.నెం.748 ను 2006 వ సంవత్సరంలో ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ జి.ఒ.ను కొందరు వైద్యులు కోర్టులో ఛాలెంజ్ చేయడం జరిగింది. వర్టికల్ సీనియారిటీ అంటే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిక్రూట్‌మెంట్ చేసిన సమయంలో ఏ ర్యాంకింగ్ ఉంటుందో అది. దానిని బట్టి 2011 వ సంత్సరంలో వర్టికల్ సీనియారిటీ ప్రకారం నియామకాలను చేపట్టమని ఎ.పి.అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆదేశిస్తే, మళ్లీ కొంతమంది డాక్టర్లు వెళ్లి ఆ నియామకాలకు 2011 వ సంవత్సరంలో స్టే తీసుకురావడం జరిగింది. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ వర్టికల్ సీనియారిటీ ప్రకారం సిస్టమేటిక్‌గా చేస్తున్నాము. అయినప్పటికీ, డాక్టర్లు కంటిన్యూవస్‌గా కోర్టులను ఆశ్రయించడం జరుగుతుంది. జూన్, 2012 నెలలో కూడా వర్టికల్ సీనియారిటీ ప్రకారం పోస్టులను భర్తీచేయాలని ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దానిని వెంటనే సాధారణ పరిపాలన శాఖకు పంపించడం జరిగింది. ఎఫ్.ఎ.సి. లో ఉన్న అధికారులకు పర్మినెంట్‌గా పోస్టింగులు యివ్వడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం, ఇప్పటికే మేము 450 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లని వైద్య విధాన పరిషత్ నుంచి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనుంచి వైద్య విద్యా శాఖకు తీసుకోవడం జరిగింది. అవన్నీ కూడా ప్రాసెస్ లో ఉన్నాయి. వారం, రెండు వారాలలో పూర్తవుతుంది. ఇప్పటికే కొంతమంది జాయిన్ అవుతున్నారు. అందులో కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. కడప, శ్రీకాకుళం, ఆదిలాబాద్, గుంటూరు మరియు గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వైద్యులు, ప్రొఫెసర్లు

విశాఖపట్టణం లేదా హైదరాబాద్ నగరాలలో పోస్టింగులు అడుగుతున్నారు. అయినప్పటికీ, అందరినీ సర్దుబాటు చేయడం జరుగుతుంది. నెలరోజుల క్రితం చాలా మంది వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించడం జరిగింది. జి.ఒ.నెం. 154 ప్రకారం అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు సంబంధించి మాత్రమే కన్‌ఫ్యూజన్ ఉంది. ట్రిబ్యునల్ ప్రభుత్వానికి అనుకూలంగా ఆదేశాలు యిచ్చింది కాబట్టి ఖాళీ పోస్టుల భర్తీకై వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు అడిగిన ప్రశ్నతో ఈ శాఖకు సంబంధం లేదు, ఆయుష్ శాఖకి సంబంధించింది. అయినప్పటికీ, మావరకూ ప్రభుత్వపరంగా ప్రొఫెసర్లను, నిధులను, మౌలిక సదుపాయాలను ఆ శాఖకు కేటాయించడం జరుగుతోంది. ఆయుష్‌లో ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు తక్కువగా ఉన్నారని మరియు యితర చిన్న చిన్న కారణాలను చూపించి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇబ్బంది పెట్టడం వల్ల ఈ సంవత్సరం రెండు కళాశాలలు రాలేదు. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాయడం, నేను లెటర్ వ్రాయడం కూడా జరిగింది. వైద్యశాఖ ఉన్నతాధికారులు కూడా న్యూఢిల్లీ వెళ్లి పర్స్యూ చేయడం జరిగింది. త్వరలోనే ఆ విషయంలో మన ప్రభుత్వానికి అనుకూలంగా ఆదేశాలు వస్తాయని మేము నమ్ముతున్నాము. అయినప్పటికీ, ఆ సమస్య పరిష్కారం కోసం మరలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆగస్టు నెలాఖరుతో ఆ ప్యానల్ ఎక్స్‌పైర్ అయిపోతుందని తెలిసింది. ఆ విధంగా కాకుండా, ఆ ప్యానెల్‌ను ఎక్స్‌టెండ్ చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తారా? ప్రస్తుతమున్నటువంటి పదోన్నతుల ప్రక్రియను ఎగ్జామిన్ చేసి సీనియర్లను మాత్రమే ఎఫ్.ఎ.సి.లుగా నియమిస్తారా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ, వారం రోజులలోపు చేస్తామని చెప్పారు. కానీ కడప రిమ్స్ కాలేజీకి సంబంధించిన వేకెన్సీలు ఇంతవరకూ కౌన్సిలింగులో కూడా తెలియపరచలేదు. చాలామంది డాక్టర్లు ముందుకు వచ్చి మేము కడప ఆసుపత్రిలో జాయిన్ అవుతామని చెప్పినా కూడా, డైరక్టరు, వైద్య విద్యాశాఖ యింతవరకూ ఆ కేసును పరిశీలించలేదు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, ఖచ్చితంగా సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి చెప్పిన విషయాన్ని కన్సిడర్ చేయడం జరుగుతుంది. ఎందుకంటే, కడపలో పనిచేయడానికి

చాలా మంది ఇష్టపడరు.  ఎలిజిబులిటీ ప్రకారం విల్లింగ్‌గా ఉన్నవారికి ఖచ్చితంగా పోస్టింగ్ యివ్వడం జరుగుతుంది.

సభ్యులు శ్రీ దాడివీరభద్రరావుగారు అడిగిన విషయం, గత ప్యానెల్ కాలపరిమితి అయిపోయింది. కొత్త ప్యానెల్ ప్రారంభమైంది. ఇంతవరకూ  సీనియారిటీ ప్రకారమే ఫుల్ అడిషనల్ ఛార్జి యివ్వడం జరిగింది.  కొత్త ప్యానెల్‌ను సీనియారిటీ ప్రకారం  ఎంపిక చేయడం జరుగుతుంది.

## రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రశ్న నెం.6588 (38)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రతీ సంసత్సరం రాష్ట్రంలోని పేద రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) చాలామంది రైతులకు బ్యాంకు ఖాతాలు లేవన్న విషయం, అందువల్ల ఇన్‌పుట్ సబ్సిడీ రద్దు కావడంగానీ లేదా దుర్వినియోగం కావడంగానీ జరుగుతుందన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

## సమాధానం

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ) ః**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) అవసరమైనపుడు నో–ఫ్రిల్ అకౌంట్లను ప్రారంభించే విధానాన్ని శీఘ్రతరం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకూ, జెడిఎస్‌లు, బ్యాంకర్లకు ఆదేశాలను ఇవ్వడమయింది.

ఉ. 11.10

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ ) : అధ్యక్షా, భారతదేశంలో ప్రతికూల పరిస్థితులున్నప్పుడు, కరవు వచ్చినప్పుడు రైతాంగాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో పరిస్థితులు అనుకూలించకపోయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖా మంత్రిగారు రూ.1,816 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడాన్ని నేను అభినందిస్తున్నాను. మీ ద్వారా నేను కోరుతున్నదేమిటంటే ఖమ్మం జిల్లాలో ఈ సందర్భంగా ఇచ్చిన రూ.111 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీలో కేవలం నో ఫ్రిల్ అకౌంట్ అనే పేరుతో చాలా కంప్లైంట్లు వచ్చాయి, ఇటీవలి కాలంలో బయ్యారం తదితర ప్రాంతాలను పర్యటించినప్పుడు కూడా కొన్ని కంప్లైంట్లు ఇచ్చారు. ఇందులో స్టేట్ లెవల్ కమిటీ డైరెక్షన్స్ ఉన్నప్పటికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్స్‌ను అనుమతించమన్నా కూడా వారు మినిమం బ్యాలెన్స్ కింద రూ.500/- చూపించమని చెబుతున్న నేపథ్యంలో వాళ్లు అకౌంట్స్ ఓపెన్ చెయ్యని కారణంగా ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపులో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం. దాదాపు 20% ఇన్‌పుట్ సబ్సిడీ ఖమ్మం జిల్లాకు రావలసి ఉన్నది. అదే విధంగా పాత రుణాల సర్దుబాటు కూడా చేస్తున్నారు. అసలు ఏ ఉద్దేశంతో ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నదో అటువంటి దానిని పాత రుణాల సర్దుబాటుకు కాకుండా కేవలం దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ ) : అధ్యక్షా, రైతులకు సంబంధించింది గనుక నాకు మాట్లాడటానికి ఒక్క నిమిషం అవకాశమివ్వండి.

అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు చాలా మంచి క్వశ్చన్ వేశారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్దయెత్తున ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినందుకు వారు అభినందనలు తెలిపారు, చాలా సంతోషం. ఇన్‌పుట్ సబ్సిడీలను ఆదర్శ రైతుల ద్వారా పంపిణీ చేసే విధానంలో ముఖ్యంగా మా వరంగల్ జిల్లాలోని నా సొంత మండలమైన బచ్చన్నపేట నూరు శాతం దుర్వినియోగం జరిగిందని, కలెక్టర్‌కు ఎంక్వైరీ వేయమని మేం పిటిషన్‌నిస్తే వారు చేసిన ఎంక్వైరీలో కూడా దుర్వినియోగం జరిగిందని తేలింది. ఎకరం భూమి లేని వారికి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బును చెల్లించడం జరిగింది. ఇందులో చర్యలు తీసుకోవడంలో కూడా తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఈ రకమైన దుర్వినియోగం కేవలం మా జిల్లాలోనే కాకుండా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌పుట్ సబ్సిడీని ఆదర్శ రైతులు పంపిణీ చేయడంవలన పెద్దయెత్తున జరుగుతున్నందున పాతకాలపు పటేల్, పట్వారీ వ్యవస్థ మాదిరిగా తయారవుతున్నది. ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో ఎవరైతే

దుర్వినియోగానికి పాల్పడుతున్నారో వారి మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు): అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వేలాది ఎకరాల పంట నీటిలో మునిగిపోయింది. లక్ష్మీ స్లూయిస్ లాకులు ఓపెన్ కాక నాలుగైదు మండలాలలో హెక్టారుకు రూ.25,000/- పెట్టుబడి పెట్టాక వరి పంట నీట మునిగి పాడైపోయింది. ఇదంతా జరిగి సుమారుగా నెలా పదిహేను రోజులైంది. అసలే మొదటి క్రాప్ లేదు. రెండవ క్రాప్‌కు నీరివ్వలేదు. ఇటువంటి పరిస్థితులలో రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే అవకాశాలున్నాయి గనుక వారికి ఇన్‌పుట్ సబ్సిడీనిచ్చే ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (అసెంబ్లీ ) : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో గత రబీలో రాళ్ల వర్షం కురిసి మొత్తం మండలంలో ఉన్న రెండు వేల ఎకరాలలోని వరి పంట దెబ్బ తిన్నప్పటికీ ఇంతవరకు ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు కాబట్టి మంత్రిగారు ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, 2010-11 సంవత్సరంలో రూ.1,816 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇచ్చామని మంత్రిగారు చెప్పారు, ఇందులో ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? ఇంకా ఖర్చు పెట్టాల్సింది ఎంత? ఒకవేళ ఖర్చు పెట్టకపోతే ఖర్చు పెట్టకపోవడానికి గల కారణాలను కూడా తెలియజేయాలని కోరుతున్నాను. ఇందులో తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నిస్తే కలెక్టర్లకు, జెడిఎస్‌లకు, బ్యాంకర్లకు ఆదేశాలివ్వడమైందని అన్నారు గానీ కేవలం ఆదేశాలివ్వడం మూలంగా పని జరగడం లేదు. నా విజ్ఞప్తి ఏమిటంటే ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లను, రైతులను కూర్చోబెట్టి రెవ్యూ మీటింగులను ఏర్పాటుచేయడం ద్వారా సమస్య కొంత పరిష్కారమయ్యే అవకాశం ఉన్నది కాబట్టి అటువంటి ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందా అనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఎప్పుడూ లేని విధంగా మొదటి క్వార్టర్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1,816/- కోట్లు కేటాయించినందున దగ్గర దగ్గరగా 52,56,730 మంది రైతులకు లాభం జరగడంతోబాటుగా 878 మండలాలలో ఎఫెక్ట్ అయిన తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి రూ.700 రావలసి ఉన్నప్పటికీ ఆ డబ్బు కోసం ఎదురు చూడకుండా మొదటి క్వార్టర్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.1,816/- కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆదర్శ రైతుల ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపులు ఉన్నందున ఫండ్స్ మిస్‌యూజ్

అవుతున్నదని ప్రభుత్వం దృష్టికి వచ్చినందున ఈసారి ఎస్ఎల్బిసిలో ముఖ్యమంత్రి గారు బ్యాంకర్స్‌ను ఒప్పించి నో ఫ్రిల్ అకౌంట్లను వారిచేత ఓపెన్ చేయించి ఆన్‌లైన్ సిస్టమ్‌లో డైరెక్టుగా వారి వారి అకౌంట్లకు డబ్బు చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సిస్టమ్ మొదటిసారి ప్రవేశపెట్టినందున పంపిణీ కొంత ఆలస్యమైన మాట వాస్తవం. దీని గురించి చీఫ్ సెక్రటరీ గారు కూడా వీడియో కాన్ఫరెన్స్ పెట్టడం జరిగింది. జిల్లాలలో కూడా రెవ్యూ మీటింగులు పెట్టడం జరిగింది. జె.డి స్థాయి అధికారులతో కూడా రెవ్యూ మీటింగులు పెట్టడం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఇచ్చిందో ఆ ఉద్దేశం నెరవేరాలనే సంకల్పంతో చర్యలు తీసుకుంటున్నాము.

గౌరవ సభ్యులు వరంగల్ జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బు పంపిణీలో మిస్ అప్రాప్రియేషన్ జరిగిందని చెప్పారు. అది నా దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా చర్యలు తీ సుకోవడం జరుగుతుంది. ఎక్కడైతే ఆదర్శ రైతులు తప్పులు చేశారో ఫర్‌పార్మెన్స్ బేసిస్ మీద వారిని సర్వీసులో నుంచి తీసివేయమని ప్రతి మీటింగులో చెబుతున్నాము.

గౌరవ సభ్యులు నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండలంలో రాళ్ల వర్షం కురిసి పంట నష్టపోయిందని చెప్పారు. అదే విధంగా వెస్ట్ గోదావరిలో కూడా భారీ వర్షాల వల్ల పంట నీట మునిగిందని చెప్పారు. ఈ నష్టాలన్నీ రీకన్‌సైల్ చెయ్యమని డిపార్ట్‌మెంటుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. నిన్న ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన చాలా మంది ఎమ్మెల్యేలు కూడా నా దగ్గరికొచ్చి ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని చెప్పారు. దాని గురించి కూడా చర్యలు తీసుకోమని ఆదేశాలివ్వడం జరుగుతుంది. ఎక్కడైనా రెండు అకౌంట్లు, ఓవర్ ల్యాప్పింగ్స్ ఉంటేనే ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బు మిగలడం తప్ప ఇంకొకటి కాదు. దీని గురించి మేం కూడా బ్యాంకర్స్‌తో ఫాలోఅప్ చేస్తున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బు ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా డైరెక్టుగా రైతుల అకౌంట్లకు చేరే విధంగా చర్యలు తీసుకోమని అధికారులకు చెప్పాము.

ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ 2010-11 సంవత్సరంలో రూ.1,816 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇచ్చామని చెప్పారు, ఇందులో ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు, ఇంకా ఖర్చు పెట్టాల్సింది ఎంత, ఒకవేళ ఖర్చు పెట్టకపోతే ఖర్చు పెట్టకపోవడానికి గల కారణాలను కూడా తెలియజేయాలని అడిగారు.

ఉ.11.20

రూ.1816కోట్లకు గాను, రూ.1377కోట్లు విడుదల చేయడం జరిగింది. దానిలో రాష్ట్రం మొత్తం మీద కలిపి ఇంకా రూ.439కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంది. జెన్యూయెన్‌గా ఉన్నటువంటి 90 శాతం రైతులకు ఇవ్వడం జరిగింది. అక్కడక్కడ ఓవర్‌ల్యాప్ అయిన, పట్టణాలకు వెళ్లిన వారికి గాని, పట్టణాలలో ఉంటూ గ్రామీణ ప్రాంతాలలో అకౌంట్ లేనటువంటివి 70 శాతం వరకు కేసులున్నాయని మా

దృష్టికి వచ్చిన పరిస్థితి. సాధ్యమైనంత వరకు మిగితా అమౌంట్ కూడా జెన్యూయెన్‌గా రైతులకు చేర్చడానికి ప్రయత్నం చేస్తానని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

## విశాఖపట్టణంలో దసపల్లా కొండల భూమి

ప్రశ్న నెం.40-(ఎ) (39)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అంగర రామ మోహన్, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విశాఖపట్టణం, వాల్తేరు వార్డ్‌లో గల టిఎస్.నెం. 1027, 1028, 1196, 1197లలో వున్న రూ.6,000 కోట్ల విలువ చేసే దాసపల్ల హిల్స్‌లోని 60.03 ఎకరాల భూములను ప్రభుత్వ పోరంబోకు భూములుగా వర్గీకరించడమయిందా;

ఆ) విక్రయించడానికి గల కారణాలతోసహా భూములను విక్రయించిన వ్యక్తుల వివరాలేమిటి;

ఇ) "ఉడా", జివిఎంసి ఆమోదించిన లేఔట్లు, దరఖాస్తు చేసుకున్న ప్లాన్ల వివరాలేమిటి;

ఈ) ఈ భూములను పరిరక్షించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

## సమాధానం

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ శాఖ మంత్రి (డా. ఎన్. రఘువీరా రెడ్డి) ః

అ) అవునండీ.

ఆ) దాసపల్ల హిల్స్‌లోని ఏ భూములను ప్రభుత్వం విక్రయించలేదు.

ఇ) "ఉడా", జివిఎంసిలు పైన పేర్కొన్న భూములలో ఎటువంటి లేఔట్లను, భవన నిర్మాణ ప్లాన్లను ఆమోదించలేదు.

ఈ) 1958వ సంవత్సరంలో అనకాపల్లిలోని అసిస్టెంట్ సెటిల్‌మెంట్ అధికారి శ్రీమతి రాణి కమలాదేవి పేరిట భూమి అద్దె పట్టాను మంజూరు చేశారు. దర్యాప్తు చేసిన తరువాత అనకాపల్లిలోని ఆంధ్రప్రదేశ్ సిఎస్ఎస్ & ఎల్ఆర్ 1998లో అసిస్టెంటు సెటిల్‌మెంటు అధికారి జారీ చేసిన భూమి అద్దె పట్టాను రద్దు చేయడమయింది. సిఎస్ఎస్ & ఎల్ఆర్ జారీ చేసిన ఈ ఉత్తరువులపై శ్రీమతి రాణి కమలాదేవి గౌరవ హైకోర్టు సమక్షంలో డబ్ల్యు.పి.నెం.21487, 21493/2000 ను దాఖలు చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిఎస్ఎస్ & ఎల్ఆర్ ఉత్తరువులను రద్దు చేసింది. ఈ ఉత్తరువుపై ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టులో "ఎస్ఎల్‌పి" ని దాఖలు చేసింది. అయితే గౌరవ సుప్రీంకోర్టు "ఎస్ఎల్‌పి" ని కొట్టివేసింది. మరలా ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ దాఖలు చేసింది. ఆ పిటీషన్‌ను కూడా అపెక్స్ కోర్టు కొట్టి వేసింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రభుత్వ భూములు ఏ విధంగా ప్రైవేటు వ్యక్తుల పాలు అవుతున్నాయో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. విశాఖపట్నం జిల్లాకు ఇది చాలా బాధాకరమైన విషయం. మొత్తం 60 ఎకరాల భూమి. ఒక్కొక్క ఎకరా వంద కోట్లకు తక్కువగా ఉండదు. అంటే, మొత్తం 6వేల కోట్ల రూపాయల భూమి. మంత్రులు, ఎమ్మెల్యేలందరూ వస్తున్నటువంటి సర్క్యూట్ హౌజ్‌కు ఎదురుగా ఉన్నటువంటి భూమి. అలాగే దాని ప్రక్కనున్నటువంటి భూమి కూడా. బ్రిటీష్ టైమ్ నుండి సర్క్యూట్ హౌజ్‌కు ఉపయోగించాలని దాచిన భూమి. సర్క్యూట్ హౌజ్‌కు ఎదురుగా ఉన్నటువంటి భూమిని కూడా డెవలప్ చేయడానికి వీలు లేకుండా మొత్తం సైటును తీసుకోవడం జరిగింది. కేవలం అధికారులు పూర్తి స్థాయిలో ప్రైవేటు వ్యక్తులకు బానిసలైపోయి, ప్రభుత్వం తాలూకు ప్రాపర్టీని వాళ్లకు అప్పజెప్పారు. ఇటువంటి అధికారులను ఏమి చేయాలనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ముందుగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది, దానిమీద సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టులో మళ్లీ రివిజన్ వేశారు. మళ్లీ రివిజన్ కూడా కొట్టి వేశారు. అది కూడా ఎందుకు కొట్టేశారంటే, స్పెషల్ లీవ్ పిటీషన్ ఫైలింగ్ చేయడానికి 109 రోజులు డిలే అయిందని దానిని కొట్టివేశారు. రీ-ఫైలింగ్ చేయడానికి 570 రోజులైందని అది కొట్టివేశారు. ఒక పర్యాయాన 109 రోజులు, రెండవ పర్యాయాన 570 రోజులు డిలే కావడానికి కారకులెవరనేది ఎక్జామిన్ చేశారా? దీనికి బాధ్యులైన అధికారులు ఎవరు? ఏ జిల్లా కలెక్టర్లు, దానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎవరు? దీనిమీద విచారణ జరిపించారా? విచారణ జరిపిస్తే, ఆ బాధ్యులెవరు? వారి మీద ఏవిధమైన చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నాను. ఇది గ్రౌండ్ రెంట్ పట్టా అని ఎప్పుడో ఇచ్చారని చెప్పడం జరిగింది. అసలు గ్రౌండ్ రెంట్ పట్టానే వ్యాలీడ్ కాదు. కాంపిటెంట్ అథారిటీ గ్రౌండ్ రెంట్ పట్టా అని ఇవ్వలేదు అని నిర్ధారణ చేసినప్పుడు, అది కూడా టైంబార్ అయింది. 20 ఏళ్ల తరువాత ఈ గ్రౌండ్ రెంట్ పట్టా అవునా, కాదా అనేది తేల్చాల్సిన సమస్య కాదు అని హైకోర్టు వారు కొట్టేశారు. మాకున్నటువంటి అనుమానమేమంటే, It is an Executive and Judicial scam. ఆ

స్థాయిలో జరుగుతున్నటువంటిది. ప్రతి దానికి కోర్టునుండి ఒక ఆర్డర్ వస్తుంది. ఇది It is a model case for the Government. ఏ విధంగా నడుస్తుందో, ఇది మొత్తం స్టడీ చేయండి. ఒక వ్యక్తి కోర్టుకెళ్లి దీనిని అమ్మేయడానికి అధికారమివ్వమంటే, ఒక ఆర్డర్. ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వమంటే మున్సిపల్ కమీషనర్‌కు ఒక ఆర్డర్. ఈ రాష్ట్రాన్ని ఎవరు నడుపుతున్నారు? ప్రభుత్వం నడుపుతుందా? కోర్టు నడుపుతుందా? 6వేల కోట్లకు సంబంధించింది. మీరు ఎగ్జామిన్ చేయండి, నేనేమి ఎగ్జాగరేషన్‌గా చెప్పడం లేదు. ఈ భూమి హార్ట్ ఆఫ్ ద సిటీలో ఉంది. ప్రభుత్వం వారు అమ్మలేదని రిప్లై ఇచ్చారు. ఇది బాధ్యతారాహిత్యమైన రిప్లై సార్. ప్రభుత్వం అమ్మిందా అని నేనడగలేదు. ఇది అమ్ముడు పోయిందా? ఎవరు, ఎవరికి అమ్మారనేది కావాలి. సుప్రీంకోర్టులో సబ్‌జుడీస్ ఉండగా ఒక వ్యక్తి సుమారుగా 50 మందికి అమ్మేశాడు. రిజిస్ట్రార్స్ రిజిస్ట్రేషన్ ఎలా చేశారు? ఒక్కొక్కరికి రెండు వేలు, మూడు, ఐదు వేల గజాల లాగా అమ్మేశారు. అమ్మేసి మున్సిపల్ కమీషనర్‌కి ప్లాన్ అప్రూవల్ గురించి పెట్టుకుంటున్నారు. ప్లాన్ ఎలా ఇస్తాను, లేఅవుట్ వుడా అప్రూవల్ అవ్వాలి కదా అంటే, "ఉడా" అప్రూవ్ అవ్వలేదని ఇప్పుడు ప్రభుత్వం వారు సమాధానమిచ్చారు. ఏ అధికారైనా నిజాయితీగా పని చేస్తే, వారిని ఉరి తీసేయడమే. నిజాయితీగా పని చేయని వారికి శిక్ష లేదు, నిజాయితీగా పని చేసే వారికి మాత్రం ప్రొటెక్షన్ లేదు.

ప్రభుత్వం వారు ప్లాన్స్ అప్రూవ్ అవలేదని చెప్పారు. కాని, హైకోర్టు రెండు ప్లాన్లను అప్రూవ్ చేయమని చెప్పింది. దానికి "subject to the payment of necessary fee", అని మంత్రిగారు ఎండార్స్‌మెంట్ వేయడం జరిగింది. ఈవాళ్లో, రేపో అవి ఆపకపోతే ఆ రెండింటికి కూడా ఇచ్చేస్తారు. ఇక్కడ మీకు చెప్పాల్సింది ఏమిటంటే, దీని వెనుక కోటేశ్వర రావు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులంతా కూడా ఉన్నారు. కోర్టు ఇచ్చిందని ఈ 2,3 సర్వే నంబర్ అలౌ చేశారనుకోండి, ఈ సర్వే నంబర్స్‌లో సర్క్యూట్ హౌజ్ కూడా ఉంది. సర్క్యూట్ హౌజ్ ఇంకా అమ్మలేదు. మిగితా స్థలాలకి క్లియరెన్స్ ఎప్పుడైతే వచ్చిందో, సర్క్యూట్ హౌజ్ కూడా అమ్మేస్తారు. విశాఖపట్నంలో ఉన్నవారు ఎంత గొప్పవారంటే, అసెంబ్లీని, సెక్రటేరియట్, జూబ్లీ హాల్‌తో సహితంగా కౌన్సిల్‌ను కూడా అమ్మేసినట్టు ఒక ప్రైవేటు డ్యాకుమెంట్‌ను సృష్టించి మీరు ఖాళీ చేయమని చెబుతారు. అటువంటి ఘనాపాఠీలు విశాఖపట్నంలో ఉన్నారు.

ఉ.11.30

మీరు విజిలెన్స్ ఎంక్వయరీ కూడా వేయించండి. అతని పేరు యు.ఎల్.సి సుబ్బరాజు. అతను విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు దొంగ డాక్యుమెంట్లను సృష్టించి ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ అధికారులకు కూడా ఒక్కొక్క ప్లాటు ఇచ్చేసి, జడ్జిలను, అన్ని స్థాయిలలోని అధికారులను కూడా మేనేజ్ చేసి మొత్తం భూములను కాజేసే వ్యక్తి. ఎవరో ఒకరిని టాప్‌లిస్ట్‌ను తయారుచేసుకుంటాడు. యు.ఎల్.సి

ల్యాండ్స్ అన్నీ కూడా అతనే చేస్తాడు. మొన్న రెగ్యులైజేషన్ చేసిన జీ.ఓలు ఏవైతే ఇచ్చారో వాటన్నింటిమీద విజిలెన్స్ దర్యాప్తు వేయించండి. అక్కడ ప్రభుత్వం లేదు. అతనే ప్రభుత్వం. ఇకపోతే కోటేశ్వరరావు అనే అతను ఫైనాన్స్ చేస్తుంటాడు. అతను, అతని బృందం ఒక మాఫియా గ్యాంగ్. కోటేశ్వరరావు మన సభకు ఫెమిలియరే. గత సమావేశంలో కోవర్టు గురించి మాట్లాడాము. ఒక ఈ–సేవ కేంద్రంలో ఫోర్జరీ చేసి ఇంటిపన్ను కట్టినట్లుగా ఒక రశీదు తీసుకున్నారు. అది పట్టుకుని వంద ఎకరాల భూమిని కాజేశాడు.

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః సి.బి.ఐ ఎంక్వయరీ చేయించండి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః ఇంకా ఘన చరిత్ర ఉన్న వాళ్ళు ఉన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు ః విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా ప్రవీణ్ ప్రకాష్ ఉన్నప్పుడు, ఎం.ఎల్.ఏలకు స్థలాలివ్వండి అని ముఖ్యమంత్రిగారు ఆదేశాలిస్తే, బయటికి వెళ్ళడం బదులు ఎం.ఎల్.ఏలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతిపాదనచేస్తే స్థానికులందరూ వ్యతిరేకించారు. ఇది ప్రజలకు ఇష్టమైన భూమి అని చెప్పి ఎం.ఎల్.ఏలందరూ ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు. అలా ఎం.ఎల్.ఏలకు ఇచ్చినా బాగుండేది. ఇప్పుడు ఎవరికీ కాకుండా పోయింది. సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే ప్రభుత్వం నుండి అనుమతి కావాలి. అనుమతి కోసం జిల్లా కలెక్టర్‌గారు అక్కడి తాహసిల్దారును హైదరాబాద్‌కు పంపిస్తే ఇక్కడ సచివాలయంలో అతనిని మూడు చెరువుల నీళ్ళు త్రాగాంచారు. చివరికి బాధపడి వారి చుట్టూ తిరిగితే అప్పుడు అనుమతిచ్చారు. అందుకే ఆలస్యం జరిగింది. ఈ పద్ధతులలో ఎన్ని జరుగుతున్నాయనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాము. మొట్టమొదట జిల్లా కలెక్టర్‌గారు ఇది రిజిస్ట్రేషన్ చేయడానికి వీలులేదని ఉత్తర్వులు ఇచ్చారు. తరువాత అదే జిల్లా కలెక్టర్‌గారు సుప్రీం కోర్టులో అయిపోయి తీర్పు వచ్చేసింది రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని 17.6.2012న ఉత్తర్వులు ఇచ్చేశారు. ఈ భూమికి రిజిస్ట్రేషన్ బ్యాన్ చేయమని ప్రభుత్వం కూడా ఒక జీ.ఓ ఇచ్చింది. దాని మీద మళ్ళీ హైకోర్టుకు వెళితే ఆ జీ.ఓ చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు ఈ భూమి ప్రభుత్వానిది కాదని ప్రైవేటు భూమి అని తీర్పు ఇస్తే జిల్లా కలెక్టర్ నేరుగా ఆ భూమిని వాళ్ళకి ఇచ్చేయడమేనా? ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదా? ప్రభుత్వ నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం లేదా? ప్రభుత్వానికి రాయాలి. ప్రభుత్వం నిర్ణయించాలి. పెద్ద మేటర్ కాబట్టి భూమిని రక్షించుకోవడానికి ఏ విధంగా చేయాలని ఆలోచించాలి. నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వానికి హక్కు ఉంది కదా. ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లా కలెక్టర్ ఏ విధంగా వీరికి అనుమతి ఇచ్చాడు. దీనిపై ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (కల్యాణదుర్గం) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రస్తావించిన ఈ భూమి చాలా విలువైనది. 1958 సంవత్సరంలో ఒక అధికారి బాధ్యతారహితంగా గ్రౌండ్ రెంట్ పట్టా ఇవ్వడంతోనే ప్రారంభమైంది. ఆ తరువాత 1981 సంవత్సరం వరకు ఎవరూ పట్టించుకోలేదు. 1981 సంవత్సరంలో తాహసిల్దారు సర్వే సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డ్స్‌తో ఆ రోజు అప్పీల్ చేస్తే రిజక్ట్ చేశారు. 1998 సంవత్సరంలో మళ్ళీ రివ్యూ పిటిషన్ వేస్తే, 1958 సంవత్సరంలో ఇచ్చినటువంటి గ్రౌండ్ రెంట్ పట్టా తప్పని, ఇది ప్రభుత్వ భూమి అని అప్పుడు ఉత్తర్వులు ఇచ్చారు. తరువాత జరిగింది పెద్దలు చెప్పారు. దానిమీద శ్రీమతి కమలాదేవి హైకోర్టుకు వెళ్ళడం, ఆమెకి అనుకూలంగా తీర్పు రావడం, తదుపరి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఎస్.ఎల్.పి వేయడం అక్కడ ఆమె భూమి అని ఖరారు చేయడం, మళ్ళీ సుప్రీం కోర్టులో రివ్యూ వేయడం దానిని అక్కడ కూడా తోసిపుచ్చడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలా ఆలస్యం చేశారు. ఆలస్యానికి కారణాలు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. 1958 సంవత్సరంలో తప్పుగా ఇచ్చినటువంటి ఆ వ్యక్తి ఉన్నాడో లేడో నాకైతే అనుమానమే. అతని దగ్గరకు చేరుకోవాలంటే మనకు కూడా ముప్పై, నలభై సంవత్సరాలు పడుతుంది.

(సభలో నవ్వులు)

హైకోర్టు అయిన తరువాత సుప్రీం కోర్టులో అప్పీలు చేయడానికి, రీ అప్పీల్ చేయడానికి ఎందుకంత ఆలస్యం చేశారనేది తప్పకుండా తెలుసుకుంటాము. ఆ తప్పిదం చేసిన అధికారి మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభకు నేను మనవి చేస్తున్నాను.

ఉ. 11.40

అదేవిధంగా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొంతమంది విలువైన ప్రభుత్వ భూములను తీసుకువెడుతుంటే, నాకు కూడా బాధ వేస్తోంది. ఒక్కొక్కసారి ప్రేక్షక పాత్ర వహించవలసిన పరిస్థితి వస్తోంది. సుప్రీంకోర్టు రెవ్యూ అయిన తరువాత What is that and what is the course left behind it? అందుకనే గ్రౌండ్‌లో ఏం జరిగిందనే విషయంపై ఈ రోజు ఉదయం అధికారులందరినీ పిలిపించాను. ఉడా, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన శాఖాధికారులను అందరినీ పిలిపించాను. ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లుగా ప్రతి దానికీ ఒక డైరెక్షన్ ఉంది. ఉడా వారికి ఒక డైరెక్షన్, కార్పొరేషన్‌కు, రిజిస్ట్రేషన్ వారికి ఈ విధంగా అన్ని శాఖలకు ఒక్కొక్క డైరెక్షన్స్ ఉన్నాయి. ఇవి ఎలా వచ్చాయో నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఆ కోర్టు విషయాలను మనం ఎంతవరకూ విచారణ చేయగలుగుతామో నాకు తెలియదు కానీ, ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో ఇది చాలా

విలువైనటువంటి భూమి. నాకు తెలిసినంతవరకూ, అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పుడు అక్కడ ఉన్నటువంటిది...

మిస్టర్ ఛైర్మన్ ః ఇప్పుడు కోర్టులో కూడా మన లీగల్ ఆఫీసర్లు, అడ్వకేట్లు చాలామంది ఉంటారు..

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః ఈ స్థలానికి సంబంధించి చిన్న చిన్న స్ట్రక్చర్లు కూడా అయిపోయినాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గతంలోనే చాలా సేల్ ట్రాన్సాక్షన్స్ కూడా జరిగిపోయాయి.

శ్రీ దాడి వీరభద్ర రావు ః స్ట్రక్చర్లు అయినవి తక్కువ, ఇప్పటికీ అక్కడ ఖాళీ స్థలమే ఎక్కువగా ఉంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః ఇప్పటికీ నాకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాచారం ప్రకారం కేవలం 20 ఎకరాలు మాత్రమే ఓపెన్‌గా ఉంది, అది కూడా ఎన్‌క్రోచ్‌మెంట్‌లో ఉంది....

SRI DADI VEERABHADRA RAO: (Without Mike) No Sir, it's not under encroachment.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః నాకు ఉన్నటువంటి సమాచారం ప్రకారమే నేను చెపుతున్నాను. ఈ విషయమై విశాఖపట్టణంలో ఉన్న జాయింట్ కలెక్టరును ఈ రోజే వెంటనే ఆదేశిస్తాను. ఈ స్థలం యొక్క పూర్వాపరాలు ఏ విధంగా జరిగాయి? ప్రస్తుతం ఈ రోజున ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి, మొదలైన విషయాలకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును తెప్పించుకుంటాను. ఇప్పటికి కూడా ఆ భూమిని ప్రొటెక్టు చేయడానికి ఏ చిన్న అవకాశం ఉన్నా కూడా, దానిని పరిశీలించడానికి అడ్వకేటు జనరల్ యొక్క అభిప్రాయాన్ని కూడా తీసుకుని, తప్పకుండా we will do our best. గతంలో తప్పిదం చేసినటువంటి అధికారులు ఎవరైతే ఉన్నారో, వారి వివరాలను తెలుసుకోవడమే కాకుండా, వాటిని కూడా తెప్పించుకుంటాను. రెండవది ఇప్పుడు ఉన్నటువంటి భూమి యొక్క స్టేటస్ రిపోర్టు తెప్పించుకుని, దానిని లీగలుగా ఇప్పటికీ రక్షించుకోవడానికి ఆస్కారం ఉంటే, నేను తప్పకుండా వాటిని పరిశీలిస్తాను. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా సుమారు 60 ఎకరాలలో స్ట్రక్చర్లు వచ్చాయి. మరొక ఓపెన్ సైటు ఉన్నా అందులో సుమారు 18 ఎకరాలకు కొంత ఎక్రోచ్‌మెంటు ఉండి, కేవలం 2 ఎకరాల 98 సెంట్లు మాత్రమే ఖాళీగా ఉందని అధికారులు నాకు ఇచ్చినటువంటి సమాచారం. ఏది ఏమైనప్పటికీ నేను దీనిని పూర్తిగా రీ సర్వే చేయిస్తాను. జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో మొత్తం వెరిఫై చేయించి, దాని మీద అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా,...

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్ర రావు గారూ వదిలేయండి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః వదిలేశాము సార్. వదిలేస్తేనే కదా, ఆ స్థలం పోయింది...

MR.CHAIRMAN: Hon'ble Minister has agreed to conduct resurvey…

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, జాయింట్ కలెక్టరు ఏమి చేస్తారు. పెద్ద పులి...

MR.CHAIRMAN: The Hon'ble Minister assured the August House that he would conduct resurvey….

(At this juncture interruption by Sarvasri K. Nageswarrao & J. Prabhakar Rao)

Nageshwar Rao Garu, please take your seat. Jupudi Prabhakar Rao Garu, please take your seat.

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః సుమారు 6,000 కోట్ల రూపాయల స్థలం పోతూ ఉంటే...

MR. CHAIRMAN: I am not allowing the discussion. The Hon'ble Minister said that he would get the status report immediately after that he would take appropriate/stringent action against the officers concerned for delaying the case in the Hon'ble Supreme Court.

JUPUDI PRABHAKAR RAO: (Without mike) Sir, it's an important issue…..

MR.CHAIRMAN: He is not differing with you….

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః మన కౌన్సిలు ద్వారా ఆ స్థలాన్ని అక్వైర్ చేసి ప్రభుత్వానికి లాభం చేకూర్చే విధంగా మనం నిరూపించుకోవాలి. ఆ విధంగా చేయకపోతే మన కౌన్సిలుకు లాభం ఏం ఉంటుంది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ఇది ఇంపార్టెంటు ఇష్యూ కాబట్టే ఇంత డిస్కషన్. I don't know....

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, సభ్యుల సలహాలను చెప్పనివ్వండి....

SRI R. REDDAPA REDDY: Sir, one minute...

మిస్టర్ ఛైర్మన్ ః మీకు అవకాశం ఇస్తే అందరికీ ఇవ్వవలసి వస్తుంది. It has become a debate. Do you want debate on this subject? I have got my own limitations మాకు కూడా కొన్ని పరిధులు ఉంటాయి. Hon'ble Minister is agreeing that he will go into the matter. He said that he would enquire the delay.

(అంతరాయం)

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి (నామినేటెడ్) ః సార్, ఎల్.ఓ.పి. గారు చెప్పిన అంశానికి సంబంధించి సిసిఎల్ఎ ద్వారా ఒక కమిటీ వేస్తే, ప్రిన్సిపల్ సెక్రటరీ అతను రిజిస్టర్ చేసుకున్న భూమిని లేదు అని చెప్పి ఇచ్చినా కూడా ఆ ఆర్డరును సిసిఎల్ఎ ఆఫీసులో అధికారులు ఇతనికి సంబంధిత ల్యాండు ఉందని చెప్పి, తప్పుడు రికార్డు వ్రాశారు. I will furnish the said report to the Hon'ble Minister, let him examine and take serious action against the erred i.e., "Sri Koteshwar Rao".

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) ః అధ్యక్షా, నేను ఒక చిన్న ముఖ్యమైన విషయం చెప్పి ముగిస్తాను. నాకు ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ స్థలం అనేది చాలా ముఖ్యమైనది. దీనికి సంబంధించి ఎల్.ఓ.పి. గారు చాలా కూల్‌గా చెపుతున్నారు, అదేవిధంగా, మంత్రిగారు కూడా అంతే కూలుగా సమాధానం చెపుతున్నారు. అసలు ల్యాండుకు సంబంధించిన విషయం వస్తేనే సభ అంతా దద్దరిల్లిపోయే వాతావరణం ఎటు పోయిందో అర్థం కాలేదు. ఇది ముఖ్యంగా సర్క్యూట్ హౌస్ ప్రక్కన ఉన్నటువంటి స్థలం. దీనిమీద మంత్రిగారు చెప్పినట్లుగా అధికారులను అడిగి వారి అభిప్రాయం తీసుకోవడమే కాకుండా, Why don't you demand for House Committee? ఇది ఒక ప్రెస్టేజియస్ ఇష్యూగా తీసుకోవాలి. ఇది అన్ని జిల్లాలలో ఉన్నటువంటి అంశం. దీనిపైన ఒక హౌస్ కమిటీ వేయాలి. అధ్యక్షా, మీ నాయకత్వంలో మనమందరం కలిసి దీనిని చేద్దాం. గతంలో కరీంనగర్ జిల్లాలో ఒక రోడ్డు కోసం మీరు ఒక హౌస్ కమిటీని వేశారు. అదే ఛాలెంజ్‌గా దీనిని కూడా చేపడదాము. అన్ని జిల్లాలలో ఇటువంటి స్థలాలు ఉన్నాయి. వాటన్నింటిని మీ నాయకత్వంలో మనం చేపడదాం. అందులో ఎల్.ఓ.పి. గారు ఏమన్నారంటే, ఇందులో అధికారులు, జ్యుడీషియల్ వారు కలిపి కుట్ర చేస్తున్నారు అన్నారు. దానిని కాదు, House is there we can take the issue into our hands kindly.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు ( స్థానిక సంస్థలు ) ః దీనిమీద సమగ్రంగా దర్యాప్తు జరిపించాలి. ఎందుకంటే, సుమారు రూ.6,000 కోట్లు విశాఖపట్టణమునకు సంబంధించిన ఆస్తిని చాలా దౌర్జన్యంగా తీసుకోవడం జరిగింది. కావున వారిపై తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, ఇదే రకమైన సాంప్రదాయం, ఇదే పద్ధతి కొనసాగినట్లయితే, ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ భూమి మిగలదు. ఆక్యుపై చేసిన వాళ్ళకి నష్టం జరిగితేనే కదా వాళ్లు భయపడేది. కావున దీనిపై ఒక సభా కమిటీని వేసి మన శాసన సభల యొక్క గౌరవాన్ని పెంచి విశాఖపట్టణం ప్రజలకు ఆ రూ.6,000 కోట్లను ప్రభుత్వం ద్వారా చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) ః అధ్యక్షా, నేను లేటుగా వచ్చాను, సారీ. ఈ సర్క్యూట్ హౌస్‌కు నేను దాదాపు ఒక వెయ్యిసార్లు వెళ్ళి ఉంటాను. దానికి మినిస్టరు గారూ మిగిలిన అందరూ కూడా వెళ్ళి సరదాగా కూర్చుంటారు. అంతకన్నా మంచి స్థలం విశాఖపట్టణంలో ఇంకా ఎక్కడా లేదు. అటువంటి ప్రాంతంలో తప్పు జరిగితే ఇంకా ఇంతకాలం ఆలోచించడం ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ ః అది అంతా అయిపోయింది, ఇప్పుడు దానిని ఏం చెయ్యాలో చెప్పండి...

శ్రీ పాలడుగు వెంకట్రావు ః సార్, మీరు తిరిగి వెంటనే ఆ భూమిని తీసుకోండి. అంతేతప్ప దీనిని ఇలా వదిలిపెట్టేస్తే మాత్రం చాలా కష్టం అవుతుంది. కాబట్టి ప్రభుత్వం దీనిని తక్షణమే పరిశీలించాలి.

***ఉ.11.50***

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా!

మిస్టర్ ఛైర్మన్: వెంకటేశ్వర్లు గారూ, వారు చెప్పారు కదా. Are you differing with your leader?

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా! ఇంత పెద్ద కుంభకోణం జరిగినపుడు ఎందుకు ఆలోచిస్తున్నారు? సభాసంఘాన్ని వేయండి. కరీంనగర్, రామగుండం రోడ్డు విషయంలో సభాసంఘం వేస్తామని గతంలో మండలిలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానము చేశాము. కానీ ఇప్పటివరకు ఆ సభాసంఘాన్ని వేయలేదు.

MR CHAIRMAN: Right Sir, Right…

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: రైట్, రైట్ అంటే ఏంటి సార్?

(సభా సంఘాన్ని వేయాలని సర్వశ్రీ బి.వెంకటేశ్వర్లు, పోట్ల నాగేశ్వర్, వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డిలచే అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: అధ్యక్షా! 1998వ సంవత్సరంలో ఈ భూమి ప్రభుత్వానికి చెందినదని నిర్ధారించాక, దానిని కాపాడడంలో అధికారులు, ప్రభుత్వం విఫలం అయ్యాయనే విషయం కనిపిస్తుంది. ఇప్పుడు ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? లేదా? ఇందులో involve అయి ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవడానికి సభాసంఘం వేస్తారా? లేదా? సి.బి.ఐ ఎంక్వయిరీ వేస్తారా? లేదా? ఈ మూడు విషయాలు మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సి.బి.ఐ విచారణ వేయించండి సార్.

శ్రీ కె.యాదవ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా! గౌరవ మంత్రి, శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు, రెవెన్యూ మినిస్టరుగా ఉన్నప్పుడు, రంగారెడ్డి జిల్లాలో 67000 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు దొరకడంలేదు. రికార్డులు ధ్వంసం అయిపోయాయి, నిస్సహాయులుగా ఉన్నామని చెప్పారు. ఆ సందర్భంలో మేము ఒక స్పెషల్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయించమని అడిగాము. ఒకటిన్నర సంవత్సరం గడచినా దాని పైన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ మంత్రిగారు, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, వీటన్నిటినీ అరికడతాము అన్నారు. ఈ విషయంలో 'సభాసంఘాన్ని' వేయాలని సభ్యులందరూ కోరుతున్నారు కాబట్టి నేను కూడా సభాసంఘాన్ని వేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! నా అభిప్రాయాన్ని కూడా చెపుతున్నాను. ఈ విషయం చాలా కాంప్లికేటెడ్ అవుతుంది. ఎవరేమన్నా సరే సుప్రీంకోర్టు తీర్పు వస్తుంది, మమ్మల్ని ఏమిచేయమంటారు అనే ప్రశ్న వస్తుంది. అంతేకాదు, సుప్రీంకోర్టు విషయంలో కమలాదేవి విషయం ఒక్కటే చూస్తున్నారు. కానీ ఇందులో మరికొన్ని లాలూచీలు ఉన్నాయి. కోటేశ్వరరావు అనే అతను *భూమిని నా కూతురుకు నేను డొనేషను ఇస్తున్నాను, మా నాన్న నాకు ఇచ్చాడు అని డాక్యుమెంట్ రాశాడు. వాళ్ళ నాన్న, కోటేశ్వరరావుకు ఇచ్చిన డాక్యుమెంట్ లేదు. ఆయన గవర్నమెంటు స్థలాన్ని కూతురుకు డొనేషన్ ఇచ్చాడు. గిఫ్ట్ డీడ్ క్రింద రిజిస్ట్రేషన్ చేయించాలనుకున్నాడు.. దీనికి లింక్ డాక్యుమెంట్లు లేవు కాబట్టి ఇళ్ళు కట్టడానికి మేమెలా పర్మిషన్ ఇస్తామని కమీషనర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మీద ఎన్‌డార్సు చేశారు.* ఈ లేఖను మీకు అందజేస్తున్నాను సార్. దీని మీద చర్య తీసుకోవచ్చు కదా. దీనికి లింక్ డాక్యుమెంట్ లేదు.

MR.CHAIRMAN: Dadi Veerabhadra Rao Garu. Let us hear from the Hon'ble Minister.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మేమొక కొత్త విషయాన్ని చెప్పాము, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ దీనికి వర్తించదు. లింక్ డాక్యుమెంట్ లేకుండా, అనధికారంగా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నాడు. కమలాదేవి ఇచ్చి ఉంటే కోర్టు జడ్జిమెంట్ అప్లై అవుతుంది. కమలాదేవి ఇవ్వలేదు కాబట్టి ఈ డాక్కుమెంట్లను ఎగ్జామిన్ చేయాలి కదా? దీనికి సి.బి.ఐ ఎంక్వయిరీ వేయిస్తేనే కరెక్టు. ఎందుకంటే ఐ.ఏ.ఎస్ సీనియర్ అధికారులు ఇందులో ఉన్నారు. చాలా మంది ప్రిన్సిపాల్ సెక్రటరీలు కూడా ఉన్నారు. సి.బి.ఐ ఎంక్వయిరీ వేయండి. అన్ని విషయాలు కూడా బయటకు వస్తాయి. కోర్టు జడ్జిమెంట్ తో సంబంధం లేకుండా ఎవరెవరు దీని వెనకాల ఉన్నారో అన్నీ కూడా బయటకు వస్తాయి. మీరు ఎగ్జామిన్ చేయండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా! గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన ఆవేదనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇది చాలా విలువైన భూమి. సుప్రీంకోర్టులో తీర్పు వెలువడిన తరువాత మనం ఏమి చేయగలుగుతామో, Hardly that we can do anything at this juncture అందుకనే నేను గౌరవ సభ్యులను కోరేది ఏమిటంటే, దీనికి సంబంధించిన స్టేటస్ రిపోర్టు తెప్పిస్తాము. లీగల్‌గా ఒక అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకుందాము. ఈ కేసులో విజిలెన్సు వారి దగ్గరి నుంచి కూడా రిపోర్టును కోరతాము. వారందరి దగ్గర నుంచి స్టేటస్ రిపోర్టు వచ్చిన తరువాత, స్టేటస్, విజిలెన్సు రెండు రిపోర్టులు తప్పకుండా సభ ముందు ఉంచుతాము. తరువాత కూడా మీరు సభా సంఘం అవసరమని భావిస్తే తప్పకుండా మేము సిద్ధంగా ఉంటామన్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. అంతవరకు I will direct all the concerned officers either they may be Revenue Department, Registration, HUDA or Corporations వాళ్ళు ఏ విధమైన అనుమతులు ఇవ్వద్దని వారికి ఇప్పుడే డైరెక్టు చేస్తాను అధ్యక్షా. మనందరం కూడా దీనికి జవాబుదారులం. చాలా విలువైన భూమి. నివేదికలు వచ్చిన తరువాత పెద్దల సూచనల ప్రకారం నిర్ణయం తీసుకుందాము.

MR.CHAIRMAN: L.C.Q. No.6580 (40) is postponed at the request of the Minister.

Now, Tea Break for 15 minutes.

(The House then adjourned at 11.58 a.m. for 15 minutes for Tea Break.)

12.50pm

(After tea-break, the House reassembled at 12.50p.m. with the Hon'ble Chairman in the Chair.)

మిస్టర్ ఛైర్మన్ః షార్ట్ నోటీసు క్వశ్చన్ ఒకటి మిగిలిపోయింది, దాన్ని పోస్ట్‌పోన్ చేద్దామా? ఏమి చేద్దాం?

శ్రీ దాడి వీరభద్రరావుః పోస్ట్‌పోన్ చేయండి, ఎందుకంటే power situation మీద చర్చ వుంది, సమయం సరిపోదు.

శ్రీ నారదాసు లక్ష్మణ రావుః సార్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మరణించారు. వారికి సభ ద్వారా నివాళులు అర్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డిః సార్, సీనియర్ నాయకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు చనిపోయారు. ఈ సభ ద్వారా ఆయనకు నివాళులు అర్పిద్దాం .

మిస్టర్ ఛైర్మన్ః సెక్రటరీగారిని పిలిచాను, వస్తున్నారు.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు) ః సార్, ఈరోజు ప్రపంచ శాంతి దినోత్సవం . రెండేళ్ల నుంచి వరుసగా మన ప్రభుత్వం ఆర్డర్స్ పాస్ చేసి పిల్లల చేత శాంతి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ రోజు మీరు మన సభ్యులందరి చేత శాంతి ప్రతిజ్ఞ చేయిస్తే, ఈ దేశానికి ఒక మంచి మెస్సేజ్ ఇచ్చిన వాళ్లం అవుతాం . దేశంలో గత రెండు సంవత్సరాల నుంచి ఈ విధంగా శాంతి ప్రతిజ్ఞ చేస్తున్నది మన రాష్ట్రమే. ఈ పెద్దల సభలో తప్పని సరిగా శాంతి ప్రతిజ్ఞ చేసి ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి ఒక మంచి మెస్సేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. మూడేళ్ల క్రితం లక్ష మంది చేసిన శాంతి ప్రతిజ్ఞలో మీరు కూడా పాల్గొన్నారు. శాంతి చాలా అవసరం, శాంతి ప్రతిజ్ఞ చేస్తే యూత్‌కు చాలా మంచి మెస్సేజ్ ఇచ్చినట్లవుతుంది.

శ్రీ కె. యాదవరెడ్డిః వారి ప్రతిపాదనను మేమందరమూ ఏకగ్రీవంగా ఆహ్వానిస్తున్నాం .

మిస్టర్ ఛైర్మన్ః కన్నా లక్ష్మీనారాయణ గారు, డెప్యూటీ ఛైర్మన్ గారు సభలో వున్నారు. ఈరోజు ప్రపంచ శాంతి దినోత్సవం అని చెబుతున్నారు. చాలా సంతోషకరమైన విషయం . తీర్మానం అవసరం లేదు గానీ శాంతియుతంగా వుండాలని రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేద్దాం . సభలో శాంతి ప్రతిజ్ఞ చేద్దామని చిగురుపాటి వరప్రసాద్ గారు ఇప్పుడే నాతో డిస్కస్ చేశారు. శాంతి ఎప్పుడు వస్తుందంటే, మనలోఒక సిద్ధాంతం, ఒక అభిప్రాయం ఏర్పడాలి. మాతృ దేవోభవ, పితృ దేవోభవ, గురు దేవోభవ అంటారు, నేను నా తల్లిదండ్రులను, గురువు గారిని, పెద్దలందరినీ ఎల్లప్పుడూ గౌరవిస్తాను, కష్టపడి

పని చేస్తాను, జీవితమంతా నిజాయితీగా పని చేస్తాను, కుల మతాలకు అతీతంగా, శాంతియుతంగా బతకాలని, నాలోని ప్రేమను అందరికీ పంచుతానని, మిగతా వారి ప్రేమను పొందుతానని, శాంతియుతంగా జీవిస్తాననే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలని రాష్ట్ర ప్రజలందరికీ, ఈ సభ తరపున, మీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

స్పెషల్ మెన్షన్స్‌ః

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, అమెరికాలోని క్యాలిఫోర్నియాలోని హెర్గాన్ యూనివర్శిటీలో యంయస్, యంబిఏ చేస్తున్న మన రాష్ట్ర విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన సంఘటనలలో ఇది మూడో ఇన్సిడెంట్. ఎన్‌రోల్‌మెంట్ అయిపోయింది, అంతా అయిపోయింది, యూనివర్శిటీలో చేరిన రెండు నెలల తర్వాత, ఒక హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్ నిర్వాహకం వల్ల వెంటనే దేశాన్ని విడిచి వెళ్లాలని ఇమ్మిగ్రేషన్ వాళ్లు విద్యార్థులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం చాలా శోచనీయం . ఇది intellectuals వుండే సభ, ఈ పెద్దల సభ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు 350 నుంచి 400 వరకు వున్నారు. కేంద్ర ప్రభుత్వం, ఓవర్‌సీస్ డిపార్టుమెంటు, అలాగే ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ మినిష్టర్ గారికి ఈ పెద్దల సభ ద్వారా అప్పీల్ చేస్తున్నాను, ఆ విద్యార్థుల రెస్క్యూకు రావలసిందిగా కోరుతున్నాను. ఇటీవల అమెరికాలో ఈ విధంగా జరగడం మూడోసారి . కొంతమంది మధ్య దళారీలు చేసిన కార్యక్రమం వల్ల ఈవిధంగా జరుగుతోంది. దీన్ని తీవ్రంగా పరిగణించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడవలసిందిగా ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులం లోని 77 పాఠశాలలు, 55 కళాశాలల్లో 950 మంది గత కొన్ని సంవత్సరాల నుంచి గెస్ట్ టీచర్స్, లెక్చరర్స్‌గా పని చేస్తున్నారు. ఈ గెస్ట్ అనే పదం వల్ల వారికి రావలసిన ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలు రాకుండా వున్న పరిస్థితి వుంది. చాలా సంవత్సరాల నుంచి ఆ 950 మంది ఆందోళనలో వున్నారు. గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గారు 26.11.2011 నాడు ఈ సభలోనే హామీ ఇచ్చారు, ఈ గెస్ట్ అనే పదాన్ని తీసేసి సిఆర్‌టి గా పేరు మార్పు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంత వరకు అమలు జరగలేదు. గెస్ట్ అనే పదం వల్ల వారికి రావలసిన రాయితీలు రాకుండా, వారికి రావలసిన ఉద్యోగావకాశాలకు భంగం కలుగుతోంది. వారికి జీతాలు కూడా సక్రమంగా రానటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి ప్రభుత్వం సభలో ఇచ్చిన హామీ ప్రకారం గెస్ట్ అనే పదాన్ని తొలగించి సిఆర్‌టి గా పేరు మార్పు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్‌ః అధ్యక్షా, కృష్ణా జిల్లా , నూజివీడు టౌనులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికల హాస్టల్‌కు ఈ మధ్యన వెళ్లి పరిశీలించడం జరిగింది. వంద మంది బాలికలకు సరిపడి వున్న వసతిలో 358 మందిని ఉంచి, ఇరుకైన ప్రదేశంలో పందుల దొడ్డిలో పెట్టినట్లుగా వాళ్లను పెట్టిన పరిస్థితి వుంది. మన గవర్నమెంటు పద్ధతి ప్రకారం చూసుకుంటే వారికి 36 మరుగుదొడ్లు ఉండాలి. కానీ స్నానానికి అన్నింటికీ కలిపి కేవలం 8మాత్రమే వున్నాయి. అక్కడే భోజనాలు చేయడం, అక్కడే చేతులు కడగం, అక్కడే క్లాసులు జరుగుతున్నాయి. చాలా నీచాతినీచమైన, దయనీయమైన పరిస్థితిలో వుంది ఆ హాస్టల్. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని, ఆ బిల్డింగును ఖాళీ చేయించి హాస్టల్‌ను వేరే చోటికి మార్పించాలి. యన్‌యస్‌పి కి చెందిన క్వార్టర్స్‌లో చాలా క్వార్టర్స్ ఖాళీగా వున్నాయి. అందులో హాస్టల్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వారి ఆరోగ్యానికి సంబంధించి ఆలనాపాలనా చూసే పరిస్థితి లేదు. వారికి రక్షణ కల్పించడానికి పోలీసు పెట్రోలింగ్ లేనటువంటి పరిస్థితి వుంది. టీచర్స్ వున్నారు, పుస్తకాలున్నాయి, మంచి విద్యా ఫలితాలు వస్తున్నాయి గానీ అక్కడ వున్న వసతి వల్ల అనారోగ్యకరమైన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ హాస్టల్‌ను ఖాళీ చేయించాలని మనవి చేస్తున్నాను.

1.00pm

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి ః అధ్యక్షా, మనదేశంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు నిరుద్యోగ భృతిని చెల్లిస్తున్నాయి. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కూడా నిరుద్యోగ భృతిని చెల్లించవలసిన అవసరాన్ని విదితం చేసింది. ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నెలకు వెయ్యిరూపాయల నిరుద్యోగ భృతిని ప్రకటిస్తూ, కొన్ని విధివిధానాలను సూచించారు. మన రాష్ట్రంలో కూడా గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ఇంజనీర్లు, విద్యాధికులు అనేకమంది నిరుద్యోగంతో బాధపడుతున్నారు. వారి ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా నెలకు వెయ్యి రూపాయల నిరుద్యోగ భృతిని ఇవ్వాలని తమ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన, ప్రవేశపెట్టబోతున్న పథకాలలో ఇది ఒక ప్రత్యేక పథకం అవుతుందని నేను మనవి చేస్తున్నాను.

MR. CHIARMAN: Now, presentation of petitions.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని మునిసిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొన్ని కోట్ల రూపాయలను తమ పి.ఎఫ్. ఖాతాలో జమ చేసుకున్నారు. కానీ ఆ అమౌంట్ వారి ఖాతాలోకి వెళ్లలేదు. ఎన్నిసార్లు రిప్రజెంటేషన్ ఇచ్చినా న్యాయం జరగలేదు. కాబట్టి పిటీషన్ కమిటీ ద్వారా వారి పి.ఎఫ్ సొమ్మును వడ్డీతో సహా వారికి ఇప్పించే ఏర్పాట్లు చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్) ః సార్, సూర్యాపేట ఎస్.వి. కాలేజీలో శ్రీ ఎమ్.శ్యామసుందర్ అనే లెక్చరర్ పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన కొన్ని బెనిఫిట్స్ జి.వో. నెం. 137, తేది 16-6-1993 ప్రకారం వారికి ఇప్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

**PAPERS LAID ON THE TABLE**

1. A copy in each of Notifications issued in G.O.Ms.Nos.88, 89 and 201, Municipal Administration and Urban Development (DC-1) Department, dated 5-3-2011 and 10-5-2012 respectively, as required under Section 585(3) of Hyderabad Municipal Corporation Act, 1955.

2. A copy of the Notification issued in G.O.Ms.No.26, Agriculture and Co-operation (Co-op.IV) Department, dated 16th February, 2012, as required under Section 130 (2) of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

3. A copy of the Notification issued in G.O.Ms.No.13, Department for Women, Children, Disabled & Senior Citizens (WP), dated 19th March, 2012, as required under Section 19 (2) of the Prohibition of Child Marriage Act, 2006.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఎస్ఎన్క్యూ లో విజిలెన్స్ రిపోర్టు గురించి మంత్రిగారిని అడిగాము. కానీ, అందుకు మంత్రిగారు "Enquiry report has been received and it is still under the examination of the Government" అని సమాధానమిచ్చారు. మేము 5-12- 2011లో ఇదే ప్రశ్న అడిగినప్పుడు "Enquiry report has been recently received and is consideration of the Government." అన్నారు. మేము ఒక కాపీ ఇవ్వమని అడుగుతుంటే under consideration of the

Government అంటున్నారు. ఇందులో అంత రహస్యమేమున్నది? సంవత్సరం అవుతోంది, ప్రతిసారి అదే రిప్లై ఇవ్వాల్సిన అవసరం ఏముంది అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్, అప్పుడైనా, ఇప్పుడైనా సమాధానం ఒక్కటే. తేడా ఏమీ లేదు. విజిలెన్స్ రిపోర్టు 13-02-2012లో వచ్చింది. వచ్చిన అయిదు రోజులలోనే ఈ శాఖ తరపున క్లారిఫికేషన్స్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారిని అడగడం జరిగింది. వారి నుండి సమాధానం వచ్చినప్పటికీ, క్లారిఫికేషన్స్‌కు సమాధానం రాలేదు. వచ్చిన తరువాత వాటిని కూలంకషంగా పరిశీలించి చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. దానిపై పూర్తి విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటాము. ఈ లోపున ప్రభుత్వానికి చేరిన సమాచారం మేరకు చర్యలు తీసుకుంటున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. నివేదిక ప్రతిని క్లారిఫికేషన్స్ వచ్చిన తరువాత అధికారికంగా మేము అందజేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, టి.టి.డి కి సంబంధించి గతంలో ఒక ప్రశ్న పోస్ట్‌పోన్ చేస్తున్నాము సభకు సమాచారం లేదని అన్నారు. సంబంధిత అధికారులను పిలిపిస్తామన్నారు, ఆ విషయాన్ని ఒకసారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. CHAIRMAN: I will talk to the Minister for Endowments and fix-up the date.

Item No.III - Now, we will take-up short discussion on Power situation in the State.

# రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పరిస్థితిపై స్టేటస్ నోట్

- విద్యుత్తు డిమాండ్ రోజు రోజుకూ పెరుగుతుంది. సెప్టెంబర్ 2012 వరకూ ప్రస్తుత విద్యుత్తు డిమాండ్ ప్రతి రోజూ 264 మిలియన్ యూనిట్లు (మి.యూ) కాగా గత సంవత్సరం 244 మిలియన్ యూనిట్లుగా వుంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే 8.2% అధికంగా వుంది. ఏప్రిల్ 2012 నుండి ఆగస్టు 2012 వరకూ విద్యుత్తు డిమాండ్ ఈ సంవత్సరం 40,148 మి.యూ. కాగా గత సంవత్సరం ఇదే కాలానికి 35,945 మి.యూ. వుంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే 11.9% అధికంగా వుంది. ఈ సంవత్సరం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయం, గృహ వినియోగదారుల నుండి విద్యుత్తు డిమాండ్ అధికంగా వుంది. సకాలంలో నైరుతి రుతుపవనాలు రాకపోవడం వల్ల వ్యవసాయానికి విద్యుత్తు డిమాండ్ అధికంగా వుంది.
- సెప్టెంబర్ 2012లో డిస్కాంలు ప్రతిరోజూ 49 మిలియన్ యూనిట్ల తగ్గుదలతో 215 మి.యూ. సరఫరా చేస్తున్నాయి. ఏప్రిల్ 2012 నుండి ఆగస్టు 2012 వరకూ డిస్కాంలు 40,148 మి.యూ. అవసరానికి గాను 13.9% తగ్గుదలతో 34,485 మి.యూ. సరఫరా చేశాయి.
- గడిచిన 7 సంవత్సరాల్లో 5,311 మెగా వాట్లు (మె.వా) అదనపు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం పెంచినప్పటికీ కూడా రాష్ట్రంలో విద్యుత్తు కొరత తీవ్రంగానే వుంది. ప్రస్తుతం నెలకొన్న విద్యుత్తు కొరతకు ముఖ్య కారణాలు ఈ విధంగా వున్నాయి.
  - జల విద్యుత్తు ఉత్పత్తి ప్రతిరోజూ 38 మి.యూ. తగ్గిపోవుట.
  - **KG D-6** నుండి గ్యాస్ సరఫరా తగ్గడంతో గత సంవత్సరంతో పోల్చుకుంటే ఆగస్టు 2012లో ప్రతిరోజూ సరాసరి 15 మి.యూ. ఉత్పత్తి తక్కువగా వుంది.
  - ఒరిస్సాలోని బొగ్గు గనుల నుండి వచ్చిన బొగ్గులో నాణ్యత లేకపోవడం, తడిసిపోవడం వలన సింహాద్రి మొదటి దశ, రెండవ దశ నుండి విద్యుత్తు ఉత్పత్తి 710 మె.వా. తగ్గింది.

- జల విద్యుత్తు ఉత్పత్తి గత సంవత్సరం 3,189 మి.యూ. గాను ఈ ఏడాది 1,016 మి.యూ. మాత్రమే వుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, సీలేరు వంటి ప్రధాన రిజర్వాయర్లలో ఏప్రిల్ 2012 నుండి ఆగస్టు 2012 కాలంలో నీటి లభ్యత ప్రస్తుతం 198 టి.ఎం.సి.లు మాత్రమే సాధ్యమైంది. గత సంవత్సరం ఇదే సమయానికి 439 టి.ఎం.సి.లు వుంది. ఈ ఏడాది మిగిలిన కాలంలో జల విద్యుత్తు ఉత్పత్తి కేవలం 1904 మి.యూ. వుంటుందని అంచనా. అదే గత ఏడాదితో పోలిస్తే ఇది చాలా తక్కువ. గత ఏడాది ఇదే సమయానికి 3,076 మి.యూ. లభ్యత వుండేది.

**విద్యుత్తు సరఫరాను పెంచడానికి తీసుకున్న చర్యలు:**

- జూన్ 2012 నుండి మే 2013 వరకూ విద్యుత్తు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. ప్రతిరోజూ 1300 మె.వా. చొప్పున విద్యుత్తును కొనుగోలు చేయడం జరుగుతుంది.
- పవర్ ఎక్స్చేంజీల నుండి అందుబాటులో వున్నప్పుడు విద్యుత్తును కొనుగోలు చేయడం జరుగుతుంది.
- నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్‌కు చెందిన జజ్జర్ ప్రాజెక్టు నుండి విద్యుత్తును అక్టోబర్ 2012 వరకూ 131 మె.వా. కేటాయించడం జరిగింది. ప్రస్తుతం నెలకొన్న విద్యుత్తు సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మే 2013 వరకూ అదనంగా 100 మె.వా. కేటాయించాలని కేంద్రాన్ని కోరడం జరిగింది.
- దక్షిణ రీజన్‌లోని సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ నుండి ఎవరికీ కేటాయించని 500 మె.వా. విద్యుత్తును రాష్ట్రానికి కేటాయించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. దీనికి గాను కేంద్ర విద్యుత్తు శాఖ తూర్పు రీజన్‌లోని సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ నుంచి 100 మె.వా. విద్యుత్తును 30.7.2012 నుండి 31.10.2012 వరకూ కేటాయించింది.

- తమిళనాడులోని కుందన్‌కులం అణువిద్యుత్ ప్లాంట్ నుండి ఎవరికీ కేటాయింపబడని 300 మె.వా. విద్యుత్తును, అదేవిధంగా నైవేలీ లిగ్నైట్ కార్పోరేషన్ 2వ దశ విస్తరణ నుండి 75 మె.వా. విద్యుత్తును రాష్ట్రానికి కేటాయించాలని కూడా కేంద్రాన్ని కోరడం జరిగింది.
- రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం 3,356 మె.వా. కానీ **KG D-6**లో గ్యాస్ సరఫరా తక్కువ కావడంవల్ల ప్రస్తుతం 1156 మె.వా. మాత్రమే విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దీనివలన 2200 మె.వా. విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం వృధాగా వుంది. ప్రస్తుతం 24% తక్కువ **PLF**తో గ్యాస్ ఆధారిత కేంద్రాలు పనిచేస్తున్నాయి. గ్యాస్ కేటాయింపులకు సంబంధించిన మంత్రుల సాధికారిత కమిటీ ఆదేశం ప్రకారం 75% **PLF**తో పనిచేయడానికి 4.5 **MMSCMD** అదనపు సహజవాయువును కేటాయించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

**డిమాండ్ మేనేజ్‌మెంట్:**

- రాష్ట్రంలో తీవ్ర విద్యుత్తు కొరత వున్నప్పటికీ 31 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు దశలవారిగా యధావిధిగా 7 గంటల ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతుంది. రైల్వే, ఆసుపత్రులకు, త్రాగునీటి పథకాలకు పూర్తిగా విద్యుత్తు సరఫరాను చేయడం జరుగుతుంది. సాయంత్రం 6.00 గంటల నుండి ఉదయం 6.00 గంటలవరకూ అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్తు దీపాలకు సప్లయ్‌ను కల్పించడం జరుగుతుంది. పట్టణాలు, మండల హెడ్‌క్వార్టర్‌లో పగటి పూట లోడ్ రిలీఫ్‌ను పాటించడం జరుగుతుంది. పరిశ్రమలకు 40% లోడ్ రిలీఫ్ ఇవ్వడం జరుగుతుంది. గ్రిడ్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఈ రిలీఫ్ తప్పనిసరి అవుతుంది.
- గ్రామీణ ప్రాంతాలలో 48 గంటల్లోనే పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు బదులు కొత్తవి ఇవ్వడానికి 29,346 ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో వుంచడం జరిగింది.
- క్షేత్ర స్థాయిలో విద్యుత్తు సరఫరా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సబ్ స్టేషన్ స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది.

➢ ప్రస్తుత పరిస్థితిలో విద్యుత్తు పొదుపు పాటించాల్సిన అవసరం వున్నందున అన్ని ప్రభుత్వ శాఖలు, విభాగాలలో ఏసిల వినియోగాన్ని నియంత్రించడంతో పాటు, విద్యుత్తు పొదుపుకు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించడం జరిగింది.

➢ జిల్లా స్థాయిలో స్థానిక అవసరాలను దృష్టిలో వుంచుకుని ప్రతిరోజూ విద్యుత్తు సరఫరాను పర్యవేక్షించాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆదేశించడం జరిగింది.

**భవిష్యత్తు ప్రణాళిక:**

➢ భవిష్యత్తులోని విద్యుత్తు అవసరాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం దీర్ఘకాలిక, మద్యకాలిక ప్రణాళికను తయారు చేసింది. జూన్ 2013 నుండి మే 2016 వరకూ 880 మె.వా. విద్యుత్తు సరఫరా కోసం మద్యంతర కాలానికి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఖరారు చేయడం జరిగింది. మార్చి 2014 వరకూ ఏపి జెన్‌కో, సెంట్రల్ జెనరేషన్ స్టేషన్స్, ప్రైవేట్‌రంగంలో 6,279 మె.వా. విద్యుత్తు సమార్థ్యాన్ని పెంచడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది.

➢ సదరన్ రీజన్ గ్రిడ్‌ను కొత్త గ్రిడ్‌తో అనుసంధానం చేయడానికి 765 కె.వి. సబ్‌స్టేషన్లు, లైన్లు నిర్మాణాన్ని పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చేపడుతుంది. జనవరి 2014 నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యే అవకాశం వుంది. దీనిద్వారా కొత్త గ్రిడ్ నుండి సదరన్ రీజన్ గ్రిడ్‌కు అదనపు విద్యుత్తు రావడానికి అవకాశం ఏర్పడుతుంది.

➢ సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి చేసే విద్యుత్తురంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రంలోని అందుబాటులో వున్న పవన విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని దృష్టిలో వుంచుకొని 2017 నాటికి 5,259 మె.వా. అదనపు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. సౌర విద్యుత్తులో 1000 మె.వా. ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

➢ వచ్చే 4 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ రంగాలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి

---

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మన రాష్ట్రంలోని విద్యుత్తు పరిస్థితిపై చర్చించేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు విద్యుత్ సమస్య రాజకీయ నాయకులకు దగ్గరగా ఉన్నటువంటిది. వారికి "పవర్" సమస్య, మనకు 'పవర్' సమస్య. పవర్ తోనే పవర్ వచ్చిన రోజులు ఉన్నాయి, పవర్ పోయిన పరిస్థితులు కూడా ఉన్నాయి. కాబట్టి, ఈ రాష్ట్రంలో ఇప్పుడున్న పవర్ సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. అసెంబ్లీ, కౌన్సిల్‌లో ఉన్నవారికి జనరేటర్ ఉంటుంది కాబట్టి పవర్ ఉన్నదో, పోయిందో తెలియదు కానీ, గ్రామాలలో ఈ విధంగా లేదు. ఎమ్ఎల్ఏ క్వార్టర్స్‌లో గానీ, ఇక్కడ గానీ 'పవర్' కింద మనం ఉన్నాము కానీ, సామాన్యులు పవర్‌లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలలో రెండు,మూడు గంటలు కూడా విద్యుత్తులేని పరిస్థితి ఉన్నది. పట్టణాలలో 12గంటలు కోత విధిస్తున్నారు. హైదరాబాదు వంటి పట్టణాలలో కూడా నాలుగైదు గంటలు విద్యుత్తు కోత విధిస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నది. గతంలో ఉన్న ప్రభుత్వం విద్యుత్ కోతను విధిస్తే చెప్పిన సమయానికి కరెంటు వచ్చేది. గడియారం చూసుకోవలసిన అవసరం ఉండేది కాదు. 9.00 గంటలకు కరెంటు వస్తుందంటే ఖచ్చితంగా వచ్చేది. ఇప్పుడు ఎప్పుడు కరెంటు వస్తుందా అని గడియారం వైపే చూడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. రైతులకు ముందు 9 గంటలు ఉచిత కరెంటు ఇస్తామన్నారు, కానీ తరువాత ఆ మాటలు మరచిపోయారు. వాస్తవానికి గతంలో మా ప్రభుత్వం ఉన్న కాలంలో కూడా రైతులకు ఉచిత కరెంటును ఇచ్చాము. కానీ, గొప్పగా చెప్పుకోలేని పరిస్థితి. ఉచిత కరెంటు ఇచ్చామని ఎందుకు చెబుతున్నామంటే 9 గంటలు హై హెచ్.పి. మోటారు నడిస్తే దాదాపు రూ.2000లు బిల్లు వస్తుంది. కానీ, రైతులు రూ.200మాత్రమే విద్యుత్తు బిల్లు కట్టేవారు.

మ.1.10

అంటే దాదాపు రూ. 1800 లు ఆ రోజున అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రైతులకోసం కట్టింది. కానీ మేము చెప్పుకోలేకపోయాము. ఈ రోజు మీరు యివ్వలేనటువంటి కరెంటును యిస్తున్నామని చెప్పుకుంటున్నారు. గతంలో మేము ప్రభుత్వంలోకి రాకముందు రైతులకోసం 12 లక్షల ఉచిత విద్యుత్తు కనెక్షన్లు ఉంటే, శ్రీ చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 23 లక్షల ఉచిత విద్యుత్తు కనెక్షన్లు వరకూ వాటిని పెంచడం జరిగింది. మీరు గత 8 సంవత్సరాలలో కేవలం 6 వేల కనెక్షన్లు మాత్రమే యిచ్చినట్టున్నారు. ఎన్ని లక్షల ఉచిత కనెక్షన్లు యిస్తున్నామని కాదు, రైతులకు మనం ఉచిత విద్యుత్తును ఎన్ని గంటలపాటు సరఫరా చేస్తున్నామన్నదే ముఖ్యం. ఆ రోజు మేము కరెంటు కోసం రూ. 200 లు ఎందుకు కట్టించుకున్నామంటే, ఆ రోజు ఉన్న పరిస్థితి మీకందరికీ తెలుసు. ఒక సబ్ స్టేషన్ లేదు, ఒక ట్రాన్స్‌ఫార్మర్ లేదు, రైతుకు కరెంట్ కనెక్షన్ యిద్దామంటే వైర్లు లేవు. కానీ, మేము అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో దాదాపు 951 సబ్‌స్టేషన్లను, 1,70,000 ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని లక్షల కిలోమీటర్ల కొత్త

లైన్లను మేము వేయడం జరిగింది. దాదాపు 8 లక్షల రైతులకు అదనంగా విద్యుత్తు కనెక్షన్లను మేము యివ్వడం జరిగింది. రాష్ట్రంలో సంక్షోభంలో ఉన్న విద్యుత్తును, సంస్కరణలపేరు మీద నాణ్యమైన కరెంటు యిచ్చి రైతులను మేము ఆదుకోవడం జరిగింది. రైతుకు ఉచితంగా రూ. 1800 లు కరెంటు మేము యిచ్చాము. మీరు రూ. 200 లు మాత్రమే యిచ్చి ఉచితంగా కరెంటు రైతులకు యిచ్చామని చెప్పుకున్నారు. మీరు కరెంటు కోసం కేవలం రూ. 200 లు మాత్రమే యిచ్చి, రూ. 400 లు కరెంటు దండి కొట్టారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 9 గంటలపాటు ఉచిత విద్యుత్తు యిస్తామని చెప్పి కేవలం 7 గంటలపాటు మాత్రమే యిచ్చి రెండు గంటల కరెంటును రూ. 400 కోట్లకి అమ్ముకున్నారు. కనీసం అదన్నా యిస్తున్నామని సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి చెబుతున్నారు, మీరు 7 గంటలపాటు కరెంటు యిస్తే సంతోషం. కానీ, ఈ రోజు గ్రామాలలోకి వెళితే రెండు గంటల పాటు కూడా విద్యుత్తును సరఫరా చేసే పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం లేదు. నేడు రైతాంగం పూర్తిగా రోడ్లమీదకు వచ్చింది. ఇంట్లో ఫ్యాను కింద కూర్చుని టెలివిజన్ వీక్షిద్దామంటే, కనీసం గృహావసరాలకు కూడా ఈ ప్రభుత్వం విద్యుత్తును సరఫరా చేయలేకపోతోంది. నేడు పట్టణాలలో కూడా కరెంటు కోతలు విధిస్తున్నారు. దీనికంతటికీ కారణం మీ అసమర్ధ పాలన. మేము అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో దాదాపు 6 సంవత్సరాలు కరవు ఉంది. ఆ రోజు జలవిద్యుత్తు లేకున్నా, 9 గంటలకు తక్కువ కాకుండా ఏరోజూ మేము కరెంటు కోత విధించలేదు. కేవలం వర్షాలు పడడం లేదు కాబట్టి మేము కరెంటు యివ్వలేకపోతున్నామనే సాకుతో మీరు ప్రజలను మభ్యపెడుతున్నారు.

వర్షాలు పడితే, మన ప్రాజెక్టులు నిండితే, జల విద్యుత్ ద్వారా కరెంటు ఉత్పత్తి అయితే, కేవలం 3,900 మెగావాట్లు విద్యుత్తు మాత్రమే ఉత్పత్తవుతుంది. ఈ రోజు రాష్ట్రంలో 15000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తయ్యే అవకాశముంది. 12000 మెగావాట్ల విద్యుత్తు ఉంటే ఈ రాష్ట్రంలో ప్రజల విద్యుత్ అవసరాలు పూర్తి స్థాయిలో తీరతాయి. మన రాష్ట్రంలో ఉత్పత్తయ్యే అవకాశమున్న 15000 మెగావాట్ల విద్యుత్తులో 3,900 మెగావాట్లు విద్యుత్తును తీసివేస్తే, దాదాపు 12000 మెగావాట్ల విద్యుత్తుకు మనకు వర్షాలతో గానీ జలవిద్యుత్తుతో గానీ సంబంధం లేకుండా తయారుచేసుకునే అవకాశం ఈ రాష్ట్రంలో ఉంది. 12000 మెగావాట్ల విద్యుత్తును ఎందుకు ఉత్పత్తి చేయలేకపోతున్నారని ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. 12000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి ఉంటే, ఈ రాష్ట్ర ప్రజలు కరెంటు కష్టాలను అనుభవించేవారా అని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

కేవలం ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల, 12000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, నేడు వారు చేయలేకపోతున్నారు. దానికి వారు ఏమి కారణాలు చెబుతున్నారంటే, సకల జనుల సమ్మె జరిగింది కాబట్టి మేము బొగ్గును నిల్వ చేసుకోలేదని చెబుతున్నారు. బొగ్గును నిల్వ చేసుకునే బాధ్యత వారికి లేదా? కారణాలు చెప్పకుండా బొగ్గును నిల్వచేసుకుని ఉండి ఉంటే, దాదాపు

9000 మెగావాట్ల విద్యుత్‌ను బొగ్గుతో ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉండేది. ఒకవేళ బొగ్గును నిల్వ చేసుకోలేని పరిస్థితిలో ఉంటే ప్రక్క రాష్ట్రం నుంచి బొగ్గును తెచ్చుకునే అవకాశం ఉంది. ఎందుకంటే రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కేంద్రంపై ఒత్తిడి చేసి ప్రక్క రాష్ట్రం నుంచి బొగ్గును తెచ్చుకునే అవకాశం ఉంది. కేవలం 5500 మెగావాట్లు విద్యుత్‌ను మాత్రమే బొగ్గుతో ఉత్పత్తి చేస్తున్నారు. ప్రభుత్వం అసమర్థత వల్ల దాదాపు 3500 మెగావాట్లు విద్యుత్ ను ఉత్పత్తి చేయలేకపోతున్నారు. దానివల్ల రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణ ప్రాంత ప్రజలు కరెంటు బల్బు క్రింద కూర్చోడానికి నోచుకోలేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.

గ్యాస్ విషయానికి వస్తే, మన రాష్ట్రంలో గ్యాస్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయిన గ్యాస్‌ను మన పొరుగు రాష్ట్రాలకు యిస్తున్నాం కానీ మన రాష్ట్రం యొక్క అవసరం గురించి ఆలోచించే పరిస్థితిలో మనం లేము. నేడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్యాస్ ద్వారా 2700 మెగావాట్లు విద్యుదుత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. కేవలం 1100 మెగావాట్లు విద్యుత్‌ను మాత్రమే గ్యాస్ ద్వారా ఉత్పత్తి చేస్తున్నారు. దాదాపు 1600 మెగావాట్లు విద్యుత్‌ను గ్యాస్ ద్వారా మనం ఎందుకు ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాము?

దాదాపు మన రాష్ట్రం నుంచి 33 మంది పార్లమెంటు సభ్యులు, 5 మంది కేంద్ర మంత్రులు ఉన్నారు. వారు శ్రీమతి సోనియా గాంధీ లేక ప్రధానమంత్రి మీదనో ఒత్తిడి తీసుకువచ్చి గ్యాస్ ద్వారా మనం పూర్తిగా ఎందుకు విద్యుత్‌ను ఉత్పత్తి చేసులేకపోతున్నామో సమాధానం చెప్పాలి.

గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సూర్యరశ్మి ద్వారా మరియు అనేక ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తోంది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, మరియు తమిళనాడు అనేక నూతన పద్ధతులను అవలంబించి విద్యుదుత్పత్తి చేస్తుంటే మన రాష్ట్రం ఎందుకు ఆ విధంగా చేయలేక పోతుంది?

15000 మెగావాట్ల విద్యుత్‌ను మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నా వర్షాలపై, దేవుడిపై భారం వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో వర్షాలు కురిసినప్పుడు వరుణ దేవుడు కూడా మా పార్టీలో కలిసిపోయాడని మీరు చెప్పారు. నేడు వర్షాలు కురవ నప్పుడు వరుణ దేవుడు మీ పార్టీనుంచి వెళ్లిపోయాడా? వర్షాలు పడడం లేదు కాబట్టి మేము విద్యుదుత్పత్తి చేయడం లేదని ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఒక వేళ వర్షాలు పడి ప్రాజెక్టులన్నీ నిండితే మనం పూర్తి స్థాయిలో విద్యుత్తును యిచ్చే అవకాశం ఉంటుంది. వర్షాలు లేనప్పటికీ, 12000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసుకుంటే రైతులకు 9 గంటలపాటు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేసే అవకాశం, గృహావసరాలకు కూడా విద్యుత్తును సరఫరా చేసే అవకాశముంటుంది. ఈ ప్రభుత్వం ఫెయిల్ అవ్వడం వల్లనే, వారి యొక్క నిర్లక్ష్యం వల్లనే నేడు రాష్ట్ర ప్రజలకు విద్యుత్తును సరఫరా చేయలేకపోతున్నారు.

మీ ప్రభుత్వంలో ఏమి చేశారని ప్రతిసారీ మామీద ఎదురుదాడి చేస్తున్నారు. మాకు ఉన్నటువంటి బడ్జెటు ఆ రోజులలో చాలా తక్కువ. 1995 వ సంవత్సరంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర బడ్జెటు కేవలం రూ. 18,000 కోట్లు. నేటి బడ్జెటు దాదాపు రూ. 1,46,000 కోట్లు. మేము అధికారంలో ఉన్న సమయంలో 9 సంవత్సరాల మొత్తం బడ్జెటు కలిసి కేవలం రూ. 2,26,000 కోట్లు అయితే మేము సుమారు రూ. 17,000 కోట్లు విద్యుత్‌పై ఖర్చు పెట్టడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాలలో దాదాపు రూ. 9,50,000 కోట్లు బడ్జెటులో కేవలం రూ. 23,500 కోట్లు మాత్రమే విద్యుత్‌పై ఖర్చు పెట్టడం జరిగింది. దీనివల్లనే మనకు యింత నష్టం జరుగుతోంది. ఆ రేషియో ప్రకారం రూ. 9,50,000 కోట్లు బడ్జెటులో కనీసం 10 శాతం దాదాపు రూ. 90 కోట్లు బడ్జెటు విద్యుత్‌పై ఖర్చుపెట్టే అవకాశం ఉన్నప్పుడు మీరెందుకు పెట్టలేకపోయారు? ఒకవేళ ఆ రూ. 90 కోట్లు బడ్జెటును విద్యుత్ కోసం ఖర్చు పెట్టి ఉంటే నేడు 30,000 నుంచి 40,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసే పరిస్థితిలో ఈ రాష్ట్రం ఉండి ఉండేది. ప్రభుత్వానికి ఆలోచన, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ సమస్యలు వస్తున్నాయి.

మీరు విద్యుత్ సరిగా సరఫరా చేయకపోయినా, కరెంటు ఛార్జీలను పెంచుతున్నారు. మా ప్రభుత్వ హయాంలో కరెంటు ఛార్జీలను పెంచడం జరగదని, 2004, 2009 సంవత్సరాలలో జరిగిన ఎలక్షన్ల ముందు మీరు ప్రకటించడం జరిగింది. ఈ ప్రభుత్వం విద్యుత్తును సరిగా సరఫరా చేయలేకపోతున్నా, సామాన్యులపై సర్‌ఛార్జీ, ఆ ఛార్జీ, ఈ ఛార్జీ అని వేసి వారిపై ఛార్జీల మోత భారాన్ని వేయడం జరుగుతోంది. నేడు దాదాపు రూ. 9000 కోట్లు భారాన్ని ప్రజలపై మోపి పెంచిన కరెంటు ఛార్జీలకు ఎవరు సమాధానం చెబుతారు? నేడు చిన్న పరిశ్రమలకు విద్యుత్‌ను సరిగా సరఫరా చేయలేకపోతున్నారు. చిన్న పరిశ్రమలలో నెలకు 15 రోజులు హాలిడే యిస్తారా? నేడు చిన్న పరిశ్రమలకు చెందిన దాదాపు 30 లక్షల మంది కార్మికులు రోడ్డుమీద పడ్డారు. వారిని ఆదుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. చిన్న వ్యాపారస్థులకు కరెంటును సరఫరా చేయలేని పరిస్థితిలో ఉన్నారు. వారు కూడా రోడ్డుపై పడ్డారు. దీనికంతటికీ కారణం ఈ ప్రభుత్వం కాదా అని నేను అడుగుతున్నాను. మీరు రోజుకు 7 గంటలపాటు రైతులకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తామని చెప్పి, కేవలం మూడు లేదా నాలుగు గంటలే విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. రోజుకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా చేయలేకపోవడం వల్ల దాదాపు 30 లక్షల ఎకరాలు నీరు లేక ఎండిపోవడం జరిగింది. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అని నేను అడుగుతున్నాను.

మ.1.20

దానికి నష్ట పరిహారం ఎవరిస్తారని నేను అడుగుతున్నాను. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల ఇంత నష్టం జరుగుతున్నది. రాష్ట్రంలో కరెంటు సమస్యలు చాలా ఉన్నాయి. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్లను మేం పెడుతున్నాము. ఈ రాష్ట్రంలో ఉన్న జెన్‌కో ద్వారా కరెంటు ఉత్పత్తిని ఎందుకు చేసుకోలేకపోతున్నామని, ఎందుకు స్ట్రెంగ్తెన్ చేసుకోలేకపోతున్నామని నేను అడుగుతున్నాను. జెన్‌కోకి ఉత్పత్తి చేసే అవకాశం ఇస్తే మనం ఇవ్వాళ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే అవకాశం లేదు. రాష్ట్రంలో జెన్‌కోను మొత్తం భూస్థాపితం చేసే ప్రయత్నం చేస్తున్నాము. జెన్‌కోకు దాదాపుగా ఏడు వేల కోట్లు బకాయిలున్నారు. ఆ బకాయిలను తీర్చేసి అదనంగా ఇంకొక మూడు, నాలుగు వేల కోట్లు జెన్‌కోకు కేటాయిస్తే ఈ రాష్ట్రం అంధకారంలోకి వెళ్లే పరిస్థితులుండేవి కావు. జెన్‌కోకి కేటాయించిన ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించి ఆ ప్రాజెక్టులను ప్రారంభించే పరిస్థితులలో లేము. దీనికి గల కారణాలేమిటన్నది ప్రభుత్వం తెలియజేయాలని అడుగుతున్నాను.

మేం డిమాండ్ చేస్తున్నదేమిటంటే, జెన్‌కోకు బకాయి పడ్డ ఏడు వేల కోట్ల రూపాయలు చెల్లించి ఇంకొక మూడు వేల కోట్ల రూపాయలు అదనంగా చెల్లిస్తే జెన్‌కో పూర్వ వైభవంతో ఈ రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించే అవకాశమున్నది. రామగుండంలోని బిపిఎల్‌కి కోల్ అటాచ్‌తో దాదాపు 600 మె.వాట్లతో ఒక ప్రాజెక్టును కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో పూర్తి చేయాలనే అగ్రిమెంటు చేసుకొని ఇచ్చాము కానీ దాదాపు పదిహేడు సంవత్సరాలైనా ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదు గనుక దాని మీద ఏం చర్యలు తీసుకున్నారని నేను అడుగుతున్నాను. కేవలం రెండు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పదిహేడు సంవత్సరాలైనా పూర్తి చేయకపోతే అసలు ఆ ప్రాజెక్టును క్యాన్సిల్ చేస్తున్నారా, లేదా అని అడుగుతున్నాను. రామగుండంలోని బిపిఎల్‌తో చేసుకున్న అగ్రిమెంట్‌ను తక్షణమే క్యాన్సిల్ చేసి ఆ ప్రాజెక్టును జెన్‌కోకు అప్పగిస్తే 600 మె.వాట్లు తక్షణమే ఉత్పత్తి అయ్యే అవకాశమున్నది.

విశాఖపట్టణంలో ఉన్న హిందూజా ప్రాజెక్టు వెయ్యి మె.వాట్ల కోల్‌తో సంబంధమున్న ప్రాజెక్టును కూడా అగ్రిమెంటు ప్రకారం రెండు సంవత్సరాలలో పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికి ఇరవై సంవత్సరాలైనా ఇంకా పూర్తి చేయలేదు. అగ్రిమెంటు ప్రకారం రెండు సంవత్సరాలలో పూర్తి చేయలేకపోతే మీరెందుకు అగ్రిమెంటు క్యాన్సిల్ చేయలేదని నేను అడుగుతున్నాను. హిందూజా అగ్రిమెంటును క్యాన్సిల్ చేసి జెన్‌కోకు ఇచ్చే విధంగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నేను అడుగుతున్నాను.

కృష్ణపట్నంలో దాదాపు వెయ్యి నుంచి రెండు వేల మె.వాట్ల ఉత్పత్తి వచ్చే అవకాశమున్నది. కానీ మన ప్రభుత్వం చేస్తున్నదేమిటంటే జెన్‌కోకిచ్చిన అగ్రిమెంటును క్యాన్సిల్ చేసి 2005లో సుబ్బిరామిరెడ్డికి కట్టబెట్టారు. అసలు సుబ్బిరామిరెడ్డికి ఆ ప్రాజెక్టును ఏ విధంగా కట్టబెట్టారని అడుగుతున్నాను. 2005 సంవత్సరం కంటే ముందు ఎలక్ట్రిసిటీ యాక్టు 2003 వచ్చింది. 2003 సంవత్సరం తర్వాత ప్రైవేటు

కంపెనీలకు అగ్రిమెంట్లనిస్తే దానికి ప్రైవేటు రేటు ఉంటుంది. కానీ ఇందులో మనం చేసిందేమిటంటే మౌలిక సదుపాయలు అనగా రెండు వేల ఎకరాల భూమి, నీళ్లు వంటివన్నీ మనమే ఇచ్చాం. 2003 సంవత్సరంలో వచ్చిన యాక్టును మర్చిపోయి 2005 సంవత్సరంలో అగ్రిమెంటు చేసుకోవడమేంటని నేను అడుగుతున్నాను. దీనిని ప్రైవేటు కింద పక్క రాష్ట్రాలకు అమ్ముకునే అవకాశం కల్పిస్తున్నారు. దీనిని గవర్నమెంటే అగ్రిమెంటు చేసుకొని రూ.2.70 పైసలకు ఎందుకు అమ్మకూడదని నేను అడుగుతున్నాను. కాబట్టి సుబ్బిరామిరెడ్డికిచ్చిన అగ్రిమెంటును క్యాన్సిల్ చేసి తక్షణమే మళ్లీ జెన్‌కోకు అప్పజెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

ల్యాంకో, జి.ఎం.ఆర్‌లకు కావలసిన గ్యాస్‌ను మన కేంద్ర ప్రభుత్వమిస్తున్నది. మీరు అగ్రిమెంటు చేసుకున్నందుకు చాలా సంతోషం. కానీ మీరు ఇవ్వాళ ఏం చేస్తున్నారంటే మనం వారికి కావలసిన మౌలిక సదుపాయాలిచ్చినప్పుడు రూ.2.70 పై.లకు ఎందుకు మర్చిపోతున్నాము? ఇవ్వాళ రూ.2.70 పైసలకు ఇవ్వాల్సిన కరెంటును మనం ల్యాంకో, జి.ఎం.ఆర్‌ల ద్వారా రూ.5.70 పైసలకు కొంటున్నాము. దీనివల్ల రాష్ట్రానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు నష్టమని నేను అడుగుతున్నాను. మన వనరులైన భూమి, నీరు, గ్యాస్ వంటివన్నీ మనమిచ్చి ప్రైవేటు వ్యక్తులకు అమ్మే పరిస్థితులు ఎందుకొస్తున్నాయి?

తమిళనాడు, కర్నాటక నుంచి మనం కరెంటును కొనుగోలు చేసుకునే అవకాశమున్నది. ఉత్తర భారతదేశంలో మూడు నుంచి నాలుగు రూపాయలకు యూనిట్ వచ్చే అవకాశమున్నది. కానీ మనం సౌత్ ఇండియా నుంచి అయిదు నుంచి ఆరు రూపాయలకు మనం యూనిట్‌ను కొంటున్నాము. మనం యూనిట్‌కు రెండు మూడు రూపాయలు ఎక్కువ ఎందుకు వెచ్చించాలి? ఉత్తర భారతదేశం నుంచి దాదాపు మూడు రూపాయలకు యూనిట్ కరెంటును కొనుక్కునే అవకాశమున్నప్పటికీ కేవలం మనకు కారిడార్ లేకపోవడం వల్లనే మన రాష్ట్రానికి ఇటువంటి ఇబ్బందులు రావడానికి ప్రధాన కారణం. ముందుచూపుతో కారిడార్‌ను మీరెందుకు వేసుకోలేకపోతున్నారని నేను అడుగుతున్నాను. కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వలన ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఇంకొక విషయం ఏమిటంటే, మండపేటలో ప్రాజెక్టు పూర్తి అయింది. కేవలం అధికారులు డబ్బులు అడుగుతున్నారనే నెపంతో మూడు సంవత్సరాల నుంచి యుటిలైజేషన్‌లోకి తీసుకొచ్చే పరిస్థితి ఎందుకు లేదని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజల అవసరాల గురించి, రైతుల అవసరాల గురించి కూడా ఆలోచించాలి. వారికి ఈ ప్రభుత్వం ఏ విధంగా ఏడు గంటల ఉచిత విద్యుత్‌ను ఇస్తామని చెప్పిందో దానిని అమలు చేయాలంటే ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తిని పెంచాలి. ఈ రాష్ట్రంలో దాదాపు ముప్పై వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే అవకాశమున్నప్పటికి ఎందుకు చేయడంలేదని నేను

అడుగుతున్నాను. మన రాష్ట్రం నుంచి గ్యాస్‌ను పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని పవర్ ప్లాంట్లకు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. దీంట్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇన్‌వాల్వ్ అయిపోయి ఆపేశామని చెబితే మేమేమనుకున్నామంటే మన రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో 2,300 మెగావాట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశమున్నది, ఇంకొక దగ్గర 1000 మెగావాట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశమున్నది. ఈ మూడు వేల మెగావాట్లకు కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌ను ఇచ్చి ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటువంటి దుస్థితి పట్టేదా అని నేను అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కైపోయి రాష్ట్ర ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా వారిని గాలికి వదిలేసి రాజ్యమేలాలని చూస్తున్నారు. ఈ ప్రభుత్వం ఏ విధంగా ఉచిత కరెంటు పేరుతో అధికారంలోకి వచ్చారో అదే కరెంటు గురించి అధికారం నుంచి తొలగాల్సి వస్తుందని నేను గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, ఒక సీరియస్ విషయాన్ని రెయిజ్ చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలోని ఒక గొప్ప వ్యక్తి అయిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే, కనీసం తీర్మానం పెట్టలేకపోతే ఎలా? సెక్రెటరీ గారిని పిలిచామన్నారు, సెక్రెటరీ ఇంతవరకు ఎందుకు రాలేదు? లేదంటే మీ తరపున రిజల్యూషన్ మూవ్ చేయండి. అంతవరకు ఈ హౌజ్ జరగడానికి వీలు లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆ తరం నాయకుడు. పెద్దల సభలో గౌరవంగా అందరం ఆయనకు ఘనంగా నివాళులర్పించాల్సిన అవసరముంది.

శ్రీ ఆర్. పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుత్ పరిస్థితి మీద చర్చలో భాగస్వాములు కావడానికి అవకాశం కల్పించనందుకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక రాష్ట్ర అభివృద్ధి గాని, దేశ అభివృద్ధి గాని ప్రగతి పథంవైపు ముందుకు వెళ్లాలంటే విద్యుత్ యొక్క ప్రాధాన్యత అనిర్వచనీయము. విద్యుత్ లేనిదే ఏ కార్యం కూడా చేయలేని పరిస్థితి, దుస్థితి కూడా ఉంది. ఒకనాడు లగ్జరీగా ఉన్నటువంటి ఎయిర్ కండీషన్ ఈరోజు అవసరంగా మారింది. విద్యుత్ లేనిదే జీవిత గమనం ఆగిపోయేటువంటి పరిస్థితి ఈ మధ్య కాలంలో చూశాం. ఈమధ్య Northern Grid ఆగిపోయిన కారణంగా రైళ్ల రాకపోకలు గాని యావత్ జీవనమంతా కూడా స్థంభించిపోయినటువంటిది పత్రికలలో చూశాం. ఇటువంటి పరిస్థితులలో ఎన్నో చక్కని ప్రణాళికలు వేసుకొని ఎంతో అభివృద్ధి పథంవైపు ముందుకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ అటు పారిశ్రామిక రంగం గాని ఇటు సమాచార, సాంకేతిక రంగాల్లో చాలా ముందుకు వెళుతోంది. గడిచిన ఏడు సంవత్సరాలలో వ్యవసాయ రంగంలో ఎన్నో ఘన విజయాలు సాధించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదని, సరైనటువంటి concentration లేదనే భావన గౌరవ సభ్యులు వ్యక్తం చేశారు. దానిని నేను తీవ్రంగా

ఖండిస్తున్నాను. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తుంది. ఉపాధి అవకాశాలలో, ఉద్యోగ అవకాశాలలో అనేకమైన ప్రగతి బాటలు వేసినటువంటిది ఈ ప్రభుత్వం. 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత, మా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగానే వ్యవసాయ రంగంలో రైతాంగాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో నాడు 17 లక్షలకే పరిమితమైన ఈ వ్యవసాయ కనెక్షన్స్, ఈరోజు 31 లక్షలకు చేరిందంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, అదేవిధంగా విద్యుత్ యొక్క అవసరాలు కూడా పెరిగాయి అనే దానికి ఇదొక తార్కాణం అని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కోసం 15వేల మిలియన్ యూనిట్స్ ఇవ్వడానికై సుమారుగా రూ.6500కోట్లు ఖర్చు చేసిందంటే, ఈ రైతాంగాన్ని ఆదుకోవాలనే ముందు చూపుతో చేసిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గడిచిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి వ్యత్యాసం చూసినట్లైతే విద్యుత్ అవసరాలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయి. గడిచిన సంవత్సరం సెప్టెంబర్ నాటికి విద్యుత్ వినియోగం చూసినట్లైతే ప్రతి రోజూ 244 మిలియన్ యూనిట్లేనని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో చూసినట్లైతే విద్యుత్ అవసరాలు అన్ని రంగాలలో పెరుతున్నటువంటి కారణాల వల్ల ప్రతి రోజూ 264 మిలియన్ యూనిట్ల అవసరమైనటువంటి పరిస్థితి. ఈ వ్యత్యాసం సుమారుగా 8.2 శాతం పెరిగింది. ఏప్రిల్-2012 నుండి ఆగష్టు-2012 వరకు విద్యుత్ అవసరాలు చూసినట్లైతే సుమారుగా 40,200 మిలియన్ యూనిట్ల అవసరం వచ్చింది. కాని, గత సంవత్సరం ఇదే కాలానికి 35,945 మిలియన్ యూనిట్ల అవసరం మాత్రమే ఉన్నది. ఈ అవసరాలు ఏవిధంగా అధిగమించాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేశారు. అనుకున్నటువంటి ప్రణాళికలు కొన్నిసార్లు సఫలమైనటువంటి పరిస్థితులు, కొన్నిసార్లు విఫలమైనటువంటి పరిస్థితులున్నాయి. మన రాష్ట్రంలో ఎక్కువగా బొగ్గు, జల మరియు గ్యాస్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. మిగిలినటువంటి గాలి, సోలార్ మరియు నాన్-కండీషనల్ ద్వారా వచ్చేటువంటి ఎనర్జీ స్వల్పంగానే ఉందని, అలాగే గడిచినటువంటి మూడు సంవత్సరాలలో అనేకమైనటువంటి ఉద్యమాల ద్వారా రాష్ట్రమంతా అతలాకుతలమైనటువంటి పరిస్థితుల్లో రావలసినటువంటి బొగ్గు సరఫరా లేకపోవడం వల్ల విదేశాల నుండి విద్యుత్‌ను తీసుకురావడానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందనే విషయం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో గ్యాస్ విషయం చూసినట్లయితే, 3,300 మెగావాట్స్ కెపాసిటి కలిగినటువంటి పవర్ ప్లాంట్స్ ఉన్నాయి. దానికి అలోకేట్ చేసినటువంటి 10 MMSCMD లకు సంబంధించి గ్యాస్ కొరత వల్ల, గ్యాస్ ప్రొడక్షన్ అంతా తగ్గింది. అసలు మీ(టిడిపి సభ్యులనుద్దేశించి) హయాంలో గుజరాత్‌కు కరెంటును పంపించకుండా, ఇక్కడ బిడ్డింగ్‌లుంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. మీవల్లే కదా రాష్ట్రమంతా అంధకారంలో ఉంది. "అంధకారంలో ఆంధ్ర ప్రదేశ్ " అనేది మీ ప్రభుత్వంలోనిదే.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ః మీ పరిపాలనలో కరెంట్ తీగలకు గుడ్డలారేసుకుంటున్నారంటే షాక్ కొడుతుందన్నారు. కాని మీరు ఊయల ఊగుతున్నారు.

శ్రీ ఆర్. పద్మరాజు ః అధ్యక్షా, ప్రకృతి మన చేతుల్లో లేదు. గడచిన నాలుగు నెలలుగా ఈ రాష్ట్రం వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న పరిస్థితి. అన్ని జలాశయాల్లో నీళ్లు నిండుకున్నాయి. అటు కర్ణాటకలో, మహారాష్ట్రలో కురవాల్సిన వర్షాలు కురవలేదు. జూన్ మొదటి వారంలో వర్షాలు కురవాల్సి ఉండగా, జులై చివరి వారం వరకు కూడా కురవ నటువంటి పరిస్థితి. దీని ద్వారా మనకు కొంత నష్టం జరిగిందనే వాస్తవం అర్థం చేసుకోవాలని మనవి చేసుకుంటున్నాను. బొగ్గు, జల విద్యుత్ మరియు గ్యాస్ అయినటువంటి మూడు విధానాల ద్వారా ఎన్నడూ లేని విధంగా పరిస్థితులు ఎదుర్కొన్నామనే విషయం మనవి చేస్తున్నాను. దయచేసి ఇటువంటి పరిస్థితులు అర్థం చేసుకొని మీరందరు కూడా సహకరించాలని. అదేవిధంగా మొన్న మహారాష్ట్ర ప్రభుత్వం వారు రత్నగిరి పవర్ ప్రాజెక్టు గురించి చేసినటువంటి ఒత్తిడి వల్ల కావచ్చు, మన గ్యాస్ వారికి అలోకేట్ చేసినప్పుడు మేమందరం వెళ్లి దానిని అడ్డుకోవడం జరిగింది.

మ.1.40

రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ వాటా ఖచ్చితంగా రావాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారితో మాట్లాడి తీసుకోవడం జరిగింది. రాష్ట్రం యొక్క శ్రేయస్సుకు, అభివృద్ధికి విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ చర్యలన్నీ తీసుకున్నారని మనవి చేస్తున్నాను. అదే విధంగా విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి సుమారుగా రు.6,45,000 కోట్ల పెట్టుబడులు రావడానికి 2012 సంవత్సరం జనవరి 11, 12వ తేదీలలో జరిగిన కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సదస్సులో అందరూ కలిసి యం.ఓ.యు చేసుకున్న సంగతి తెలిసిందే. సుమారుగా ఏడు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇవన్నీ చేస్తోంది. అయితే దురదృష్టవశాత్తూ విద్యుత్ కోతల వల్ల అనేకమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. వాటిని అధిగమించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాము. అవి మాధ్యమికంగాగానీ, దీర్ఘకాలానికి గానీ చేయవచ్చు. ఏది ఏమైనప్పటికీ రాబోయే రోజులలో విద్యుత్ కొరత లేకుండా చేయడానికి ఈరోజు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. అయితే అధికారులు కూడా దీనికి సంబంధించి సరియైన ప్రణాళికలు ముందుగా సిద్ధం చేసి, ప్రభుత్వానికి సరియైన సమయంలో సూచనలు, సలహాలు ఇవ్వాలి.

మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు విద్యుత్ రావాలంటే వాటికి అవసరమైన ట్రాన్స్‌మిషన్ కారిడార్స్ ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి దేశంలోని ఎక్కడినుండయినా విద్యుత్‌ను కొనాలనే ఉద్దేశ్యంతో ఉన్నా, ట్రాన్స్‌మిషన్ కారిడార్స్ లేకపోవడవల్ల అది కొంతవరకే పరిమితమైపోయిందని మనవి చేస్తున్నాను. రాబోయే రోజులలో ట్రాన్సమిషన్ కారిడార్స్‌కు కూడా

ప్రత్యేకమైన నెట్‌వర్క్ ఏర్పాటు చేసే పరిస్థితి ఉంది. విద్యుత్ కొరతను అధిగమించడానికి ముఖ్యమంత్రిగారు కూడా ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నందున అధికారులందరూ కూడా సహకరించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా 131 మెగావాట్స్ విద్యుత్‌ను తీసుకోవడం జరిగింది. అలాగే 2013 సంవత్సరం మే నెల వరకూ సుమారు 500 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి కేటాయించమని కోరడం జరిగింది. మనం అవసరమైన చర్యలన్నీ తీసుకున్నందువల్ల రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ మరింత ప్రకాశవంతంగా ఉండడానికి తోడ్పడుతుంది. దానికి మనందరమూ కూడా సహకరించాలని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, ఒక దేశంలో ప్రజల యొక్క అభివృద్ధికి, ప్రగతికి ఆ దేశంలో ప్రజలు వాడుకునేటటువంటి సగటు విద్యుత్ యొక్క ప్రమాణాన్ని తీసుకుంటారు. ఆ విషయంలో భారతదేశంలో మనం అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోల్చుకున్నప్పటికీ, విద్యుత్ వినియోగంలో మాత్రం ఇంకా యాభై శాతం కూడా ఆ దేశాల ప్రమాణాలకు చేరుకోలేకపోతున్న దశలో, పరిపాలించేవారు రాజకీయాలకు అతీతంగా ప్రజలయొక్క అవసరాలగురించి ఆలోచించాల్సిన పరిస్థితిని మినహాయించుకొని, ఒకళ్ళకు ఒకళ్ళు పోటీపడి మీకంటే మేము అని అంటుంటే, వెనుకటి రోజుల్లో ఒక సినిమాలో పాటలో 'నీకంటే చవటను నేను, నాకంటే చవటవు నువ్వు' అనే విధంగా పోటీలు పడుతున్నట్లుగా ఉంది.

స్వాతంత్ర్యం వచ్చిన అరవై నాలుగు సంవత్సరాల తరువాత కూడా మన ప్రజల అవసరాలకు సరిపడా విద్యుత్‌ను అందించలేకపోయినందుకు, మనం అనుసరించలేకపోతున్న ఆర్థిక విషయాలు, విద్యుత్ విధానాల మీద తప్పనిసరిగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అలాగే రాబోయే కాలంలో విద్యుత్ కొరత లేకుండా నివారించడానికి సరియైన నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు నిర్మించుకోవలసిన అవసరం కూడా ఉందని తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ప్రభుత్వ నిర్వహణ, పాలకవర్గాల ప్రాధాన్యత, కేటాయింపులు పరిశీలించి చూసినపుడు భారాన్ని ప్రజలమీద మోపుతూ, ఈ మొత్తం పాలసీలో సర్‌ఛార్జ్‌ల పేరుతో, మరొక పేరుతో వేల కోట్ల రూపాయలతో వాటి రేట్లు పెంచే క్రమం కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ప్రైవేటు సెక్టార్లకు, మల్టీనేషనల్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు పిపిపి పేరుతో, మరొక పేరుతో ప్రాజెక్టులకు ప్రాజెక్టులు తరలించే పరిస్థితి కొనసాగుతోంది. ఇంతకుముందు మిత్రులు మనవి చేసినట్లుగా మన రాష్ట్రంలో తయారవుతున్న గ్యాస్‌ను రంగా రెడ్డి జిల్లాలోని శంకర్‌పల్లిలోనూ, కరీంనగర్‌లోనూ ఉన్న గ్యాస్ ఆధారిత విద్యుత్‌కు ఇవ్వలేదు. ఫలితంగా సుమారు 3000 మెగావాట్ల విద్యుత్‌ను మన పరిధిలో ఉండి, మనం సాధించుకునే అవకాశం ఉన్నా, దానిని కూడా కోల్పోయాము. ఇప్పుడున్న ఈ విద్యుత్ కొరత, 3000

మెగావాట్ల విద్యుత్‌ను మనం కాలదన్నుకున్న ఫలితంగా ఏర్పడినదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

మన రాష్ట్రంలో ఉన్న విద్యుత్ జనరేషన్‌కు సంబంధించిన సబ్‌స్టేషన్స్‌ను ప్రజలు కాలుష్యం ఎక్కువవుతుందనీ, వద్దంటున్నప్పటికీ సోంపేటలో కానీ, కృష్ణపట్నంలోకానీ, ఇలా మొత్తం అన్ని ప్రాంతాలలో ప్రైవేటు పెట్టుబడిదారులకు, రాజకీయ ప్రయోజనాలను ఆశించి ప్రైవేటు పరం చేస్తున్నారు. విద్యుత్ అనే దానిని నిత్య జీవితావసర వస్తువుగా పరిగణించకుండా, వ్యాపారవస్తువుగా పరిగణిస్తున్న క్రమంలో భాగంగా ప్రజలకు ఈ రకమైన ఇబ్బందులు వస్తున్నాయి. ప్రత్యేకించి తెలంగాణ ప్రాంతంలో పంపుసెట్లపై, బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం జరుగుతోంది. బోరుబావులకు సకాలంలో విద్యుత్‌ను అందించలేని పరిస్థితులలో వారికి పంట నష్టానికి, పెట్టుబడికి అయినా నష్ట పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వానికైనా ఉంటుంది. ఆ దశలో ఈ ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముప్ఫైలక్షల కార్మికులు నెలలో కేవలం పదిహేను రోజులు మాత్రమే జీతాలు పొందుతున్నారు. యజమానులు వాళ్ళకి నెల జీతం ఇవ్వడం లేదు. మన మాదిరిగా మొత్తం జీతాలు వచ్చే అవకాశమే లేదు. నో వర్క్, నో పే పాలసీ కొనసాగుతోంది. అర్థాకలితో జీవితాలు గడుపుతూ పిల్లల్ని పాఠశాలలకు కూడా పంపడం లేదు. దారిద్ర్యం అనేదానికి అసలైన నిర్వచనంగా విద్యుత్ కొరత ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నదనేది దయచేసి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. విద్యుత్‌కు సంబంధించి మన ప్రణాళిక ఏమిటి? మన గ్యాస్‌ను మనం ఎలా వినియోగించుకోబోతున్నాము? జల విద్యుత్ ఉత్పత్తి అన్నింటికంటే తక్కువ ఖరీదుతో కూడుకున్నప్పటికీ, వర్షాలు రాకపోవడంవల్ల ఎన్ని జలాశయాలను అనేక రకాలుగా మనం వినియోగిస్తున్నాము? శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులే కాకుండా, మనకు రావలసిన గోదావరి నదీ జలాలను కూడా జల విద్యుత్‌కు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అయితే దశాబ్దాల నుండి జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల ఇది ప్రజల పాలిట శాపంగా పరిణమిస్తోంది. విద్యుత్ అనేది పాలకుల తలరాతలు రాసే వస్తువుగా, ప్రజల అభివృద్ధికి ఒక సంకేతమైన వస్తువుగా నిర్వహణలో విఫలమవడమనేది అత్యంత కీలకమైనది.

మ.1.50

అధ్యక్షా, చివరిగా నేను ఒక విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తాను. ఇటీవలనే రంగారెడ్డి జిల్లాలో డి.డి.ఆర్.సి. మీటింగు జరిగింది. ప్రభుత్వం 7 గంటల విద్యుత్తును ఇస్తున్నామని, ఎక్కడికక్కడ మేము కమిటీలను వేశామని, మాకు లెక్కలన్నీ కూడా పక్కాగా వచ్చాయని చెపుతోంది. కానీ, ఆ సమావేశంలో

ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి.లు ప్రజాప్రతినిధులు అందరూ కూడా కంటిన్యూగా రెండు గంటల పాటు కూడా విద్యుత్తు ఉండడం లేదని ముక్తకంఠంతో ఛాలెంజ్ చేశారు. మా ప్రాంతంలో చుట్టుప్రక్కల అన్ని రాళ్లు కొట్టే పరిశ్రమలకు నిరాటంకంగా విద్యుత్తు సరఫరా చేయబడుతోంది కానీ, అదే ప్రాంతంలోని మిగతా పరిశ్రమలకు మరియు వ్యవసాయానికి సంబంధించి కరంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కూడా ఎవరికీ తెలియనటువంటి పరిస్థితి ఉన్నది. మన రాష్ట్రంలో రెవెన్యూ, పోలీసు తరువాత అత్యంత అవినీతికి సంబంధించిన శాఖ ఏమిటంటే అది విద్యుత్తు శాఖే. కాబట్టి ఈ విషయాలన్నింటిని సరిచేయకుండా, మన ముంగిట్లో భోజనం చేస్తూనే, ఎక్కువగా ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తూ, వాటి ద్వారా లాభాలు పొందే వారికి మనం సేవ చేయాలనే దృక్పథంతో కాకుండా, ప్రజల యొక్క ప్రయోజనాల కోసం ప్రైవేటీకరించబడిన విధంగా 2003వ సంవత్సరంలో విద్యుత్తు విధానాన్ని, విద్యుత్తు చట్టాన్ని ఏ విధంగా తీసుకువచ్చారో, దానిని స్క్రాప్ చేయకుండా, దానిని సవరించకుండానే ఉంచబడుతోంది. కాబట్టి విద్యుత్తు అనేది రాను రాను ప్రజలకు గగన కుసుమం అయ్యే ప్రమాదం ఉన్నది. కావున మీ ద్వారా నేను కోరేదేమిటంటే, విద్యుత్తు పాలసీ ప్రతి సంవత్సరం సుమారు 12 శాతం పెరుగుతుందని గతంలోనే శ్రీ నార్ల తాతారావు గారు ఇచ్చిన రికమెండేషన్ ఉన్నది. 12 శాతం పెరుగుదల పిటీషన్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తొలినాళ్ళలో అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి ఒకటి, రెండు సంవత్సరాలంటే – గత ప్రభుత్వం చేసిన పాపం వలన మేము ఈ విధంగా చేస్తున్నామని వారు చెప్పవచ్చు. కానీ, ఇన్ని సంవత్సరాలు అయిన తరువాత ఇంకా తెలుగు దేశం పార్టీ మీదనో లేకపోతే గత ప్రభుత్వం మీదనో ఆధారపడి వారి యొక్క వైఫల్యానికి, వారు మాట్లాడేదానికి ప్రజల ముందుకు వెళ్ళే అవకాశం లేదు అధ్యక్షా కాబట్టి, వారు చేసిన వైఫల్యాలను ఆమోదించి సభలో సభ్యులందరిని కూడా వారి విశ్వాసంలోకి తీసుకుని, సరైన విధానాలను రూపొందించి, వాటికి సంబంధించిన కేటాయింపులు చేసి జెన్‌కోకు ఇవ్వవలసిన ప్రాధాన్యతను, దాని కెపాసిటీ యుటిలైజేషన్‌ను పూర్తిగా ఉపయోగించుకుని, రాబోయే సంవత్సరానికి అయినా సరే సరైనటువంటి విద్యుత్తు విధానాన్ని రూపొందించవలసిందిగా మా పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ నాగపురి రాజలింగం : సార్, సభలో తీర్మానం పెడతామన్నారు కదా, ముందు తీర్మానం పెట్టండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : తీర్మానం పెట్టిన తరువాత ఇక సభ నడపడం బావుండదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, మాకు మైకులు రావడం లేదు...

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః సార్, ఇక్కడ బ్రహ్మాండమైన వెలుగు ఉంది సార్, ఇప్పుడు ఊర్లలోకి వెడితే తెలుస్తుంది...

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యుల వైపు ఉన్న మైకులు ఏవీ పనిచేయడం లేదు...

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ ః ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతోందో, వాస్తవమైన పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః వాస్తవాల పేరుతో అవాస్తవాలు చెప్పబట్టే ఈ విధంగా కనిపిస్తోంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఇంత నగ్నంగా కనిపిస్తుంటే అవాస్తవం అంటే ఎలా...

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, నాది ఒక సజెషన్ ఏమిటంటే, మన సభ ద్వారా వెనకపడ్డ ప్రాంతం అయినటువంటి తెలంగాణా ప్రాతంలో రెండు పవర్ ప్రాజెక్టులు ఉన్నాయి. అవి శంకరపల్లి, కరీంనగర్ జిల్లాలో నేదునూరు. ఈ సభ ద్వారా ఒక తీర్మానం కేంద్రప్రభుత్వానికి త్వరగా చేస్తే, రాబోయే రోజులలో ఆ రెండు ప్రాజెక్టులు రావడం వలన భవిష్యత్తులో ఇంక ఎటువంటి సమస్యలు ఉండవు. మీ ద్వారా, ఈ సభలోని సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తారు. కావున ఈ రెండు గ్యాసు ఆధారిత ప్రాజెక్టులను మంత్రిగారు కూడా నోటు చేసుకుని, పెద్దలసభ ద్వారా ఒక తీర్మానం రూపంలో కేంద్రప్రభుత్వం తక్షణమే శంకరపల్లి, నేదునూరు ప్రాజెక్టులకు గ్యాసు అలోకేషన్ లింకేజిని ఇచ్చినట్లయితే ఈ కార్యక్రమాన్ని కూడా మనం త్వరలోనే అమలులోకి తెచ్చే అవకాశం ఉంటుంది.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) ః అధ్యక్షా, శ్రీ సుధాకర రెడ్డి గారు చెప్పిన అభిప్రాయంతో మేము ఏకీభవిస్తాము. కానీ ఆ విషయం మంత్రిగారి ప్రతిపాదన మీద ఆ ప్రపోజలుకు మేము ఖచ్చితంగా, ఏకగ్రీవంగా ఆమోదిస్తాము. సభ్యుల నుండి ప్రతిపాదనలు కాకుండా, ప్రభుత్వం నుండి ప్రతిపాదన వస్తే మేము ఆమోదిస్తాము. సభలో మంత్రిగారు ఉన్నారు కదా, కావున ఆయనను చెప్పమనండి, మాకు ఏమీ అభ్యంతరం లేదు.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ ఛైర్మన్ : టీ విరామానంతరం హౌజ్‌లో కలిసినప్పుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మరణం విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. అప్పుడు బయటకు వెళ్ళి ఆ వివరాలన్నీ సేకరించి సంతాప తీర్మానాన్ని తీసుకురావడం జరిగింది. అందువల్ల సభ అనుమతితో – ప్రస్తావిస్తాను.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు మన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను."

ఒక్కొక్క సభ్యులు రెండు నిముషాల పాటు ఆయన గురించి మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సీనియర్ నాయకులు, ఆదర్శప్రాయమైన పెద్దలు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఈ రోజు దివంగతులైనటువంటి సందర్భంగా ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా వారికి నివాళులు అర్పిస్తున్నారు. విలువలకు ప్రాధాన్యం ఇచ్చేటటువంటి రాజకీయ నాయకులు, వెనుకబడిన కులాల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిన నాయకులు వారు. ప్రత్యేకించి చేనేత కార్మికుల దురవస్థల గురించి ఆయన పోరాటం చేసి అనేక ప్రభుత్వాలలో ప్రజాప్రతినిధిగానూ, మంత్రి గానూ వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి విశేషమైనటువంటి కృషి చేయడం జరిగింది. అదేవిధంగా, లక్ష్మణ్ బాపూజీ గారు అన్ని పార్టీల చేత గౌరవింపబడే వ్యక్తిగా, విలువైనటువంటి రాజకీయాలకు నాందిగా ఉండడం జరిగింది. మాకు ఉన్నటువంటి సమాచారం ప్రకారం వారు నాలుగు పర్యాయాలు శాసన సభ్యులుగాను, రెండు పర్యాయాలు సంజీవయ్య గారి వద్ద, బ్రహ్మానందరెడ్డి గారి వద్ద మంత్రిగా పనిచేశారని ఉంది. అదేవిధంగా, అసెంబ్లీలో డెప్యూటీ స్పీకరుగా కూడా వారు పనిచేయడం జరిగింది. అన్నింటికీ మించి ఆయన స్వాతంత్ర్య సమరయోధులు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం జరిగిన పోరాటంలో ఆయన విశేషంగా పాల్గొనడం, ఆయన స్వాతంత్ర్య సమరయోధుడిగా ఉన్నందువలనే రాజకీయాలలో విలువలు ఉండాలనే అభిప్రాయంతో ఆయన ప్రస్తుతం ఉన్నటువంటి వ్యవస్థలో అందరినీ కూడా ఉద్దీపన కలిగేలాగా వారు అందరికీ ఆదర్శప్రాయంగా నిలబడేలా ప్రవర్తించడం జరిగింది.

***మ.2.00***

ఇటీవల జరిగిన సన్నివేశాలలో కూడా వారు ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ అనే బేధాలు లేకుండా అన్ని ప్రాంతాలనీ సందర్శించి, ఒక గొప్ప వ్యక్తిత్వం ఉన్నటువంటి నాయకుడిగా అందరి మన్ననలను పొందారు. అటువంటి పెద్దలంతా కూడా ఈ రోజున మనకు దూరం అయితే సమాజానికి చాలా హాని

కరం. వారి లేని లోటు ఈ రాష్ట్రానికి, ప్రజలకు, రాజకీయ రంగానికి తీర్చలేనిది. వారి ఆత్మకు శాంతి కలగచేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులందరికీ తెలుగుదేశం పార్టీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నాము.

శ్రీ కె.యాదవ రెడ్డి: అధ్యక్షా! ఈ ప్రస్తావన మీద్వారా రావడం, ఛైర్మన్‌గా మీకు వారితో ఉన్న సన్నిహిత సంబంధాలే కాకుండా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేయడం మనందరికీ తెలిసిన విషయమే. బాపూజీ గారు బాల్య వయసులోనే నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో అగ్రగామిగా నిలిచి పోరాడిన వ్యక్తి. హైదరాబాద్ రాష్ట్రం అవతరించిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ ఫార్మేషన్ మంత్రిగా రెండు సార్లు పనిచేయడమే కాకుండా, హైదరాబాద్ ముఖ్యమంత్రి కేబినెట్‌లో వారు మంత్రిగా పనిచేశారు. పదవి లేకపోయినప్పటికీ విలువైన రాజకీయాలకు పాటుపడి అహర్నిశలు కృషి చేసి, అందరి హృదయాలలో నిలిచిన ఉత్తమ వ్యక్తి ఆయన. వారు లేని లోటు తీరదని నేను ఈ సభా ముఖంగా తెలియచేస్తున్నాను. మొదటి నుంచి తెలంగాణా రాష్ట్ర అవతరణకు కృషి చేసిన వ్యక్తి వారు. మంత్రిపదవికి రాజీనామా చేసి చురుకుగా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈమధ్య కాలంలో కూడా తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ముదంజలో ఉండి, అందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చి, చివరి నిమిషం వరకూ కూడా పోరాడి దివంగతులైనారు. వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా! ఈ రోజు మన రాష్ట్రం ఒక ఉత్తమ నాయకుడిని పోగొట్టుకుంది. స్వాతంత్ర సమరయోధుడిగా 1968వ సంవత్సరం నుంచి నాకు పరిచయం ఉన్న నాయకుడు. ఆయన ఈ జాతికి ఒక ఉత్తమ పౌరుని అందించే సమయంలో, విమాన ప్రమాదంలో పైలెట్ శిక్షణలో ఆయన బిడ్డ చనిపోవడం జరిగింది. 22 సంవత్సరాల వయస్సు ఉన్న ఆయన కుమారుడు చనిపోతే, ఆ రోజున కూడా ఆయన ఎంతో నిర్భయంగా, ఎక్కడా దిగులు కనిపించకుండా మిత్రులందరి దగ్గర ప్రవర్తించారు. ఈ దేశం కోసం జీవితాన్ని, అన్ని సుఖాలను త్యాగం చేసి, ఈ జాతి కోసం పాటుపడటం గొప్ప విషయం. కొండా లక్ష్మణ బాపూజీ గారికి నివాళులు అర్పిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఈ రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు పరమపదించడం అనేది అందరికీ బాధాకరమైన విషయం. నిండా నూరేళ్ళు, 98 వయస్సులో సంపూర్ణమైనటువంటి జీవితాన్ని గడిపిన ఒక గొప్ప నాయకుడు. నాకు తెలిసినంత వరకు ఆయన ఏ పదవులు ఆశించలేదు. ముక్కు సూటిగా మాట్లాడే తత్వం. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు నిరంతర సేవ చేసినటువంటి వ్యక్తి. ప్రఖ్యాత స్వాతంత్ర సమర యోధుడు. అంతేకాదు తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో

రైతుల మీద కేసులు వేస్తే, ఒక హైకోర్టు లాయర్‌గా ఉండి ఆ కేసులను ఎదుర్కొన్న ఘనత కూడా ఆయనకున్నది. వారి బార్య కూడా డాక్టరుగా ఉండి, సైన్యంలో పనిచేసే సైనికులకు ఆరోగ్యాన్ని రక్షించడం కోసం పని చేసిన చరిత్ర కూడా ఉంది. మొత్తం తన కుటుంబం అంతా కూడా ప్రజలకు ధార పోసిన గొప్ప మేధావి. ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు. మంత్రిగా పనిచేశారు, శాసన సభ డెప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. పి.వి.నర్సింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారు ఏ పదవి అంటే ఆ పదవి వచ్చే అవకాశం ఉన్నా కూడా ఏ ఒక్క నాడు పదవిని ఆశించలేదు. ముఖ్యంగా చేనేత కార్మికుల కుటుంబాల మీద అపారమైనటువంటి విశ్వాసంతో, గౌరవంతో ఉద్యమంలో పాల్గొన్నటువంటి వ్యక్తి. కులం, మతం ప్రాంతం విభేదాలు లేకుండా ఆదరించి, గౌరవించి, సముచితమైనటువంటి పద్ధతిలో పనిచేసినటువంటి ఒక గొప్ప నాయకుడు. ఈ వయసులో కూడా పనిచేస్తూనే చనిపోయారు. అనారోగ్యానికి గురి అయి కాదు. 98 ఏళ్ళ వయస్సులో కూడా ఉద్యమంలో ఉండి, నిన్న కూడా మీటింగులో పాల్గొన్నారు. తన జీవితం అంతా ఉద్యమంలో గడిపి, ఉద్యమంలో చనిపోయినటువంటి గొప్ప మనిషి. అలాంటి గొప్ప మనిషికి ఎంత నివాళులు అర్పించినా తక్కువే. ఆయన నీతి, నిజాయితీ, ఆదర్శం, నిరాడంబరత్వం, అయన దగ్గరున్నటువంటి సుగుణాలు అనేకం. అలాంటి సుగుణాలను అలవర్చుకొని, వారి పద్ధతిలో పనిచేయడమే వారికిచ్చే నిజమైన నివాళి. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి కుటుంబానికి మా పార్టీ తరపున నా తరపున సానుభూతిని, మరియు వారి మరణానికి సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

2.10pm.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రధాన తెలంగాణా ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు, పెద్దలు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం తెలంగాణా ఉద్యమానికి, ఈ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని నేను భావిస్తున్నాను. మరణమే అనివార్యమైన సందర్భంలో మరణించి జీవించిన వాళ్లు మహనీయులుగా మిగిలిపోతారు. ఆ రకంగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారు కూడా ఒక మహనీయుడుగా ఈ దేశంలో మిగిలిపోతారని నా అభిప్రాయం . పదవుల కోసం ఆశయాలను అమ్ముకుంటున్న ఈరోజుల్లో, ఆశయాల కోసం తెలంగాణా కోసం, ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం బ్రహ్మానందరెడ్డి గారి మంత్రివర్గంలో వున్న సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. ఆశయంతో ముందుకెళితే, లక్ష్యం కోసం పని చేస్తే పదవులు అవే వస్తాయి గానీ పదవుల కోసం పని చేస్తే, ఆశ కోసం పని చేస్తే నిరాశే మిగులుతుందని నమ్మిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి. తెలంగాణా రాష్ట్రం ఏర్పడకుండానే, తెలంగాణా రాష్ట్రం చూడకుండానే వారు చనిపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నాను. తెలంగాణా రాష్ట్రం సాకారమవుతున్నటువంటి ఈ సందర్భంలో వారు తెలంగాణా రాష్ట్రాన్ని చూడకపోవడం చాలా

విచారకరం . బిసి ల అభివృద్ధి కోసం జీవితాంతం పాటుపడిన వ్యక్తి ఆయన. పద్మశాలి కులానికి సంబంధించినటువంటి పద్మశాలి సేవా ట్రస్టుకు శాశ్వత సెక్రటరీగా కొనసాగుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆనాడు భూస్వాములకు, నిరంకుశ వాదులకు వ్యతిరేకంగా పోరాడిన వారి కేసులను ఉచితంగా వాదించి న్యాయ సహాయాన్ని అందించిన వ్యక్తి ఆయన. చాకలి ఐలమ్మ కేసును వాదించి కోర్టులో గెలిచినటువంటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారికి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు మీద ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఈరోజు పరమపదించడం చాలా విచారించదగ్గ విషయం . వారికి ఒక ఆశయం ఉండేది, తెలంగాణా రాష్ట్రాన్ని చూసి చనిపోవాలనే కోరిక వారిలో వుండేది. 97 సంవత్సరాల వయసులో కూడా ఒక యువకునిలా అన్ని వర్గాల వారిని, అన్ని సంఘాల వారిని ఏకం చేసి తెలంగాణా సాధించాలనే పట్టుదలతో వున్న వ్యక్తి. ఆయనొక స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ లాగా నిరాడంబరుడు. మొన్న ఖైరతాబాదు వినాయకునికి 350 మీటర్ల చేనేత వస్త్రాన్ని వాళ్ల చేనేత కార్మిక సంఘం నుంచి తీసుకొచ్చి ఇచ్చినటువంటి వ్యక్తి మన కొండా లక్ష్మణ్ బాపూజీ. నిన్న కూడా సమావేశాలు పెట్టారు. ఈరోజు కూడా మంచిగా వుంటూనే సడన్‌గా పరమపదించడం జరిగింది. ఇది చాలా విచారించదగ్గ విషయం . ఆయనొక గొప్ప వ్యక్తి, ఒక మహాశక్తి లాంటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. అహర్నిశలు బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి మన కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. వారు ఈరోజు చనిపోవడం చాలా విచారించదగ్గ విషయమని తెలియజేస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, జనన-మరణాలకు మధ్యన ఉన్నటువంటి జీవితానికి ఒక సంపూర్ణమైన అర్థం ఇచ్చినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు రాజకీయాలకు ఒక తాత్పర్యం, ఒక అర్థం చెప్పినటువంటి వారు. సెంచరీ పూర్తి చేసి, తెలంగాణాను చూసి మరణిస్తానని ఈ మధ్య కాలంలో నేను రెండుసార్లు ఆయనను కలిసినపుడు వారే స్వయంగా ప్రస్తావించడం జరిగింది. ఏమైనప్పటికీ 97 సంవత్సరాల సుదీర్ఘ జీవితంలో 75, 80 సంవత్సరాలు ఆయన తన యొక్క రాజకీయ ప్రస్థానంలో, వారు ప్రతిష్ఠించినటువంటి రాజకీయ విలువలు, రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజలు చేసే పోరాటలకు నేనున్నానంటూ వారు ప్రజల పక్షాన నిలిచిన సందర్భాలు కోకొల్లలుగా వున్నాయి. చాకలి ఐలమ్మ కేసును వాదించి, ఆనాటి నిజాం ప్రభుత్వ పరిపాలనలో ప్రజల పక్షాన నిలబడి వారి హక్కులను కాపాడిన దశ నుంచి, తెలంగాణా ప్రజల ఆకాంక్షను గుర్తించి తన పదవులను సైతం వదలుకుని ప్రజల పక్షాన నిలబడిన దశ నుంచి, వారికి 95 సంవత్సరాలు వచ్చినపుడు ప్రజా సంఘాలన్నీ కలిసి హైదరాబాదు పట్టణంలో

వారిని సన్మానించినపుడు వారు తమ ఆకాంక్షను వెలిబుచ్చారు . నేను వంద సంవత్సరాలు బతుకుతాను, ఈలోపే తెలంగాణాను సాధిద్దామని వారిచ్చిన పిలుపును, ఇటీవల అవినీతికి వ్యతిరేకంగా, తెలంగాణా కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా వచ్చి మాకందరికీ వారిచ్చిన సందేశం ఇంకా మా చెవుల్లో మారుమోగుతూనే వున్నది. ఇప్పుడు ఈ చెడ్డ వార్త విన్నాం, ఈ సమాజం ఒక విలువలు గల వ్యక్తిని కోల్పోడం జరిగింది. నా తరపున, మా పార్టీ తరపున వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ప్రముఖ గాంధేయవాది, పేరులోనే బాపూజీ వుండి, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి, విలువల పూరితమైన రాజకీయాలు చేసిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. ఈ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ తరపున వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నాను. ఇటీవల కాలంలో వారు ఢిల్లీకి వచ్చి జంతర్ మంతర్ దగ్గర ఆ వయసులో కూడా తెలంగాణా ఆకాంక్ష కోసం ధర్నా చేసినపుడు, ఆ ధర్నాలో ఆస్కార్ ఫెర్నాండెజ్‌తోబాటు మేము కూడా పార్టిసిపేట్ చేయడం జరిగింది. ఏదేమైనా సీమాంధ్ర ప్రాంతం వారితో కూడా సామరస్యంగా వుంటూ, ఈ సమస్య పరిష్కారం కోసం ఒక సుహృద్భావ వాతావరణం కోసం ప్రయత్నం చేసినటువంటి వ్యక్తి ఆయన. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే – ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసినటువంటి వ్యక్తి గుర్తుగా, ఆయన మెమొరీగా, ఏదైనా ఒక ప్రభుత్వ స్కీముకు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరు పెడితే బాగుంటుందని ఈ సభ ద్వారా తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఒక ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు . వారిని నేను సుమారుగా రెండు దశాబ్దాల నుంచి అత్యంత సన్నిహితంగా చూడడం, వారితో కలిసి సుమారుగా 40, 50సార్లు మీటింగుల్లో పార్టిసిపేట్ చేయడమన్నది నా పూర్వ జన్మ సుకృతమని భావిస్తున్నాను . ఆయన తెలంగాణావాది అయినప్పటికీ, మిగిలిన ప్రాంతాల వ్యక్తులతో అత్యంత సన్నిహితంగా మెలగుతూ, ఆయన మాట్లాడిన విధానం, ఆయన కలుపుగోలుతనం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. ఆయనకు దేశం మీద అపారమైన గౌరవం ఉండేది. ఆయన మాట్లాడినపుడు దేశభక్తి పెల్లుబికిన పరిస్థితి కనిపిస్తుండేది. అనేక సందర్భాలలో ప్రముఖులైన జాతీయ నాయకుల వర్ధంతులు, జయంతులు నిర్వహించినపుడు, దేశానికి సంబంధించినటువంటి సెమినార్స్ నిర్వహించినపుడు వారు మాట్లాడిన విధానం చూస్తే, వారెప్పుడూ ఎవ్వరినీ కించపరిచినట్లుగా మాట్లాడడం జరగలేదు. ఎప్పుడూ కూడా ఒక ప్రగతి పథంలో ముందుకెళ్లాలని, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి ఆయన. అటు శాసనసభకు నాలుగుసార్లు గెలవడం,

డెప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించడం, అలాగే స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి కూడా అధ్యక్షులుగా వున్నట్లు నాకు గుర్తుంది. అటువంటి వ్యక్తి మన ముందు లేకపోవడం చాలా దురదృష్టంగా భావిస్తున్నాను. ఆయన ఆరోగ్యాన్ని చూసి మాకు అనిపించేది, నిండా నూరేళ్లు జీవిస్తారని. ఆ వయసులో కూడా ఉత్సాహంగా, అందరితో అటు పిల్లలతో, ఇటు పెద్దలతో సమభావంగా కలిసిమెలిసి ఉన్నటువంటి వ్యక్తి ఈరోజు అకస్మాత్తుగా మరణించడం కొంత బాధాకరం . వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

2.20pm

శ్రీ జూపూడి ప్రభాకర రావుః అధ్యక్షా, నిరంతర పోరాట యోధుడు, వయసును లెక్కచేయకుండా బాధ్యతలను గుర్తుచేస్తూ, సమాజంలో ఒక విలక్షణమైన నాయకత్వ గుణాలను కలిగిన వ్యక్తి, ఈ రోజు ఉదయం కూడా తమ మిత్రులతో పుట్టినరోజును ఏ విధంగా జరుపుకోవాలని చర్చిస్తూ ఆకస్మికంగా మరణించిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులు. వారి ఆశయాలను కొనసాగించేందుకు మార్గాన్ని కూడా అన్వేషించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నాకు గుర్తున్నంతవరకూ, బ్రతికుండగానే తన విగ్రహాన్ని తానే ఆవిష్కరించుకున్న వ్యక్తి ఆయన. విగ్రహ ఆవిష్కరణ ఎందుకు చేశారని అడిగినప్పుడు – ఒక స్ఫూర్తిగా ఉండాలి అన్నారాయన. ఈ రాష్ట్రం గానీ దేశం గానీ ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలని కోరుకున్న 97 సంవత్సరాల నాయకుని మరణం దురదృష్టకరం. వారి కుటుంబానికి నా ప్రగాఢమైనటువంటి సంతాపాన్ని తెలియచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః ప్రజా జీవితంలో సుదీర్ఘకాలంపాటు ఉన్నతమైన విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలచినటువంటి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు మరణించడమనేది ప్రజాజీవితంలో ఉన్న వారికి మాత్రమే కాకుండా సమాజంలో ఉన్న అందరికీ లోటు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇటువంటి మహానుభావులు మరణించినప్పుడు వారు సజీవంగా ఉన్నప్పుడు వారు ఇచ్చిన స్ఫూర్తి మరువలేనిది. స్వాతంత్ర్యోద్యమం గురించి అడిగితే తెలియజేసేవారు మాకున్నారు, రాబోయే తరాలవారికి ఎవరున్నారు అనే భావన కలుగుతుంది. ముఖ్యంగా వారు పాల్గొన్న స్వాతంత్ర్యపోరాటాలు విన్నప్పుడు స్ఫూర్తి కలుగుతుంది. వారు మనకు అందించిన స్ఫూర్తిని భవిష్యత్తరాలవారికి అందించాలంటే మన రాజకీయ, ప్రజా జీవితాలను మలచుకుంటేనే సాధ్యమవుతుందని నేను ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. ఇటువంటి పెద్దలు మరణించిన తరువాత ఎవరు మిగులుతారనే బాధ మాత్రం మనకు ఖచ్చితంగా ఉంటుందనే మాటను ఉటంకిస్తూ, ఆ మహానుభావుడికి ఘనమైన నివాళులను అర్పించుకుంటున్నాను.

శ్రీ కె. ఆర్. ఆమోస్‌ః అధ్యక్షా, మన రాష్ట్రం ఇటువంటి మహానాయకుడిని కోల్పోవడం ద్వారా నష్టపోయిందని చెప్పవచ్చు. వారు బ్రతికున్నప్పుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి గురించి ఆలోచిస్తూ, ఎంతోమందికి వారు మార్గదర్శకం వహించారు. ఎన్నో ఉద్యమాలు మేమందరం కలిసి చేసుకున్నాము. వారు అనేక సేవలు బలహీన వర్గాలకు చేశారనడంలో అతిశయోక్తి లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత వారు మంత్రిగా బలహీన వర్గాలకు ప్రాధాన్యత వహించారు. చనిపోయే వరకూ వారే నాయకత్వ బాధ్యతలను తీసుకుని బడుగు బలహీన వర్గాలకు ఉత్తేజాన్నిస్తూ, ముందుకు నడిపారు. తెలంగాణా సమస్య వచ్చినప్పుడు తెలంగాణా రావాలి, మనం చూడాలి, దానికోసమే బ్రతికుండాలి అనే ఉద్దేశ్యంతో అందరికీ చెబుతుండేవారు. దురదృష్టవశాత్తు వారు మన మధ్య ఇప్పుడు లేరు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఈ రోజు చాలా బాధాకరమైన రోజు. వారితో గడిపిన రోజులు, పాల్గొన్న సమావేశాలు ఆలోచిస్తుంటే గుండెలు బరువెక్కుతున్నాయి. వారు ఆశించి, నిరంతరం పరితపించిన అంశాలు ఇంకా పూర్తి స్థాయికి రాకపోవడం నిరాశ కలిగించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ, బడుగుల బాగుకై బాపూజీ తపించారనేది చరిత్రలో నిలుస్తుంది. ఆ స్ఫూర్తి మన పథకాలకు, ప్రణాళికలకు సారాంశంగా ఉండాలని ఆశిస్తున్నాము. అందుకు రాజీలేని ప్రయత్నాలు మాత్రమే నిజమైన నివాళులుగా మనం గుర్తించాలని భావిస్తున్నాను. కొంత బాధాతప్త హృదయంతో నివాళులు అర్పించినా, ప్రతి నివాళికి ఒక అర్థం, గమ్యం ఆశించిన స్థాయికి చేరుకోవడంలో లోపం లేకుండా మన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడమే నిజమైన నివాళిగా భావిస్తూ, వారి ఆలోచనలు పూర్తి స్థాయిలో నెరవేరాలని, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ నేతి విద్యాసాగర్ ( స్థానిక సంస్థలు ) ః కొండా లక్ష్మణ్ బాపూజీగారు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవ ఎన్నడూ మరవలేనిది. ఎప్పుడు మేము వెళ్లినా కష్టపడి పైకి వచ్చి ప్రజలకు సేవ చేయమని సలహాలిచ్చేవారు. వారి మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః కొండా లక్ష్మణ్ బాపూజీగారు నిబద్ధతతో, లక్ష్యసాధన కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లే క్రమశిక్షణగల నాయకులు. వారి జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని మా పార్టీ తరపున తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః  పెద్దలు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారి మరణం విచారకరం. అయితే, సంపూర్ణ జీవితాన్ని గడిపిన వ్యక్తి ఏదో ఒకరోజు మరణాన్ని ఎదుర్కోక తప్పదు.  కాబట్టి వారి జీవితం నుండి మనం కొత్త పాఠాలు నేర్చుకుని, వారు తమ జీవితంలో పాటించిన విలువలను ముందు  తరాలకు తీసుకువెళ్లవలసిన బాధ్యత మనపై ఉందని విజ్ఞప్తి చేస్తూ, మా పార్టీ తరపున వారికి జోహార్లు అర్పిస్తున్నాను. అలాగే, వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ నాగపురి రాజలింగం (అసెంబ్లీ) ః  ఈ రోజు  చాలా విచారకమైన రోజు. ఒక గొప్ప నాయకుడిని కోల్పోయాము. ఉన్నత విలువలతో జీవితప్రయాణం చేసిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. హైదరాబాదులో నిజాం నిరంకుశ పరిపాలన మీద, ఫ్యూడల్ వ్యవస్థ మీద స్వాతంత్ర పోరాటం చేసి విముక్తి  సాధించిన  వ్యక్తి.  నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి పెద్ద  పెద్ద భూస్వాములపైన  పోరాటం సల్పిన వ్యక్తి ఆయన. రైతులకు వెన్నుదన్నుగా నిలిచారాయన.

మ.2.30

ఆ రోజులలో స్థానిక రైతులను, రైతు కూలీలను పెట్టే హింస పరిస్థితిని బాగా జీర్ణించుకున్న వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ.  రాజరిక వ్యవస్థపై  పోరాటం  చేసే చాకలి ఐలమ్మ లాంటి పోరాట యోధులకు కోర్టుకు సంబంధించిన పనులలో సహాయం చేసిన వ్యక్తి ఆయన.  ఆ సమయంలో  రజాకార్లు పెట్టే యిబ్బందుల వల్ల  13 మాసాలపాటు ప్రజలు వలస పోయి బ్రతకడానికి ఆంధ్రప్రాంతంలో  క్యాంపులను ఆయన నిర్వహించారు. మానభంగాలు, దోపిడీలు, హత్యాకాండ పరిస్థితులను తట్టుకోవడానికి పార్టీలకతీతంగా ప్రజలకు ఆయన ఎంతో  మేలు  చేశారు. ఆయన ఆంధ్ర మహాసభ బాపతు  గొప్ప పోరాటయోధుడు. ఆయన  పద్మశాలి కుటుంబంలో పుట్టిన వ్యక్తి.  వీకర్ సెక్షన్ కాన్సెప్ట్‌తోపాటు ఆయన ఒక గొప్ప జాతీయవాది.  నాలుగుసార్లు ఆయన శాసనసభ్యుడిగా ఎన్నికవడం జరిగింది.  ఆయన ఆప్కాబ్ మంత్రిగా,  డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన భార్య కూడా సమాజానికి ఎన్నో సేవలందించారు. బలహీన వర్గాలతోపాటు అన్ని వర్గాలకు ఆయన ఆదర్శవంతమైన వ్యక్తి.  ఆయన ఆలోచనా విధానం ఎవరూ విమర్శించని రీతిలో ఉండేది.   బలహీన వర్గాల అభ్యుదయం కోసం ఒక మంత్రిగా  ఎంతో సేవ చేసి ఆయన తన చిరకాల వాంఛను నెరవేర్చుకున్నారు.  ఆయన కేవలం పద్మశాలి కుటుంబాలకే గాక, దుర్భర జీవితం గడుపుతున్న గీత కార్మికులకు కూడా ఎంతో సేవ చేశారు. వ్యత్యాసం లేని సమసమాజం కోసం  పోరాటం చేసిన  మహనీయుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆయన ఆలోచనా విధానం భావి తరాలకు అందాలనీ,  అటువంటి గొప్ప వ్యక్తి అమరత్వం పొందినా, సంపూర్ణ జీవితం గడిపిన వ్యక్తి కనుక భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని

తెలుపుకుంటూ నాకీ అవకాశం యిచ్చిన తమరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నాకు పెద్దగా పరిచయం లేకపోయినా, దేవుడు యిచ్చిన అవకాశం మాదిరిగా గత నెలలో ఆయనకు సన్మానం చేసే అవకాశం నాకు లభించింది. జస్టిస్ బి.ఎస్.ఎ.స్వామిగారి నాల్గవ వర్ధంతి రోజు నేను ఆయనను చూశాను. ఆ రోజు ఆయన ఆరోగ్యం బాగా లేకపోయినా ఆ సమావేశంలో మాట్లాడాలనే పట్టుదలతో కూర్చుని, ఆయన యివ్వాలనుకున్న సందేశం యిచ్చిన తర్వాతనే ఆయన ఆరోజు అక్కడనుండి వెళ్లడం జరిగింది. గొప్ప ఆత్మవిశ్వాసం గలిగిన వ్యక్తి. ఒక వ్యక్తిలో అన్ని విలక్షణమైన లక్షణాలు ఉండడమనేది చాలా అరుదు. ఈ కాంటెంపరరీ పొలిటికల్ లైఫ్‌లో అటువంటి విలువలు పాటించడం అనేది కూడా చాలా కష్టం.

He is not an individual, he is an institution. He has maintained high pedestal of ethical standards. He is a man of altruism. He is a crusader against corruption. His death is an inevitable certainty. We should adopt the same principles and policies for which he fought. That is the only homage we can pay. ఆయన వయసు మళ్లిన తరువాత కూడా కోర్టు కేసులు కోసం పోరాడడం నిజంగా ఎంతో గొప్ప విషయం. ఈ భూభాగంలో కూడా విత్ బ్లడ్ అండ్ బోన్స్ అటువంటి వ్యక్తులు ఉన్నారా అని అపుడపుడూ అనిపిస్తూ ఉంటుంది. అటువంటి గొప్ప వ్యక్తిని మనం పోగొట్టుకోవడం చాలా దురదృష్టంగా నేను భావిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27 వ తేదీన ఆదిలాబాదు జిల్లా, వాంకిడి గ్రామంలో జన్మించారు. శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో 1935లో జరిగిన పౌరహక్కుల ఉద్యమం మొదటి బృందం సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీబౌలి వద్ద అరెస్టయ్యారు. వందేమాతరం ఉద్యమంలోనూ వీరు చురుకైన పాత్ర పోషించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా, 1942 వ సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆయన హైదరాబాదులో నడిపారు. రజాకార్ల రక్కసి మూకలనుంచి జాతీయవాదులకు రక్షణ కల్పించడానికి, పాలకులకు వ్యతిరేకంగా పోరాడడానికి జంట నగరాలలోని వివిధ వాడలలో పౌర రక్షణ సంఘాలను స్థాపించి, అధ్యక్షుని హోదాలో వాటిని సమన్వయపరిచారు. శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మొదటి సారిగా 1952 వ సంవత్సరంలో ఆదిలాబాదు జిల్లాలోని ఆసిఫాబాదు నియోజక వర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 1957 వ సంవత్సరంలో చిన కొండూరు నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. రెండవ శాసన సభకు డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసిన వీరు తదుపరి శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో

1960 జనవరి 11 నుండి 1962 మార్చి 11 వరకు చిన్న తరహా కుటీర పరిశ్రమలు, ఆబ్కారీ శాఖ మంత్రిగా పనిచేశారు. వీరు 1967, 1972 సంవత్సరాలలో నల్గొండ జిల్లా, భువనగిరి నియోజకవర్గమునుండి శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు డిప్యూటీ స్పీకర్ హోదాలో 1957-58, 1959-60 సంవత్సరాలలో అర్జీల, విశేషాధికారాల కమిటీల అధ్యక్షునిగా ఉన్నారు. స్వర్గీయ శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారి మంత్రివర్గంలో 1967 మార్చి 6 వ తేది నుండి 1969 జూలై 18 తేదీ వరకు కార్మిక, సమాచార ప్రజా సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయాలతోపాటు సాంఘిక ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన సవ్యసాచి, అలుపెరుగని యోధుడు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీగారు. వారితో కలసి కాంగ్రెసు పార్టీలోనూ, బి.సి. ఉద్యమంలోనూ పనిచేయడం నాకు ఎంతో అనుభవాన్నీ, బలాన్నీ యిచ్చింది. శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీగారు ఈ రోజు ఉదయం అనగా శుక్రవారం 21, సెప్టెంబర్, 2012 తేదీన పరమపదించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనమందరం రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభలో గౌ. ఛైర్మన్ మరియు సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిలబడి
రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.)

మ.2.40

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ల్యాండ్ అలాట్‌మెంట్స్‌కు సంబంధించిన చర్చ రేపు ఉన్నది. మంత్రిగారేమో రేపు అసెంబ్లీలో బిజినెస్ ఉన్నదని చెబుతున్నారు. అందువల్ల ఇవ్వాళనే ఒక గంట అదనంగా కూర్చుని పవర్ మీద చర్చ పూర్తి చేస్తే బాగుంటుంది.

MR.CHAIRMAN: We will have a short discussion with the Members, separately.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, ఇవ్వాళ మూడు క్యాబినెట్ సబ్-కమిటీలున్నాయి కాబట్టి ఇక హౌస్ ఇంతటితో అడ్జర్న్ చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, అసెంబ్లీలో ఎలాగూ బిజినెస్ జరగడం లేదు గనుక రేపు ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు హౌస్ జరుపుకుంటే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ప్రతి దానికి ప్రొసీజర్స్, రూల్స్ ఉంటాయి గనుక అది కష్టం.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇవ్వాళ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు నోట్ సప్లై చేశారు. అసలు మేం అడిగిన విధంగా యాక్షన్ టేకన్ రిపోర్ట్స్ వంటి సమాచారమేమీ లేదు కాబట్టి రేపైనా పూర్తి వివరాలను టేబుల్ మీద పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. అంతే కాకుండా

విద్యుత్ సమస్యపైన చర్చ రేపు ముందుగా తీసుకొని తర్వాత భూ కేటాయింపులపై చర్చ చేపడితే బాగుంటుంది.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. 22.09.2012.

(Then the House adjourned at 2.46 PM to meet again on 22.09.2012 at 10.00 AM)